ఆదివారం మ్యాగజైన్ పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

fb.com/vaartha

27-7-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 177 పేజీలు : 10+4 వెల : 6.50

epaper.vaartha.com WWW.VAARTHA.COM

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM




బుధవారం న్యూఢిల్లీలో 'భారత్ మండపం' శ్రామికులకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ

## అధికారంలోకి మళ్లీ వస్తా

### భారత్‌ను ప్రపంచంలో మూడో ఆర్థిక శక్తిని చేస్తా: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జులై 26:** బిజెపి నేతృత్వంలోని ఎన్డీఎ మూడోసారి కూడా అధికారంలోకి వస్తుందని, ఆ సమయంలో భారత్ ప్రపంచంలోనే మూడో ఆర్థికశక్తి ఘనతను సాధిస్తుందని ప్రధాని నరేంద్రమోడీ విశ్వాసం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ ఊహించని రీతిలో భారత్ ఎన్నో విజయాలు సాధిస్తోందన్న ఆయన భారత్ అభివృద్ధి ప్రయాణం ఆగదన్నారు. ఢిల్లీ ప్రగతి మైదాన్‌లో అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దిన ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ కమ్‌కన్వెన్షన్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ప్రసంగించారు. జి20 శిఖరాగ్ర సదస్సుకు వేదిక కానున్న ఈ కన్వెన్షన్ సెంటర్‌కు భారత్ మండపంగా ≫2



హన్మకొండ జిల్లా ములుగు హైవే బుధవారం వరద నీటిలో ఇలా ఉంది..

# ఊళ్లన్నీ నీళ్లు

**అతి భారీ వర్షాలతో అంతటా ముంచెత్తుతున్న వరద**

**భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ**

పొంగిపొర్లుతున్న వాగులు, నదులు

**రాజధాని సహా వరంగల్లు, కరీంనగర్ ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, నల్లగొండ జిల్లాల్లో కుండపోత**


**తీవ్ర భయాందోళనల్లో లోతట్టు ప్రాంతాల ప్రజలు**

వరద ముంపులో పంటపొలాలు



బుధవారం కొత్తగూడెం, ములకలపల్లిలో నడుములోతు నీటిలో వెళ్తున్న ప్రజలు

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త :** ఎపి ఒడిశా తీరంలో తీవ్ర అల్పపీడనం వుండటంతో తెలంగాణ వ్యాప్తంగా వరుసగా కురుస్తున్న వర్షాలతో గోదావరికి వరద పోటెత్తుతోంది. భద్రాచలంలో మళ్ళీ మొదటి ప్రమాద హెచ్చరికను అధికారులు జారీచేశారు. భద్రాచలం వద్ద 48 అడుగుల ఎత్తులో గోదావరి వరద ప్రవహిస్తోన్నది. గోదావరి నీటి మట్టం 48 అడుగులకు చేరితే రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. గోదవరి నది తెలంగాణలో ప్రవేశించే నిజామాబాద్ కందకుర్తి త్రివేణిసంగమం నుంచి ఉప్పొంగి ప్రవహిస్తూనే ఉంది.దీనితో శ్రీరామసాగర్ జలాశయంకు 65, 257 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నది. మధ్యాహ్నం వరకు 1,16,293 క్యూసెక్కుల వరద వచ్చేది సగంకు ≫2



ముత్యంధార జలపాతం

## ముత్యంధార వాగులో చిక్కుకున్న 42 మంది పర్యాటకులు

**వెంకటాపురం(నూగురు), ప్రభాతవార్త:** ములుగు జిల్లా వెంకటాపురం మండలం వీరభద్రారం సమీపంలోని దట్టమైన అడవిలో ముత్యంధార ప్రకృతి సౌందర్యాన్ని చూడడానికి వెళ్ళిన ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 42 ≫2

## రెడ్ అలర్ట్

**హైదరాబాద్, జూలై 26, ప్రభాతవార్త:** పశ్చిమ మధ్య బంగాళాఖాతంపై బలమైన అల్పపీడనం కొనసాగుతోంది. ఇది ఉత్తర కోస్తాంధ్రప్రదేశ్, ఒడిశా తీరంలో కేంద్రీకృతమై ఉన్న ఈ తీవ్ర అల్పపీడనం స్థిరంగా ఉంది. ఈ తీవ్ర అల్పపీడనానికి అనుబంధంగా మరో ఉపరితల ఆవర్తనంతో పాటు, రుతుపవన ద్రోణి కొనసాగుతోంది. వీటి ప్రభావంతో రెండు రోజుల పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈ నెల ≫2



## ఇడి చీఫ్‌ను పొడిగించండి

### మళ్లీ సుప్రీం కోర్టును కోరిన కేంద్రం

**న్యూఢిల్లీ, జులై 26:**ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చీఫ్ సంజయ్ మిశ్రా పదవీ కాలం అక్టోబరు 15 దాకా పొడిగించాలని కోరుతూ బుధవారం కేంద్రం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు తాజాగా పిటిషన్ వేసింది. పదవీకాలం పొడిగింపు విషయంలో ఇదివరకు ఇచ్చిన ఆదేశాల నేపథ్యంలో తాజా పిటిషన్‌ను పరిశీలించాలని కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టును కోరారు. గురువారం ఈ పిటిషన్‌ను లిస్ట్ చేసేందుకు జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం అంగీకరించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధిపతిగా ≫2

## మోడీ సర్కార్‌పై అవిశ్వాస తీర్మానానికి స్పీకర్ ఓకే



### ఆగస్టు 11తో ముగియనున్న వర్షాకాల పార్లమెంటు

**న్యూఢిల్లీ, జులై 26:** కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గగోయ్ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అనుమతి ఇచ్చారు. అయితే తీర్మానంపై చర్చకు చెందిన తేదీని, సమయాన్ని త్వరలో ప్రకటించనున్నట్లుస్పీకర్ తెలిపారు. బిఆర్‌ఎస్ పార్టీ కూడా అవిశ్వాస తీర్మానంపై నోటీసు ఇచ్చింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్టు 11 వ తేదీన ముగియనున్న విషయం తెలిసిందే. ఇక ఈ రోజు లోక్‌సభలో విపక్ష పార్టీలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చించేందుకు కేవలం 13 రోజులు మాత్రమే ఉన్నాయి. అయితే పద్ధతి ప్రకారం అవిశ్వాస తీర్మానంపై చర్చను షెడ్యూల్ చేసేందుకు లోక్‌సభ స్పీకర్ 10 రోజుల సమయాన్ని తీసుకునే వీలుంది. బిఆర్‌ఎస్ ఎంపి నామా నాగేశ్వరరావుతో పాటు కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గగోయ్ కేంద్రంపై అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. సుమారు 50 మంది ఎంపిలు ఆ నోటీసులపై సంతకాలు చేసినట్లు తెలుస్తోంది. ఇవాళ లోక్‌సభ, రాజ్యసభల్లోనూ మణిపూర్ అంశంపై రభస కొనసాగింది. రెండు సభలను మధ్యహ్నాం 12 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నాం 12 గంటల తర్వాత సమావేశమైన లోక్‌సభలో స్పీకర్ ఓం బిర్లా అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టేందుకు అనుమతి ఇచ్చారు. అవిశ్వాస తీర్మానాన్ని గగోయ్ సభలో ప్రవేశపెట్టారు. అందుకు స్పీకర్ స్పందిస్తూ త్వరలో చర్చ, తేదీ, సమయాన్ని వెల్లడించనున్నట్లు చెప్పారు. మణిపూర్ అంశంపై చర్చకు సిద్ధమే అని కేంద్రం అంటోంది. కానీ చర్చను తీసుకురావడం లేదని కాంగ్రెస్ ఎంపి కె సురేశ్ తెలిపారు. ప్రధాని మోడీ సభకు రావడం లేదని, ఆయన తన ఛాంబర్‌లో కూర్చుంటున్నారని, కేవలం మీడియాతో మాత్రమే మాట్లాడుతున్నారని ఎంపి సురేశ్ ఆరోపించారు. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు తమ వద్ద కావాల్సిన సంఖ్యాబలం ఉందన్నారు. బిఎస్పీఎంపి మాలూక్‌నగర్ లోక్‌సభలో మాట్లాడుతూ అవిశ్వాస తీర్మాణంపై చర్చిస్తామన్నారు. మణిపూర్‌పై పూర్తిస్థాయిలో చర్చ జరుగుతుందన్నారు. సిఎంను మార్చాలని డిమాండ్ చేశామన్నారు. రాజస్థాన్‌లో దళితులపై జరుగుతున్న దాడులు, అత్యాచారాల గురించి కూడా చర్చించాలన్నారు. మణిపూర్ అంశంపై పార్లమెంట్‌లో విపక్షాల ఆందోళన కొనసాగుతోంది. మణిపూర్‌పై ప్రధాని మోడీ మాట్లాడాలని డిమాండ్ చేస్తూ లోక్‌సభలో ప్రతిపక్ష ఎంపిలు నిరసనకు దిగారు. ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేశారు. విపక్షాల ఆందోళన నడుమ లోక్‌సభను స్పీకర్ బుధవారం ఉదయం వాయిదా ≫2

## మళ్లీ హైకోర్టుకు వనమా

**సుప్రీంకోర్టుకు వేళ్లే దాకా తొలి తీర్పు అమలు ఆపాలంటూ హైకోర్టులో పిటిషన్.. తీర్పు రిజర్వ్**

### కొత్తగూడెం ఎమ్మెల్యేగా తనతో ప్రమాణం చేయించాలంటూ స్పీకర్ పోచారం, ఎన్నికల ప్రధానాధికారిని కోరిన జలగం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై26:** కొత్తగూడెం ఎమ్మెల్యేగా తనను పరిగణించి ప్రమాణ స్వీకారం చేయించాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిని, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులును జలగం వెంకట్రావు కోరారు. వనమా వెంకటేశ్వరరావు ఎన్నికను రద్దు చేస్తూ జలగం వెంకట్రావును ఎమ్మెల్యేగా ప్రకటిస్తూ హైకోర్టు మంగళవారం ఇచ్చిన తీర్పునుఅందజేశారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి ఆయన చాంబర్‌లో వివరాలు సమర్పించినట్లు జలగం తెలిపారు. అసెంబ్లీ కార్యదర్శిని నేరుగా కలిసి ప్రమాణ స్వీకరణకు సంబంధించిన ప్రక్రియ నిర్వహించాలని కోరారు. తనతో కొత్తగూడెం ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకరణ చేయించాలని కోరారు. బిఆర్‌కెఆర్ భవన్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజును కూడా ఆయన కలిసి హైకోర్టు తీర్పు కాపీని అందజేశారు. కొత్తగూడెం ఎమ్మెల్యేగా తనను ప్రకటిస్తూ గెజిట్ విడుదల చేయాలని ఎన్నికల ప్రధాన అధికారిని కోరారు. వనమా వెంకటేశ్వరరావు ఎన్నికను రద్దు చేస్తూ హైకోర్టు తనను ఎమ్మెల్యేగా ప్రకటించిందని సీఈవోకు వివరించి తీర్పు ప్రతిని సమర్పించారు. గెజిట్ జారీ ప్రక్రియ నిర్వహించాలని సీఈవోను కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన... ఖమ్మం జిల్లాలో 2014లో బిఆర్ఎస్ నుంచి తాను ఒక్కడినే గెలిచానని జలగం వెంకట్రావు స్పష్టం చేశారు. రాజకీయ కుతంత్రాల వలన 2018లో ఓడిపోయినప్పటికీ... బిఆర్ఎస్‌లో ఉన్నానని తెలిపారు. భవిష్యత్తులోనూ కెసిఆర్ నాయకత్వంలోనే కొనసాగుతానని జలగం స్పష్టం చేశారు. కోర్టు తీర్పు అనంతరం బిఆర్ఎస్ అధిష్టానంతో చర్చించినట్లు ఆయన వివరించారు. తప్పుడు వివరాలతో వాస్తవాలను దాచిపెట్టి ఎన్నికల



వనమా వెంకటేశ్వరరావు, జలగం వెంకట్రావు (ఫైల్)

అఫిడవిట్ ఇచ్చినందుకు వనమా వెంకటేశ్వరరావు ఎన్నికను రద్దు చేసి ఆయనకు రూ.5లక్షల జరిమాను హైకోర్టు విధించిన సంగతి తెలిసిందే.

తనపై వేసిన అనర్హత పిటీషన్‌పై సుప్రీంకోర్టు అప్పీల్‌కు వెళ్లడానికి అవకాశం ఇవ్వాలని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు హైకోర్టులో లంచ్‌మోషన్ పిటీషన్ వేశారు. వనమా పిటీషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించిన కోర్టు బుధవారం మధ్యాహ్నం పిటీషన్ తరఫున వాదలను విన్నది. కాగా, వనమా ఎన్నిక చెల్లదని హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టులో పిటీషన్ వేయడానికి అవకాశం విచ్చాలని, మంగళవారం హైకోర్టు ఇచ్చిన తీర్పు అమలు వాయిదా వేయాలని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తరపు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. సుప్రీంకోర్టులో అప్పీలు చేసేందుకు వీలుగా 30 రోజులు లేదా తీర్పు సర్టిఫయిడ్ కాపీ తీసుకునే వరకు సస్పెండ్ చేయాలని వనమా కోరారు. వాదనలు విన్న కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. తుది తీర్పు గురువారం వెలువరించే అవకాశాలు ఉన్నాయి.



బుధవారం పార్లమెంటు భవనం వద్ద మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వెళ్తున్న ఆప్ ఎంపి రాఘవ్ ఛాదా తలను తాకుతూ ఓ కాకి దూసుకుపోయిన దృశ్యం. అయినా అదేమి ఎరుగనట్లే ఆయన ఫోన్‌లో లీనమైపోయారు.

## ప్రాణ నష్టం లేకుండా విస్తృత చర్యలు

### సిఎస్ శాంతికుమారి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై26:** రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రానున్న 48గంటలలో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించినందున అత్యంత అప్రమత్తతతో ఉండాలని జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులను సిఎస్ శాంతికుమారి ఆదేశించారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై జిల్లా కలెక్టర్లు,పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో టెలికాన్ఫరెన్స్‌ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బుధవారం సాయంత్రం నిర్వహించారు.

## పిఎం కిసాన్ కేంద్రాల్లో అన్ని సేవలు ఒకే చోట



### ప్రధాని కిసాన్ సేవా కేంద్రాలుగా ఎరువుల రిటైల్ షాపులు

### కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం ఒకే తాను ముక్కలు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జూలై 26 ప్రభాతవార్త:** రైతులకు కావాల్సిన అన్ని సేవలను ఒకే చోట కల్పించేందు ఎరువుల రిటైల్ దుకాణాలను ప్రధానమంత్రి కిసాన్ సేవా కేంద్రాలుగా మారుస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఈ కేంద్రాలను గురువారం ప్రధాని మోడీ రాజస్తాన్‌లో ప్రారంభిస్తారని తెలిపారు. నాణ్యమైన ఎరువులు,విత్తనాలు నిర్దేశిత ధరలతో ఈ సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. బిజెపి తెలంగాణ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి బుధవారంనాడు కిషన్‌రెడ్డి... హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. దేశంలో 2.8లక్షల ఎరువుల రిటైల్ దుకణాలను కిసాన్ సమృద్ధి కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేస్తామన్నారు. మొదటి దశంలో 1.25లక్షల షాప్‌లను ప్రధానమంత్రినరేంద్రమోడి గురువారం ప్రారంభిస్తారన్నారు. ఈ షాపుల్లో సల్ఫర్ కోటెడ్ యూరియా కూడా అందుబాటులో ఉంటుందన్నారు. 2014లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో రైతు సంక్షేమ కార్యక్రమాలు పెరిగాయన్నారు. ప్రధాని రైతు సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. తక్కువ ధరలకే ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు, కిసాన్ సమ్మాన్ యోజనలాంటి అనేక కార్యమాలు చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టిందన్నారు. రైతులకు కావాల్సిన అన్ని రకాల సేవలను ఒకే చోట అందించడానికి కేంద్ర ప్రభుత్వం ఎరువుల రిటైల్ షాపులను ప్రధానమంత్రి కిసాన్ సేవా కేంద్రాలుగా గురువారం నుంచి మార్చబోతున్నామని వెల్లడించారు. ఎరువల కోసం ఒక దగ్గరికి, భూసార పరీక్షల కోసం మరొక చోటకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. అలా అన్ని రకాల సేవలు కిసాన్ సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంటాయన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు నిర్దేశిత ధరల్లో రైతులకు అందుబాటులో ఉంటాయి భూసార పరీక్షలు, సీడ్ టెస్టింగ్ సౌకర్యాలు ఉంటాయి. కిసాన్ సేవా కేంద్రాలు గురువారం నుంచి అందుబాటులో ఉంటాయన్నారు.

ఆధునిక వ్యవసాయ పద్దతులు అప్‌గ్రేడేషన్, అప్‌గ్రేడేషన్, అవగాహన కిసాన్ కేంద్రాల ద్వారా కృషిచేస్తామన్నారు. రైతులకు సంబంధించిన కేంద్ర, రాష్ట్ర పథకాలపై ఈ కేంద్రాలు అవగాహన కల్పిస్తాయి. 2.80లక్షల రిటైల్ షాపులను ప్రధానమంత్రి కిసాన్ సేవా కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేసే కార్యక్రమం కొసాగుతుందన్నారు. 2014లో మోడి ప్రధానమంత్రి అయిన తరువాత నీమ్‌కోటెడ్ యూరియా సరఫరా చేయడంతో యూరియా బ్లాక్ మార్కెట్ సమస్య పోయిందని, నేల నాణ్యత పెరిగిందన్నారు. నీమ్ కోటెడ్ యూరియాతో పాటు సల్ఫర్ కోటెడ్ యూరియా కూడా దేశమంతా రాబోతుందన్నారు 14వ విడత పిఎం కిసాన్ సమ్మాన్ నిధులు కూడా సైతం 8.5కోట్ల రైతుల ఖాతాల్లోకి ప్రధాని విడుదల చేయనున్నారని, తెలంగాణలో 39లక్షల మంది అకౌంట్‌లలో డబ్బులు పడునున్నాయి. మోడి వచ్చిన తరువాత ఎరువలు కొరత తీరిందన్నారు. కిసాన్ సేవా కేంద్రాల్లో అన్నిరకాల వ్యవసాయ పనిముట్లు అమ్మకానికి ≫2

## సచివాలయం ముట్టడించిన కానిస్టేబుల్ అభ్యర్థులు

### 46 జిఓ రద్దు చేయాలని డిమాండ్



ఆందోళన చేస్తున్న కానిస్టేబుల్ అభ్యర్థులను తరలిస్తున్న పోలీసులు

**హైదరాబాద్,జూలై27, ప్రభాతవార్త:** పోలీసు కొలువులకు ఎంపికైన అభ్యర్థులు జిఓ నంబర్ 46ను రద్దు చేయాలని కోరుతూ బుధవారం సచివాలయాన్ని ముట్టడిం చారు. లోకల్ అభ్యర్థులకు అన్యాయంగా వున్న ఈ జిఓ వల్ల అన్ని జిల్లాలకు చెందిన నిరుద్యోగులకు తీరని అన్యాయం జరుగుతోందని ఈ సందర్భంగా ఆందోళన కారులు ఆవేదన వ్యక్తం చేశారు. 100 మంది వరకు ఆందోళనకారులు సచివాలయం వద్దకు మధ్యాహ్నం వేళ వున్నట్లుండి తరలిరావడంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత నె లకొంది. ఈ సందర్భంగా కొందరు అభ్యర్థులు సచివాలయంలోపలికి బలవంతంగా వెళ్లేందుకు ప్రయత్నించగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం ఆందోళనకా రులను పోలీసులు అరెస్టు చేసి సచివాలయం పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు మాట్లాడుతూ 2022 నోటిఫికేషన్‌లోనే జిఓ నంబర్ 46ను సర్కారు తీసు కువచ్చిందని తెలిపారు. దీనిని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇంతకు ముందు వున్న పద్దతిలోనే కానిస్టేబుల్ పోస్టుల ఎంపిక జరగాలని వారు కోరారు. కొత్త పద్దతి వల్ల గ్రామీణ ప్రాంతాల అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు తెలిపారు. ప్రభుత్వం తమ ఆందోళనను అర్థం చేసు కోవాలని వారు కోరారు. కాగా సచివాలయాన్ని ముట్టడించిన కానిస్టేబుల్ అభ్యర్థులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. అనుమతి లేకుం డా సచివాలయం వద్దకు రావడం, ఆందోళనకు దిగడంపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇదే విషయమై సోమవారం నాడు కానిస్టేబుల్ అభ్యర్థులు డిజిపి కార్యాలయాన్ని ముట్టడించడం తెలిసిందే. ఆ ఘటన మరువక ముందే బుధవారం నాడు సచివాలయాన్ని ముట్టడించడంతో పోలీసులు ఉరుకులు పరుగులు చేయాల్సి వచ్చింది.



భద్రాచలంలో మునిగిన గుడిసెలు



మామిడిపల్లిలో మూలవాగు పై కాజ్‌వే కొట్టుకుపోయిన దృశ్యం



నల్లగొండ జిల్లాలో కేతుపల్లి ప్రాజెక్టు



హన్మకొండలో రోడ్లన్నీ వాగులే



వరంగల్ హంటర్ రోడ్ బైపాస్‌లో వరద తీవ్రతను పరిశీలిస్తున్న సిపి ఎ వి రంగనాథ్

# ఊళ్లన్నీ నీళ్లు

≫ తగ్గింది. ప్రస్తుతం శ్రీరామసాగర్ ప్రాజెక్టులో 72.310 టిఎంసిల నీరు నిల్వ ఉంది. గత వారం రోజుల్లో శ్రీరామసాగర్ జలాశయంకు 52.213 టిఎంసిల నీరు వచ్చిచేరింది. జులై రెండో వారం వరకు ఎస్సారెస్పీలో 17.057 టిఎంసిలు నీరు మాత్రమే వుండేది. వర్షాభావం పరిస్థితులు నెలకొనడంతో కాళేశ్వరం నుంచి ముప్కాల్ పంపు హౌజ్‌కు నీరు తరలించి ఎస్సారెస్పీలో నీటిని ఎత్తి పోశారు. అలా 2.5 టిఎంసిలు ఎత్తిపోయగానే వర్షాలు ప్రారంభమైనాయి. రివర్స్ పంపింగ్ అధికారులు నిలిపివేశారు. పెద్దపల్లి జిల్లా పార్వతి బారేజీ 44 గేట్లు ఎత్తి గోదావరిలోకి 1,21,779 కూసెక్ల నీరు వదులుతున్నారు ఎల్లంపల్లి ప్రాజెక్టు 16గేట్లు ఎత్తి 120107 క్యూసెక్కులు గోదావరిలోకి వదలుతున్నారు.20 టిఎంసిల గరిష్ట నీటి మట్టంకుగాను 16.48 టిఎంసిల నీరు చేరింది , పాలేరు జలాశయం గేట్లు ఎత్తినారు. తాలిపేరు గేట్లు 24 ఎత్తినారు. తాలిపేరు నుంచి రెండు లక్షల క్యూసెక్‌లు నీరు దిగువకు వదులుతున్నారు. దీనితో భద్రాచలం వద్ద నీటి ఉధృతి పెరిగిందది.నిజామ్‌సాగర్‌లో 13.57 టిఎంసిల నీరు వచ్చిచేరింది. ప్రాజెక్టులోకి 20వేల క్యూసెక్కుల నీరు వస్తున్నది. పెద్దపల్లి జిల్లా సబ్బితం జలపాతంలో వెంకటేశ్ మానుపాటి మృతి. స్నేహితులతో కలిసి వెళ్లి ఆయన మృత్యువాతపడ్డారు ఇద్దరు గల్లంతైనారు. పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. కొత్తగూడెం టేకులపల్లి మండలం సంపత్‌నగర్ వద్ద రోడ్డుపై పుణ్యపు వాగు ప్రవాహం కారణంగా పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఆళ్ళపల్లి మండలం రాయపాడు వంతెనపై కిన్నెరసాని వాగు ప్రవాహం పెరగడంతో రవాణా స్థంబించినది. వరంగల్ జిల్లా ఖానాపూర్ మండంలో నాలుగు ఇళ్ళు కూలిపోయినాయి. భూపాలపల్లి జిల్లా ఘనపూర్‌లో మోరంచవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. మూసినది ఐదు గేట్లు ఎత్తి వేశారు. మూసి పూర్తి సామర్థ్యం 4.46 టిఎంసిలు ప్రస్తుత నిల్వ 3.81 టిఎంసిలు కలదు. మూసిలో 13,259 క్యూసెక్కుల ఇన్‌ఫ్లోవుండగా ఔట్‌ఫ్లో 970 క్యూసెక్కులు కలదు. ఎగువ మానేరులో 32 అడుగులకు నీరు చేరింది.



తాడిపేరు ప్రాజెక్టు వరద ఉధృతి

# రెడ్ అలర్ట్

≫ 27వ తేదీన అతి భారీ నుండి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం ప్రకటించింది. అలాగే 28వ తేదీన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలోని ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల, సిరిసిల్లా, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అదేవిధంగా ఖమ్మం కొత్తగూడెం, నల్లగొండ, భువనగిరి, సూర్యాపేట్, మహబూబాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేట్, వికారాబాద్, సంగారెడ్డి, మ ఎదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, గద్వాల్, నాగర్‌కర్నూల్, నారాయణపేట్, వనపర్తి జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే వీలుందని హెచ్చరించింది. ఇక గంటకు 40 నుండి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే వీలుందని వెల్లడించింది. కాగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో గడచిన 24 గంటల్లో 9 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికిగాను 22.6 మిల్లీ మీటర్లు నమోదైంది. ఇది మంగళవారం కంటే తక్కువగా వర్షపాతం రికార్డయింది. తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం వెల్లడించిన జిల్లా వారీగా గడచిన 24 గంటల్లో నమోదైన వర్షపాతం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో 5.1 మిల్లీ మీటర్లు, ఆసిఫాబాద్‌లో 4.8 మిల్లీ మీటర్లు, మంచిర్యాలలో 11.2 మిల్లీ మీటర్లు, నిర్మల్‌లో 2.5 మిల్లీ మీటర్లు, నిజామాబాద్‌లో 9.9 మిల్లీ మీటర్లు, జగిత్యాలలో 9.2 మిల్లీ మీటర్లు, పెద్దపల్లిలో 16.4 మిల్లీ మీటర్లు, భూపాలపల్లిలో 18.4 మిల్లీ మీటర్లు, కొత్తగూడెంలో 44.9 మిల్లీ మీటర్లు, మహబూబాబాద్‌లో 39 మిల్లీ మీటర్లు, వరంగల్‌లో 27.2 మిల్లీ మీటర్లు, హన్మకొండలో 19.1 మిల్లీ మీటర్లు, కరీంనగర్ 33.4 మిల్లీ మీటర్లు, సిరిసిల్లాలో 20.8 మిల్లీ మీటర్లు, కామారెడ్డిలో 16.6 మిల్లీ మీటర్లు, సంగారెడ్డిలో 10.2 మిల్లీ మీటర్లు, మెదక్‌లో 17.8 మిల్లీ మీటర్లు, సిద్దిపేట్‌లో 27.9 మిల్లీ మీటర్లు, జనగామ్ 32.5 మిల్లీ మీటర్లు, భువనగిరిలో 24.1 మిల్లీ మీటర్లు, మల్కాజిగిరిలో 20.3 మిల్లీ మీటర్లు, హైదరాబాద్‌లో 17 మిల్లీ మీటర్లు, రంగారెడ్డిలో 14.4 మిల్లీ మీటర్లు, వికారాబాద్‌లో 8.5 మిల్లీ మీటర్లు, గద్వాల్‌లో 29.4 మిల్లీ మీటర్లు, వనపర్తిలో 47.5 మిల్లీ మీటర్లు, నాగర్‌కర్నూల్‌లో 20.8 మిల్లీ మీటర్లు, నల్లగొండలో 16.6 మిల్లీమీటర్లు, సూర్యాపేట్‌లో 37.6 మిల్లీ మీటర్లు, ఖమ్మంలో 50 మిల్లీ మీటర్లు, ములుగులో 59.3 మిల్లీ మీటర్లు, నారాయణ్‌పేట్ జిల్లాలో 10,8 మిల్లీ మీటర్ల వర్షపాతం రికార్డయింది.

# అధికారంలోకి మళ్లీ వస్తా

≫ నామకరణం చేశారు. ప్రజాస్వామ్యానికి భారత్ మాతృమూర్తి అనే విషయాన్ని యావత్ ప్రపంచం అంగీకరిస్తోంది. కొత్తగా నిర్మించిన భారత్ మండపం మనదేశ సత్తాను ప్రపంచానికి చాటి చెబుతుంది. సమావేశాల టూరిజానికి భారత్ మండపం ఊతమిస్తుంది. దేశంలో అభివృద్ధి ప్రాజెక్టులను అడ్డుకునేందుకు కొన్ని వ్యతిరేక శక్తులు ప్రయత్నిస్తున్నాయి. గతంలో ఎన్నడూ ఊహించని రీతిలో భారత్ ఎన్నో విజయాలు సాధిస్తోంది. ఉన్నతంగా ఆలోచించండి, గొప్ప కలలను కనండి, అందుకు తగినట్లుగా కార్యచరణను ఆచరించండి అని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. ఏ ఒక్క భారతీయుడు కూడా పార్లమెంటు నూతన భవనాన్ని గొప్పగా చెప్పుకోకుండా ఉండ లేని మోడీ అన్నారు. సెప్టెంబరులో జరిగే జి20 సదస్సుకు ఆయా దేశాధినేతలతో పాటు భారీ సంఖ్యలో విదేశీ ప్రతినిధులు హాజరు కానున్నారు. జి20 సదస్సు ప్రారంభవేడుకకు కేంద్ర కేబినెట్ మంత్రులతో పాటు పారిశ్రామిక, సినీ తదితర రంగాలకు చెందిన దాదాపు 3 వేల మందికి పైగా అతిథులు హాజరయ్యే అవకాశం ఉంది.

# ఇడి చీఫ్‌ను పొడిగించండి

≫ నవంబరు 2018లో సంజయ్ కుమార్ మిశ్రా నియమితులయ్యారు. రెండేళ్ల తర్వాత ఆయన పదవీ విరమణ చేయాల్సి ఉంది. కానీ నవంబరు 2020లో ఆయన పదవీ కాలాన్ని కేంద్ర ప్రభుత్వం పొడిగించింది. అనంతరం 2022లోనూ మూడోసారి కొనసాగిస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే దీనిని సవాలుచేస్తూ కాంగ్రెస్ నేత జయా ఠాకూర్‌తో పాటు పలువురు సుప్రీంకోర్టులో పిటిషన్‌లు దాఖలుచేశారు. వీటిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు, సంజయ్ మిశ్రా పొడిగింపు కుదరదని స్పష్టం చేసింది. జులై 31 తర్వాత ఆయన ఆ పదవిలో ఉండరాదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది.
ఆ లోపు ఇడికి కొత్త అధిపతిని నియమించుకోవాలని కేంద్రానికి సూచించింది. ఈ క్రమంలోనే కేంద్రం అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది.

# మోడీ సర్కార్‌పై అవిశ్వాస తీర్మానానికి స్పీకర్ ఓకే

≫ వేశారు. ప్రధానమంత్రి పార్లమెంటును గౌరవించాలి. ఇది రాష్ట్రపతి పాలన కాదు, ఇది పార్లమెంటరీ ప్రజాస్వామ్యం లోక్‌సభ స్పీకర్ ఆమోదించిన అవిశ్వాస తీర్మానంపై కాంగ్రెస్ ఎంపి కార్తీ చిదంబరం మాట్లాడారు. ఢిల్లీ పాలనాధికారాల బిల్లుపై కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌లు విప్ జారీ చేశాయి. లోక్‌సభ ఎంపిలు సభకు తప్పనిసరిగా హాజరుకావాలని విప్‌జారీ చేశారు. ఢిల్లీ పాలనాధికారాల బిల్లుకు వ్యతిరేకంగా ఓటేయాలంటూ విప్‌లో పేర్కొన్నారు. మణిపూర్ అంశంపై పార్లమెంట్‌లో నెలకొంటున్న గందరగోళంపై రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జునఖర్గే కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు లేఖ రాశారు. ప్రధాని మోడీ వచ్చి మాట్లాడమని మేం కోరుతున్నాం. ఆయన మౌనం ఆయన ప్రతిష్టకే భంగం కలిగిస్తుంది. దేశ ప్రజలకు మేం కట్టుబడి ఉన్నాం. అందుకు తగిన మూల్యం చెల్లించుకుంటాం అంటూ లేఖలో పేర్కొన్నారు. ప్రధాని మోడీ గైర్హాజరు విపక్ష సభ్యులు నిలదీయడంతో సభలో గందరగోళం నెలకొనగా లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. బిఆర్‌ఎస్ ఎంపిల అవిశ్వాస తీర్మానంపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ సంతకం చేశారు. రాజ్యసభలో కాంగ్రెస్ నేత మల్లిఖార్జునఖర్గే మైక్‌ను ఆపేశారంటూ ప్రతిపక్షాలు నిరసనకు దిగాయి. మైక్ ఆపేయడం వల్ల తన ఆత్మగౌరవం దెబ్బతిందని వాదించారాయన. అయితే తాను మైక్ ఆపలేదని చైర్మన్ ధన్‌ఖడ్ స్పష్టం చేశారు. అయినా ఆ వివరణతో ప్రతిపక్ష సభ్యులు సంతృప్తి చెందక నిరసన కొనసాగిస్తున్నారు. రాజ్యసభలోనూ విపక్షాల మొండిపట్టు. మణిపూర్‌పై చర్చ జరగాలని డిమాండ్ చేశారు. మణిపైర్ పరిస్థితులపై ప్రధాని మోడీ స్పందించాలని బిఆర్‌ఎస్ ఎంపిలు డిమాండ్ చేశాయి. లోక్‌సభలో ఎన్డీయే కూటమి బలం 330, ఇండియా కూటమి బలం 141, ఏ కూటమిలో లేని మరో 64 మంది ఎంపిలు. ఆరు ఎంపి స్థానాలు ఖాళీ ఉన్నాయి. అవిశ్వాస తీర్మానంపై 50 మంది ఎంపిలు సంతకం చేశారు. వీగిపోతుందని తెలిసికూడా. అవిశ్వాసంతో మణిపూర్ అంశంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చే దిశగా విపక్షకూటమి ప్రయత్నిస్తోంది.మణిపూర్ అంశంపై విపక్ష కూటమి ప్రభుత్వంపై పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను అడ్డుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రధాని చర్చకు రావాలన్న డిమాండ్‌కు కేంద్రం సంసిద్ధత వ్యక్తం చేయడం లేదు. పైగా దీర్ఘకాలిక చర్చకూ సిద్ధంగా లేదు. ఈ తరుణంలో అవిశ్వాస తీర్మానానికి విపక్ష కూటమి సిద్ధమైంది. బుధవారం విపక్షకూటమి ఇండియా నేతలు సమావేశం కాగా 50 మంది ఎంపిలు అవిశ్వాసం తీర్మానానికి సంతకాలు చేసినట్లు కాంగ్రెస్ నేత అధిర్‌రంజన్‌చౌదరి ధృవీకరించారు. అవిశ్వాసం వీగిపోతుందని తెలిసినా ఒకవేళ స్పీకర్ గనుక ఓటింగ్, చర్చకు అనుమతించడం ద్వారా మణిపూర్ అంశంపై సుదీర్ఘంగా చర్చించే అవకాశం దొరుకుతుందని, తద్వారా బిజెపిని నిలదీయవచ్చని విపక్ష కూటమి ఇండియా భావిస్తోంది.

# పిఎం కిసాన్ కేంద్రాల్లో అన్ని సేవలు ఒకే చోట

≫ అందుబాటులో పెట్టడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో డీలర్ల వద్దపురుగుల మందులు పిచికారి చేసే డ్రోన్‌లను అందుబాటులో పెట్టబోతున్నామన్నారు. ఏ పంట వేయాలి? ఏ ఎరువులు వాడాలనే దానిపై కిసాన్ సేవా కేంద్రాలలో కల్పిస్తాయి.
అదేవిధంగా నానో యూరియాను కూడా ప్రధాని ప్రారంభించనున్నారు. అమెరికాలో రూ.3000లు ఉంటే ఇండియాలో రూ.265లు కొనుగోలు చేస్తున్నాడన్నారు. గడిచిన తొమ్మిది సంవత్సరాలలో కనీస మద్దతు ధరను కేంద్రం పెంచుతూ ఒతుందన్నారు. రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వ రైతు సంక్షేమం అంకిత భావంతో పనిచేస్తుందన్నారు. తెలంగాణలో నాలుగువేల ఎరువుల రిటైల్ షాపులు, ప్రధానమంత్రి కిసాన్ సేవా కేంద్రాలుగా అప్‌గ్రేడ్ కాబోతున్నాయని, తాను శామిర్‌పేట జరిగే కార్యక్రమంలో పాల్గంటున్నానన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్‌ఎస్, ఎంఐఎం ఒకే తాను ముక్కలే అని, గతంలో వీళ్ల కలిపి పనిచేశారని, భవిష్యత్తులోనూ కలిసి పని చేస్తారని ఆరోపించారు. ఈ మూడు పార్టీలు కుటుంబ,అవినీతి పార్టీలన్న ఆయన ఈ విషయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్,బిఆర్‌ఎస్‌లను శాసిస్తూ... మజ్లీస్ రాష్ట్రాన్నిఇ పాలిస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అవిశ్వాస తీర్మానం మీద కాంగ్రెస్,బిఆర్‌ఎస్ సంతకం చేయడంపై ఏమీ ఆశ్చర్యం కలగడం లేదన్న ఆయన ఢిల్లీలో జరుగుతున్న డ్రామాను అందరూ అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో మార్పులు రావాలంటే అది బిజెపితోనే సాధ్యం అన్నారు.

# 42 మంది పర్యాటకులు

≫ మంది పర్యాటకులు వరద ఉధృతిలో చిక్కుకున్న సంఘటన బుధ వారం సాయంత్రం వెలుగు చూసింది. వివరాలలోకి వెళితే వెంకటాపురం మండలంలో బొగత, ముత్యంధార జలపాతలు పర్యావరణ ప్రేమికులను ఎంతో ఆకర్షిసాయి. ఈ ప్రదేశాలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాకాలంలో వందలాది మంది పర్యాటకులు ఈ జలపాతాల సౌందర్యాలు చూడడానికి వస్తుంటారు. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఈ జలపాతాలు ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుని వివిధ ప్రాంతాల నుండి వందలాది మంది పర్యాటకులు వస్తున్నారు. వీరభద్రారం గ్రామానికి 6 కిలోమీటర్ల దూరంలో గల దట్టమైన అడవిలో కొండలపై నుండి జాలువారే జలప్రవాహాలను చూసుటకు ఉమ్మడి వరంగల్ జిల్లాకు వివిధ ప్రాంతాలకు చెందిన 42 మంది పర్యాటకులు అడవిలో చిక్కుకున్నారు. ఈ సమాచారాన్ని చరవాణి ద్వారా 100కు కాల్ చేసి తెలియజేశారు. సమాచారం అందుకున్న వెంకటాపురం పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఒకవైపు గోదావరి వరద ఉధృతంగా ఉండడం, ముత్యంధార వాగు ఉప్పొంగడం పర్యాటకులను ఈ రాత్రి సమయంలో బయటకు తీసుకువచ్చే అవకాశాలు లేవన్నట్లు సమాచారం. రాత్రి 10 గంటల వరకు అక్కడకు చేరుకునే అవకాశాలు లేకపోవడంతో ఈ రాత్రి వారిని అక్కడే ఉంచి గురువారం ఉదయం తరలించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది.

## వారం - వర్జ్యం

**27-7-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి పుష్యమి

నవమి ఉ.09-59; విశాఖ రా.09-08

వర్జ్యం రా.01-07 ల 02-42

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వాహన యోగం. పని వత్తిడి అధికంగా ఉంటుంది. చర్చలు వాయిదా.

**వృషభం:** సమస్యలు తీరి ప్రశాంతత ఏర్పడుతుంది. వ్యాపారులకు లాభాలు.

**మిథునం:** ఆరోగ్య సమస్యలు ఉంటాయి. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** ఆర్థికాభివృద్ధి బాగుంటుంది. ఉత్సాహంగా గడుస్తుంది.

**సింహం:** సామాన్య ధన లాభం. ఎదురు చూస్తున్న శుభ వార్తలు వింటారు.

**కన్య:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

**తుల:** అన్ని వ్యవహారాల్లో విజయం. ప్రయాణ సూచనలున్నాయి.

**వృశ్చికం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలు న్నాయి. ఆరోగ్య సలహాలు పాటించండి.

**ధనుస్సు:** సామాజిక సంఘర్షణకు లోనవుతారు. స్త్రీలకు శుభ యోగం.

**మకరం:** రుణాలు తీరుస్తారు. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**కుంభం:** ఉద్యోగులకు సమస్యలు ఉంటాయి. వ్యాపారులకు బాగుంటుంది.

**మీనం:** దూర ప్రాంత ప్రయాణం చేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:26/07/23

DAY - SINGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 965830
2nd Prize Rs.7000/- 37358
3rd Prize Rs.3500/-
08020 15746 23397 42944 45683
45963 64446 85633 89789 90962
4th Prize Rs.200/-
0453 0477 2704 3186 4367 5268 5505
8160 9037 9875
5th Prize Rs.100/-
1237 1820 2104 3180 5779 7124 7600
8205 8936 9960
6th Prize Rs.50/-
0245 1572 3406 4525 6436 8474 9635
0320 1789 3420 4588 6498 8560 9650
0361 1812 3480 4611 6601 8591 9733
0386 1823 3533 4702 6611 8660 9764
0494 2093 3705 4781 6837 8867 9806
0627 2144 3737 4788 6840 8893 9872
0711 2227 3873 5048 6985 8932 9897
1309 2327 3877 5329 7429 8939 9908
1330 2582 3916 5342 7545 8963 9910
1331 2707 3962 5442 7603 9016 9953
1407 3014 4178 5466 7615 9054
1420 3016 4187 5787 7754 9117
1466 3071 4273 5826 7978 9297
1502 3072 4396 5829 8159 9369
1556 3216 4409 6348 8164 9428

DAY - KUIL SERIES Dr No:197
1st Prize Rs.100000/- 253459
2nd Prize Rs.7000/- 16405
3rd Prize Rs.3500/-
01346 10403 18242 43523 58854
62672 67535 84444 90639 91827
4th Prize Rs.200/-
1046 1282 1864 1880 5105 5506 6045
6193 7565 9984
5th Prize Rs.100/-
0529 1561 3217 4666 6467 6948 7362
7598 8000 9387
6th Prize Rs.50/-
0223 1188 2230 3210 5613 7224 8704
0388 1201 2289 3400 5730 7289 8776
0496 1231 2650 3498 5912 7299 8959
0543 1298 2662 3546 6170 7373 8998
0558 1314 2847 3695 6302 7417 9021
0596 1393 2851 4178 6468 7447 9133
0663 1674 2889 4320 6516 7458 9465
0865 1717 2915 4322 6565 7597 9670
0894 1754 2920 4359 6618 7631 9685
0944 1775 3000 4376 6786 7721 9779
0948 2058 3021 4405 6955 7764
1068 2097 3074 4483 7005 7784
1096 2139 3116 4720 7026 7870
1138 2167 3165 5276 7047 8145
1143 2198 3180 5458 7145 8363

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:26/07/23

DAY - ROSA SERIES Dr No:197
1st Prize Rs.100000/- 594593
2nd Prize Rs.7000/- 25617
3rd Prize Rs.3500/-
12518 39334 46287 50507 56979
61998 78425 80789 86859 89032
4th Prize Rs.200/-
0040 0504 0923 2577 3606 4232 4751
5136 6453 6526
5th Prize Rs.100/-
0006 1917 2653 3547 4396 4890 7637
7897 9013 9644
6th Prize Rs.50/-
0127 1778 4037 5580 6507 7604 9224
0137 1907 4055 5703 6582 7646 9239
0188 2563 4111 5751 6835 7675 9348
0280 2695 4120 5800 6852 7691 9387
0518 2722 4239 5890 6929 7766 9397
0631 2906 4248 5892 7033 7843 9572
0688 2989 4714 5980 7135 8041 9648
0756 3037 4862 6090 7247 8194 9752
0775 3052 4884 6095 7336 8231 9783
0930 3281 4930 6134 7338 8316 9809
1003 3402 5006 6199 7399 8387
1084 3587 5238 6290 7440 8819
1235 3659 5377 6356 7544 8830
1567 3832 5406 6456 7587 9150
1574 3840 5541 6459 7597 9218

DAY - DEAR SERIES Dr No:197
1st Prize Rs.100000/- 193428
2nd Prize Rs.7000/- 52605
3rd Prize Rs.3500/-
01090 14444 17014 49468 50234
69397 71824 71920 74491 90484
4th Prize Rs.200/-
0006 0419 0714 1674 2421 2665 3634
4638 5203 8574
5th Prize Rs.100/-
1360 3998 4026 4063 4350 4960 6417
8126 8256 8828
6th Prize Rs.50/-
0007 1387 2640 4989 6680 7847 9047
0105 1577 2710 5131 6685 7851 9144
0115 1591 2842 5160 6879 7903 9255
0215 1854 2858 5298 6909 7968 9302
0297 2003 2965 5583 6934 8222 9335
0330 2058 2971 5710 6962 8223 9378
0394 2071 3139 5750 7036 8368 9587
0423 2077 3300 5789 7272 8386 9791
0450 2151 3469 5826 7331 8516 9828
0700 2262 3503 5974 7351 8619 9998
0744 2272 3534 6034 7517 8808
1049 2337 4037 6057 7522 8819
1281 2488 4354 6066 7559 8841
1342 2494 4800 6483 7675 8897
1345 2495 4850 6585 7778 9021

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:26/07/23

DAY - THANGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 738176
2nd Prize Rs.7000/- 30713
3rd Prize Rs.3500/-
01604 04267 06162 15528 18322
27993 48446 75609 89752 99671
4th Prize Rs.200/-
1417 2689 3278 3972 4388 6118 7579
7761 8195 9921
5th Prize Rs.100/-
0199 1226 1853 2605 2643 3251 4913
8116 9746 9879
6th Prize Rs.50/-
0051 1190 2683 4221 6202 7973 9315
0208 1244 2805 4243 6261 8048 9348
0209 1367 2821 4504 6330 8300 9525
0269 1369 2870 4655 6450 8306 9574
0389 1412 2878 4664 6665 8375 9604
0543 1424 3061 4836 6803 8677 9609
0654 1464 3077 4900 7030 8693 9638
0682 1487 3142 4959 7065 8776 9806
0772 1602 3236 5001 7110 8812 9820
0854 1683 3315 5225 7128 8986 9904
0868 1837 3454 5429 7625 8993
0870 1935 3590 5906 7629 9071
1048 2231 3593 6002 7744 9153
1096 2678 3868 6057 7762 9242
1109 2681 4105 6194 7924 9265

DAY - VAIRAM SERIES Dr No:56
1st Prize Rs.50000/- 417385
2nd Prize Rs.7000/- 42608
3rd Prize Rs.3500/-
29783 35077 48632 64163 79350
84454 90972 91788 96409 97416
4th Prize Rs.200/-
1857 2556 4799 4819 6109 6399 6747
7379 8046 8126
5th Prize Rs.100/-
0595 0845 2819 3299 4124 5365 5409
5987 6427 8651
6th Prize Rs.50/-
0206 2342 3522 4884 6449 7793 9088
0330 2372 3546 4897 6504 7798 9196
0598 2398 3637 4903 6652 7827 9398
0795 2400 3765 4960 6703 7909 9553
1043 2698 3780 4979 6713 7956 9574
1104 2745 3852 5065 6715 7976 9580
1109 2800 3941 5194 6802 8272 9611
1596 2936 3980 5200 6819 8311 9760
1760 3023 3998 5610 7311 8411 9911
1793 3072 4017 5611 7497 8628 9997
1871 3136 4058 5884 7570 8662
1873 3158 4135 6006 7581 8827
1935 3271 4274 6086 7711 8879
1990 3296 4446 6142 7722 9070
2102 3460 4625 6421 7734 9085

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:26/07/23

DAY - NALLANERAM SERIES Dr No:197
1st Prize Rs.50000/- 792172
2nd Prize Rs.7000/- 94543
3rd Prize Rs.3500/-
09042 38200 62210 64499 73131
76986 78433 79795 86399 94036
4th Prize Rs.200/-
2493 3270 3481 4092 5947 6301 6451
6741 8849 9626
5th Prize Rs.100/-
0770 0924 2877 3055 5106 6718 6912
9441 9477 9786
6th Prize Rs.50/-
0063 1445 3011 4509 6274 8022 9002
0210 1597 3053 4574 6444 8123 9035
0282 1616 3144 4882 6595 8146 9184
0432 1754 3152 4960 6656 8155 9230
0846 1920 3332 5043 6785 8269 9269
0977 2084 4052 5119 6836 8475 9493
0981 2241 4109 5213 6860 8643 9522
1037 2503 4110 5458 6870 8673 9590
1118 2512 4153 5483 6883 8681 9817
1158 2559 4208 5577 7138 8747 9842
1200 2604 4252 5689 7146 8775
1262 2855 4298 5821 7167 8839
1298 2942 4308 6156 7422 8873
1312 2944 4340 6182 7444 8965
1423 2978 4438 6217 7805 8975

DAY - MANI SERIES Dr No:56
1st Prize Rs.50000/- 943696
2nd Prize Rs.7000/- 08967
3rd Prize Rs.3500/-
21164 40626 43220 48768 63880
80079 80302 87898 91106 93643
4th Prize Rs.200/-
0379 1459 4322 4449 4502 5511 6024
6784 8815 9619
5th Prize Rs.100/-
0684 2908 3438 4161 5460 6003 6955
7173 8867 9786
6th Prize Rs.50/-
0038 1465 3250 4526 5913 6780 8726
0130 1682 3299 4633 5918 7018 9173
0170 1835 3414 4846 5996 7040 9198
0233 1889 3419 4874 6450 7051 9301
0486 1895 3476 4927 6460 7391 9417
0530 1936 3502 5231 6481 7431 9624
0607 2257 3513 5366 6533 7490 9633
0637 2328 3771 5426 6561 7971 9644
0662 2436 4097 5440 6576 8030 9861
0803 2491 4177 5452 6602 8079 9999
0929 2669 4264 5554 6607 8097
1136 2759 4328 5583 6655 8198
1297 2886 4401 5653 6703 8258
1426 3045 4431 5707 6711 8266
1456 3144 4471 5751 6768 8670

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:26/07/23

DAY - KUMARAN SERIES Dr No:197
1st Prize Rs.50000/- 633928
2nd Prize Rs.7000/- 48112
3rd Prize Rs.3500/-
19401 26182 40130 43896 61663
72641 74990 82178 85913 88886
4th Prize Rs.200/-
1906 1935 2169 3414 3918 4089 5855
7273 7710 9076
5th Prize Rs.100/-
1643 2409 3381 4627 5062 5680 5828
6083 6251 6360
6th Prize Rs.50/-
0079 1133 2597 4762 6634 7298 8592
0127 1182 2619 4863 6724 7383 8646
0218 1272 3016 4911 6796 7518 8675
0224 1430 3056 5023 6834 7618 9188
0528 1568 3191 5118 6884 7689 9397
0538 1753 3261 5247 6908 7722 9508
0610 1881 3354 5345 6919 7802 9740
0659 2041 3805 5357 6960 7909 9795
0717 2049 3914 5394 6966 7995 9910
0792 2104 4290 5460 6978 8028 9950
0851 2255 4320 5506 7047 8045
0948 2345 4461 5812 7061 8057
1051 2357 4463 5822 7122 8143
1090 2378 4549 5988 7164 8216
1118 2400 4550 6058 7216 8416

DAY - VISHNU SERIES Dr No:197
1st Prize Rs.50000/- 846577
2nd Prize Rs.7000/- 54686
3rd Prize Rs.3500/-
20030 20597 33886 34342 37773
38189 39292 60926 68237 88497
4th Prize Rs.200/-
2658 3430 3673 4066 5277 6168 6560
7706 9784 9871
5th Prize Rs.100/-
0646 2144 2202 3353 4307 6439 7108
7130 9324 9789
6th Prize Rs.50/-
0019 1858 3035 3911 5118 6782 8735
0038 1864 3144 3996 5191 6817 8865
0123 1889 3211 4122 5198 6871 9101
0169 1893 3212 4188 5439 7242 9179
0198 2120 3219 4190 5463 7456 9281
0254 2266 3268 4200 5610 7560 9344
0559 2483 3347 4205 5708 7590 9528
0578 2527 3349 4245 5985 7869 9668
0594 2710 3424 4326 6094 8149 9928
0595 2715 3515 4389 6210 8235 9975
0900 2734 3567 4631 6227 8357
1233 2743 3728 4714 6270 8480
1599 2823 3786 4844 6496 8533
1762 2834 3818 4874 6612 8534
1848 2964 3879 4972 6726 8676

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:26/07/23

SWARNALAXMI SERIES Dr No:197
1st Prize Rs.50000/- 672117
2nd Prize Rs.7000/- 26827
3rd Prize Rs.3500/-
15606 26514 48129 59149 59932
61314 72408 72735 83219 94856
4th Prize Rs.200/-
0972 1171 1542 1545 1561 3913 5728
6849 7575 9584
5th Prize Rs.100/-
0938 1723 2390 3594 4063 4729 6275
8469 8497 9257
6th Prize Rs.50/-
0185 1588 3265 4764 6558 7473 9223
0250 1633 3355 5258 6561 7489 9245
0353 1725 3484 5445 6645 7490 9277
0395 1815 3528 5469 6649 7625 9523
0552 1847 3561 5493 6656 7692 9524
0663 1961 3672 5524 6834 8114 9583
0733 1975 3701 5736 6919 8205 9635
0786 1979 3837 5939 6980 8290 9646
0811 2554 4148 6193 7007 8335 9938
1119 2644 4364 6254 7040 8383 9992
1174 2779 4389 6318 7138 8701
1215 2809 4417 6470 7172 8952
1233 2839 4649 6476 7306 9041
1290 2880 4703 6490 7374 9068
1454 3228 4721 6539 7406 9122

DAY - LION SERIES Dr No:56
1st Prize Rs.50000/- 647677
2nd Prize Rs.7000/- 58872
3rd Prize Rs.3500/-
14342 25266 36350 36818 47224
58249 69589 71644 82715 93513
4th Prize Rs.200/-
0488 3854 4224 5707 6492 6838 7125
7195 7380 9112
5th Prize Rs.100/-
0041 0306 3714 4092 4121 4135 5789
6294 7128 9607
6th Prize Rs.50/-
0022 1649 2899 4563 5680 7105 8813
0044 1688 3244 4779 5693 7140 8855
0227 1700 3316 4847 5695 7241 9045
0491 1821 3380 4862 5714 7397 9177
0510 2006 3609 5061 5881 7433 9380
0632 2026 3683 5077 5966 7502 9755
0753 2153 4138 5089 6049 7559 9867
0809 2165 4158 5119 6122 7844 9912
0834 2361 4285 5140 6176 8284 9915
0894 2430 4366 5141 6328 8302 9964
1093 2460 4427 5395 6429 8444
1137 2530 4456 5604 6472 8465
1492 2664 4490 5620 6558 8745
1498 2671 4500 5632 6931 8753
1525 2831 4510 5656 6994 8782



నిరసన తెలుపుతున్న హోంగార్డులు తదితరులు

## క్రమబద్ధీకరించాలంటూ హోంగార్డుల శాంతిదీక్ష

### అరెస్ట్‌చేసి దోమలగూడ పిఎస్‌కు తరలింపు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 26, ప్రభాతవార్త:** హోం గార్డులను తక్షణమే క్రమబద్ధీకరించాలని మాజీ హోంగార్డ్స్ అసోసియేషన్ అధ్యక్షులు సకినాల నారాయణ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఇందిరా పార్కు ధర్నాచౌక్‌లో హోంగార్డ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోంగార్డులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలుచేయాలంటూ శాంతి దీక్ష చేపట్టారు. దీక్షకు మద్దతు లేదని పోలీసులు అడ్డుకోవటంతో కొద్దిసేపు ఇరువర్గాల మధ్య వాగ్వివాదం జరిగింది. అనంతరం హోం గార్డులను అరెస్ట్ చేసి దోమలగూడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సకినాల నారాయణ మాట్లాడుతూ తెలంగాణ హోం గార్డులను పర్మినెంట్ చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని, విధుల నుండి అన్యాయంగా తొలగించిన హోం గార్డులను కోర్టు ఆదేశాల మేరకు వెంటనే విధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతి యుతంగా నిరసన తెలపేందుకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవటం అన్యాయమని ఆరోపించారు. కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి వచ్చిన హోంగార్డులు, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## అమెరికాలో ఆకలితో అలమటిస్తున్న తెలంగాణ యువతి

### విదేశాంగమంత్రి జైశంకర్‌కు లేఖ రాసిన తల్లి

### హైదరాబాద్‌కు తీసుకొస్తామని హామీ

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త :** హైదరాబాద్ మౌలాలికి చెందిన సయ్యదా లులు మిన్హాజ్ జైదీ అనే మహిళా విద్యార్థిని ఉన్నత చదువుల కోసం అమెరికాకు వెళ్ళి చికాగో రోడ్లపై ఆకలితో అలమటిస్తోంది. మాస్టర్స్ డిగ్రీ చదివేందుకు తెలంగాణ నుంచి అమెరికా షికాగోకు ఎన్నో ఆశలతో ఆ మహిళా విద్యార్థిని వెళ్లి అష్టకష్టాలు పడుతోన్నది. 2021 ఆగస్టులో అమెరికాకు వెళ్ళిన సయ్యదా లులు మిన్హాజ్‌జైదీ తరుచూ తల్లి సయ్యదా వహాజ్ ఫాతిమాతో ఫోన్లో మాట్లాడుతూ ఉండేది. కానీ రెండు నెలలుగా కూతురి నుంచి ఏలాంట స్పందన లేదు. చదువుల ఒత్తిడితో ఆమె ఫోన్ చేయడం లేదని భావించాం. కానీ రెండు నెలలుగా ఆమె ఫోన్ చేయకపోవడంతో ఆందోళన చెందుతూనే వున్నాము . ఆమె కోసం ప్రయత్నం చేయడం మొదలు పెట్టాం. దీనితో హైదరాబాద్ నుంచి అమెరికాకు వెళ్ళిన కొందరు ఆమెను గుర్తించి తల్లికి తెలియజేశారు. ఆమె వస్తువులు ఎవరో దొంగిలించారని దీనితో ఆమె చికాగో రోడ్లపై ఆకలిలో అలమటిస్తోందని సమాచారం తల్లికి అందించారు. అంతేకాదు లులూ మిన్హాజ్ మానసిక ఒత్తిడికి లోనవుతున్నట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఆమె తల్లి కుమార్తెను భారత్‌కు తీసుకొని రావాలని అభ్యర్థిస్తూ కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్‌కు లేఖ రాశారు. జైశంకర్ వెంటనే స్పందించి ఆ యువతిని భారత దేశంకు తీసుకొస్తామని హామి ఇచ్చారు. ఈ లేఖను భారత రాష్ట్రసమితి నేత ఖలీకర్ రెహమాన్ తన ట్విట్టర్ ఖాతాలో పోస్టుచేశారు. తల్లి వహాజ్ ఫాతిమా కేంద్రమంత్రికి రాసిన లేఖలో నా కూతురు వస్తువులు ఎవరో చోరి చేశారని దీనితో ఆమెకు నాకు రెండు నెలలుగా సంబంధాలు లేకుండా పోయాయని ప్రస్తుతం ఆకలితో అలమటిస్తు మానసిక క్షోభ అనుభవిస్తుందని ఆమెను భారత్‌కు తిరిగి తీసుకొచ్చి ఇవ్వగలరని ఆమె అభ్యర్థిస్తూ విన్నపాలు చేసింది. మాస్టర్ డిగ్రీ కోసం వెళ్లిందని ఆమె పేర్కొన్నారు.

# ప్రజాకర్షణ పథకాల వేదికగా 30న పాలమూరు ప్రజాభేరి

- మహిళా డిక్లరేషన్ ప్రకటించనున్న ప్రియాంకగాంధీ
- అధికసంఖ్యలో మహిళలను తరలించే వ్యూహం

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త :** పాలమూరు ప్రజాభేరిలో అఃల భారత కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి ప్రియాంకగాంధీ ప్రజాకర్షణ పథకాల వాగ్ధానాలు జనంపై కురిపించనున్నారు. అఃల భారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ సమక్షమంలో తెలంగాణ మహిళలను కాంగ్రెస్ విధానాలతో ఆకట్టుకొనేందుకు పాలమూరు ప్రజాభేరి వేదికను సమర్థంగా ఉపయోగించుకొనేందుకు వీలుగా అనేక సంక్షేమ పథకాలకు రూపకల్పన చేశారు. ముఖ్యంగా ఐదు వందలకే వంట గ్యాస్ సిలెండర్ వంటి అంశాలను ప్రియాంకతో వాగ్ధానం చేయించేందుకు కసరత్తును చేస్తున్నారు. ప్రియాంకగాంధీ హాజరయ్యే పాలమూరు ప్రజావేదిక బహిరంగ సభను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకొంది. రైతు డిక్లరేషన్. యూత్ డిక్లరేషన్‌తో పాటు ప్రజాకర్షణ ఎన్నికల హామీలు ఇప్పటికే కాంగ్రెస్ వివిధ వేదికలపై గుప్పిస్తూనే వుంది. కొల్లాపూర్‌లో జరిగే పాలమూరు ప్రజాభేరిలో మహిళా డిక్లరేషన్ ప్రత్యేకాంశంగా ఉంటుంది. కొల్లాపూర్ ప్రియాంక సభలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, కూచుకూళ్ళ దామోదర్‌రెడ్డి, గురునాథ్‌రెడ్డి వంటి కీలక నేతలు అనేకమంది కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. ప్రియాంక గాంధీ ఈ సభలో గతంలో ఏ పార్టీ కూడా మహిళలకు ఇవ్వని హామీలను ప్రకటించే అవకాశం వుందని పార్టీ వర్గాలు బలంగా ఆశిస్తున్నారు. ఖమ్మంలో జరిగిన రాహూల్ గాంధీ బహిరంగసభ తరువాత జులై 30న నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ వేదికగా కాంగ్రెస్ పాలమూరు ప్రజాభేరి జరిగేలా తీసుకెళ్ళాలని కాంగ్రెస్ నాయకత్వం తపనపడుతున్నట్లు ఎఐసిసి సెక్రటరీ సంపత్ కుమార్ మాటల్లో వ్యక్తం అవుతున్నది. ప్రియాంక సభతో కెసిఆర్ పాలన వైఫల్యాలను ఎండగట్టడం, కాంగ్రెస్ గెలిస్తే ఎం చేయబోతుందో ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తున్నది. ముఖ్యంగా మహిళా డిక్లరేషన్ మహిళలను ఆలోచింపచేసేలా ఉంటుందని కాంగ్రెస్ వైపు మహిళల ఓట్లు పడేలా దీనిని రూపొందిచబడుతుందని తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం ఆశగా ఎదురు చూస్తున్నది. అందుకే అవిభక్త మహబూబ్‌నగర్ జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మహిళలను వీలైనంత ఎక్కువగా తలపెట్టింది. మూడులక్షల పై చిలుకు జనం తరలించాలని వ్యూహరచన చేస్తున్నది. పాలమూరు ప్రజాభేరిలో మహిళలు అధిక సంఖ్యలో కనపడేలా సేకరణ చేసి మహిళా డిక్లరేషన్ వారి నుంచే రాష్ట్రవ్యాప్తంగా చర్చ బహిరంగసభకు తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టారు. 14 మంది సీనియర్ నాయకులను బాధ్యులుగా నియమించారు. దీనికి తగ్గట్లు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని డిసిసి అధ్యక్షులు నియోజకవర్గ ఇంచార్జీలు సీనియర నేతలతో సమావేశాన్ని మహబూబ్‌నగర్‌లో నిర్వహించారు. పాలమూరు ప్రజాభేరితో కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నాయకుల వల్ల గత తొమ్మిదేళ్ళుగా పార్టీ సంస్థాగత బలోపేతంకు కృషిచేసిన పాత నాయకులకు భయం మొదలైంది. వనపర్తి జిల్లాలో కొత్తవారు పార్టీలోకి చేరడంతో కొత్త పాత నేతల మధ్య వైరుద్యాలు చోటు చేసుకుంటున్నాయి. పాతవారికే బి ఫాం ఇవ్వాలనే వాదన కూడా మొదలైంది. కొత్త పాత నేతలు కలిసికట్టుగా పనిచేసి ప్రియాంక సభను విజయవంతం చేయాలని తద్వారా కాంగ్రెస్ బలాన్ని చాటాలని ఎఐసిసి నాయకులు రాష్ట్రనాయకత్వంకు జిల్లా, అసెంబ్లీస్థాయి నాయకత్వంకు పదే పదే సూచిస్తున్నది. అవిభక్త పాలమూరు జిల్లాలో 14 నియోజకవర్గాలలో ఇప్పటికే ప్రతి నియోజకవర్గంకు ఒక్కరు కంటే ఎక్కువ మంది ఆశావాహులు కలిగి ఉంది. కొత్తవారి రాకతో ఆశావాహుల సంఖ్య మూడు నుంచి నాలుగు వరకు చేరుకుంటున్నది. ఎన్నికలలో పార్టీ టికెట్టు దక్కుతుందన్న ఆశతో పార్టీకి గత తొమ్మిదేళ్ళుగా సేవలు చేసినవారు వెనకుబేంచికి పరిమితమయ్యే పరిస్థితి ఏర్పడుతుందేమోనని చాలా మందిలో భయం నెలకొంది. పాతవాళ్ళకు టికెట్లు కేటాయించాలనే నినాదాం బయటకు తీశారు. ఈ నేపథ్యంలో వైరుద్యాలను పక్కనబెట్టి ప్రియాంక సభను విజయవంతం చేసేందుకు నాయకత్వం తీవ్ర కసరత్తు చేస్తున్నది.

### పాలమూరు ప్రజాభేరికి భారీగా తరలిరండి: మల్లు రవి

**హైదరాబాద్, జులై 26 ప్రభాతవార్త :** కొల్లాపూర్ ఈనెల 30న నిర్వహించే పాలమూరు ప్రజాభేరికి భారీగా ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి పిలుపునిచ్చారు. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ మహిళా డిక్లరేషన్ చేయనున్నారని ఆయన తెలిపారు. యువకులు, కార్మికులు, కర్షకులు రావాలని ఆయన కోరారు. 14 నియోజకవర్గాలలో పాలమూరు ప్రజాభేరి సభ సన్నాహక సమావేశాలు జరుపుతున్నామని ఆయన తెలిపారు.

# నర్సంపేట డివిజన్‌లో కుండపోత వర్షం


- నిండుకుండలా జలాశయాలు
- దిగ్బంధంలో పలు రహదారులు

**నర్సంపేట, జులై 26, ప్రభాతవార్త:** గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్‌లో చెరువులు మత్తళ్లు పడి వాగులు వంకలు ఉంపొంగుతున్నాయి. ఆయా గ్రామాల మధ్య లో లెవల్ కాజ్వేలకు వరద ప్రవాహం పెరగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. నర్సంపేట మండలంలో పెద్దచెరువు అయిన మాదన్నపేట చెరువు మత్తడి అధికంగా పోస్తుండటంతో నర్సం పేట సమీపంలో వట్టెవాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. ఈ ప్రవాహం నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారి చెన్నా రావుపేట, సమీపంలో ఉన్న లో లెవల్ కాజ్వే పై నుంచి అధిక ప్రవాహం పోవడం తో ఈ ప్రధాన రహదారిగుండా రాక పోకలు నిలిచిపోయాయి. మండలంలోని గురిజాల గ్రామ సమీపంలో సైతం లోలెవల్ కాజ్వేపై వరద ప్రవాహం ఉధృతంగా వెళుతుండటంతో గురిజాల గుంటూరుపల్లి, గ్రామాల మధ్య రెండు లోలెవల్ కాజ్వేల మధ్య ఉన్న రహదారి వరద కోతకు గురైందని తక్షణమే స్థానిక ఎమ్మెల్యే అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని గుంటూరుపల్లి గ్రామ సర్పంచ్ కర్నాటి పర్వతమ్మ కోరారు. ఇదిలా ఉండగా నర్సంపేట, మాదన్నపేట గ్రామాల మధ్య లోలెవల్ కాజ్వేపై ఉధృతి పెరగడంతో ఈ రహదారి గుండా రాకపోకలు నిలిచిపోయాయి. స్థానిక సిఐ పులి రమేష్‌గౌడ్ వరద ప్రవాహాన్ని పరిశీలించి రాకపోకలు నిలిపివేశారు. దీంతో మాదన్నపేట, చంద్రయ్యపల్లి గ్రామాలకు వెళ్లాల్సిన వారు నర్సంపేట నుండి మహేశ్వరం పర్శు నాయక్‌తండాల మీదుగా వెళుతున్నారు. వర్ష బీభత్సం వల్ల ఆయా గ్రామాల్లో పాత ఇండ్లు కృంగి పోతున్నాయి. డివిజన్‌లోనే పెద్ద సరస్సుగా భావిస్తున్న సరస్సుకు 24 ఫీట్లు నీటిని చేరుకుంది. ఏ గ్రామంలో చూసిన చెరువులు, కుంటలు, వాగులు జల ప్రవాహంతో కళ కళలాడుతున్నాయి. మరో మూడు రోజులు భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.



భారీగా పోస్తున్న మత్తడి

## స్వామినాథన్ ఫౌండేషన్‌ను సందర్శించిన మంత్రి నిరంజన్‌రెడ్డి



**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** చెన్నైలోని స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను వ్యవసాయ మంతి ఎస్ నిరంజన్‌రెడ్డి నేతృత్వంలోని బృందం సందర్శించింది. మంత్రి కార్యాలయం నబుధవారం వాటి వివరాలను వెల్లడించింది. ఈ సందర్భంగా హరిత విప్లవ పితామహుడు ప్రొఫెసర్ ఎంఎస్ స్వామినాథన్‌ను కలిసింది. తెలంగాణలో 9 ఏళ్లలో వ్యవసాయ రంగంలో ప్రభుత్వం సాధించిన విజయాలను గూర్చి మంత్రి వివరించారు. రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్, సాగు నీరు, పంటల కొనుగోళ్లు, ప్రత్యమ్నాయ పంటలు, రైతు వేదికలు తదితర వాటిని గూర్చి స్వామినాథన్ దృష్టికి తీసుకెళ్లారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) డివిజన్, గజ్వేల్, సిద్దిపేట జిల్లా నిట్ నం. EE/R&B/GAJWEL/SDPTDIST/01/2023-24 తేది: 25.07.2023 ప్రకారం సిద్దిపేట జిల్లాలో గజ్వేల్ (R&B) డివిజన్‌లో ఒక పని కొరకు టెండర్లు కోరబడుతున్నవి (2వ పిలుపు) టెండరుదారులు టెండర్ షెడ్యూల్స్, 27.07.2023 నుండి tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్లకు చివరి తేదీ: 04.08.2023 సా. 4.00గం. వరకు.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B).
DIPR.No. 1113-DP/CL/Advt/1/2023-24
తేదీ: 26.07.2023

మీకు దూరదర్శన్ ఇచ్చే కానుక
అద్భుత క్రికెట్ మహోత్సవం




ODI సీరీస్ 27వ జులై 2023న ప్రారంభం
T-20 సీరీస్ 3వ ఆగస్టు 2023న ప్రారంభం

| ఛానల్ పేరు | ఛానల్ నంబర్ DD Free Dish | airtel Xstream | TATA PLAY |
|---|---|---|---|
| DD నేషనల్ | SD 2 HD 113 | 148 | 114 |
| SPORTS DD స్పోర్ట్స్ | 79 | 298 | 453 |
| DD పోథిగై | 21 | 820 | 1578 |
| DD చందనా | 86 | 995 | 1672 |
| DD సప్తగిరి | 88 | 947 | 1481 |
| DD యాదగిరి | 75 | 946 | 1482 |
| DD బంగ్లా | 93 | 739 | 1379 |

సంస్కృతి మంత్రాలయ भारत सरकार
వారసత్వ విలువలచే స్ఫూర్తి పొందిన సాంస్కృతిక ఆత్మగౌరవం
మేరా గావ్ మేరీ ధరోహర్ పోర్టల్
డిజిటల్ మాధ్యమం ద్వారా భారతీయ గ్రామాల వారసత్వానికి సంబంధించిన కథనాలను ముందుకు తీసుకురావడానికి చొరవ
ఒకే సింగిల్ పోర్టల్ ద్వారా 6 లక్షల పైగా గ్రామాలతో అనుసంధానం
గ్రామాల యొక్క సంపన్న సంస్కృతి మరియు తెలియని చరిత్ర మరియు విశిష్టతను పదిలపరిచే దిశలో ప్రాముఖ్యత గల ముందడుగు
పోర్టల్‌లో ఇప్పటికే 3 లక్షల గ్రామాలకు పైగా చేరాయి
mgmd.gov.in పోర్టల్‌లో చేరండి
మరియు అందరితో భారతీయ గ్రామాల యొక్క వారసత్వం మరియు చరిత్ర సంబంధిత కథనాలను పంచుకోండి



CBC 09101/13/0009/2324

"మనం ఎక్కడకు చేరుకొన్నాసరే మనం పెద్ద నగరాలలో స్థిరపడినా లేదా ప్రపంచంలో ఏ మూల ఉన్నా, మనం ఒక గ్రామంలో నివసించినట్లయితే అప్పుడు మన గ్రామం మనల్ని విడిచిపెట్టదు. అవి మన నగరాలలో నడుస్తాయి. అవి ఎల్లప్పుడూ మన ఆలోచనలలో ఉంటాయి. గ్రామాలు మన ఆత్మలలో నివసిస్తాయి కాబట్టి దేశ ఆత్మ గ్రామాలలో నివసిస్తుందని అంటున్నాం"
గౌ॥ నరేంద్ర మోదీ
భారత ప్రధాని



mgmd.gov.in పోర్టల్
భారత ప్రభుత్వ హోం మరియు సహకార మంత్రివర్యులు గౌ॥ శ్రీ అమిత్ షా ఆవిష్కరిస్తారు
27 జులై 2023 | సా॥5.30 గం॥
కుతుబ్ మీనార్, న్యూ ఢిల్లీ

వార్త

మాటకేగాని మౌనానికి సాక్షులుండరు.

- ఆల్డస్ హక్స్‌లీ

# కాలుష్యకాసారంలో నగరాలు!

ఊదుర్గొట్టంవాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టం వాడు చల్లార్పుతున్నట్లు ఉంది కాలుష్యం విషయంలో పాలకులు, కొందరు పారిశ్రామికవేత్తలు వ్యవహరిస్తున్న తీరు. కాలకూట విషంగా మారుతున్న కాలుష్య విషవలయం నుంచి ప్రజలను కాపాడేందుకు పాలకులు చట్టాలపై చట్టాలు చేస్తున్నా,ఎందరిపై చర్యలు తీసుకుంటున్నా కాలుష్యకాటుకు బలయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించే విషయం. ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు ఇంకా జాప్యం, నిర్లక్ష్యం చేస్తే కాలుష్యకాటుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది బలికాకతప్పదని పర్యావరణశాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. జీవించే హక్కు కల్పించాల్సిందిగా కోరుతూ ఎందరో ఈ కాలుష్యకాసారంలో చిక్కుకున్న నిర్భాగ్యుల వేదన అరణ్య రోదనగా మిగిలిపోతున్నది. కాలుష్యనియంత్రణ మండలిని ఏర్పాటు చేశారు. అనేక చట్టాలు తెచ్చారు. చర్యలు తీసుకుంటున్నారు. అయినా ఇవేవీ కాలుష్యం నుండి ప్రజలను కాపాడలేకపోతున్నాయి. ముఖ్యంగా నగరాల్లో కాలుష్యం అంతకంతకు పెరిగి ఇప్పుడు నగరాల పరిసర ప్రాంతాలకు కూడా విస్తరిస్తున్నది. ప్రపంచ జనాభాలో ప్రస్తుతం సగం జనాభా నగరాల్లోనే నివసిస్తున్నది. మరో మూడు దశాబ్దాల నాటికి నగరాల జనాభా అదనంగా మూడువందల కోట్లకుపెరుగుతుందని అధికారులఅంచనా. భూభాగంపై నగరాల వైశాల్యం రెండు శాతానికి మించకపోయినా కాలుష్యంలో మాత్రం అది ప్రపంచ జనాభా ఆరోగ్యంపై తీవ్రప్రభావం చూపించే స్థాయిలో విస్తరిస్తున్నది. ప్రపంచ వ్యాప్తంగా స్థూల దేశీయోత్పత్తిలో అరవై శాతం ఆరువందల పట్టణాల్లో కేంద్రీకృతమై ఉన్నదంటే నగరాల ప్రాధాన్యత ఎంతగా ఉందో చెప్పనవసరం లేదు. వ్యవసాయరంగంలో ఏర్పడిన సంక్షోభం, గ్రామీణ ప్రాంతాలను అతలాకుతలం చేయడంతో వలసలు పెరిగిపోయాయి. అందుకే గ్రామీణ జనాభా తగ్గుతుంటే మరొకపక్క పట్టణాలు, నగరాల జనాభా యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. భారతదేశంలో అయితే పట్టణీకరణ అందుకోలేనంతగా విస్తరిస్తున్నది. 2001లో పట్టణ ప్రాంతాల్లో జనాభా దాదాపు 29 కోట్లు ఉండగా ఇప్పుడది నలభైఐదు కోట్లకుపైగా పెరిగిపోయింది. అయితే ఈ వలసలు ఆపేందుకు ఎన్నో పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్నా అవి ఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వడం లేదు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పట్టణ ప్రాంతాల్లో కాలుష్య నివారణకు చేపడుతున్న పథకాలు కూడా ఆశించిన ప్రయోజనాలను చేకూర్చలేకపోతున్నాయి. 2005లో ప్రారంభించిన జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయపట్టణ నవీకరణ పథకం (జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎమ్) కింద పట్టణ ప్రాంతాలకు మరికొన్ని సౌకర్యాలు కల్పించి మెరుగైన జీవనంకల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పెరుగుతున్న అవసరాలు, జనాభాకు అనుగుణంగా అవి అందుకోలేకపోతున్నాయి. భారత్‌లో ఆరు మెట్రో నగరాల్లో ఢిల్లీ, చెన్నై,కోల్‌కతా, హైదరాబాద్, బెంగళూర్ తదితర నగరాల్లో ఒక ప్రైవేట్‌సంస్థ సర్వే నిర్వహించింది. పర్యావరణం గాలినాణ్యత, నీటినాణ్యత, అటవీ విస్తీర్ణం, పచ్చదనం, వాతావరణ మార్పులు, చెత్తనిర్వహణ ప్రాతిపదికగా ఈసర్వే నిర్వహించారు. విస్తరణ, తదితర అంశాల్లో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండా చేపట్టడం వల్ల తీవ్రమైన దుష్ప్రభావం చూపుతున్నది. ముఖ్యంగానగరాల్లో ఎక్కడికక్కడ ఒక పథకం, ప్రణాళిక లేకుండా కాలనీలు విస్తరించడంతోపాటు మురికివాడలు కూడా పెరిగిపోతున్నాయి. ఫలితంగా నగరాల్లో నీటి కాలుష్యంతో పాటు వాయుకాలుష్యం వల్ల పౌరుల ఊపిరితిత్తులకు తూట్లు పొడుస్తున్నదని ఆనివేదికలో వెల్లడైంది. చెన్నై, కోల్‌కోతా, ముంబాయిలలో వాహనకాలుష్యం తీవ్రంగాఉంది. తర్వాత స్థానం పారిశ్రామిక కాలుష్యానిది. బెంగళూరులో పరిస్థితి మరోరకంగా ఉంది. అక్కడ వాయుకాలుష్యం తీవ్రస్థాయికి చేరినట్లు ఒక సర్వేలో బయట పడింది. ఇక వాహనాలు, నీటికాలుష్యంలో హైదరాబాద్ అగ్రస్థానంలోఉంది. నిర్మాణ రంగం వల్ల పీల్చే గాలిలో అధికశాతం దుమ్ముధూళి చేరుతుండడంతో ప్రజారోగ్యం రానురాను ప్రశ్నార్థకంగా మారుతున్నది. హైదరాబాద్ నగరంలో వాయుకాలుష్యానికి నీటికాలుష్యం తోడుకావడంతో పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. నగరశివారులో పరిశ్రమల నుండి గాలిలో వదులుతున్న కాలుష్యానికి అడ్డూఅదుపు లేకుండాపోవడం దురదృష్టకరం. ముఖ్యంగా విషపూరితమైన రసాయనిక కలుషిత జలాలుశుద్ధి చేయకుండా మూసీలో కలుపుతున్న పరిశ్రమలపై చర్యలు అంతంతమాత్రంగానే ఉండడంతో మూసీపరివాహక ప్రాంతమంతా కాలుష్యకాసారంలో కొట్టుమిట్టాడుతున్నది. వాస్తవానికి ఈ సమస్య ఇప్పుడు కొత్తగా పుట్టుకొచ్చింది కాకపోయినా ప్రభుత్వ విధానాలు, కొందరు అధికారుల అవినీతి, అసమర్థత అంతులేని నిర్లక్ష్యం కారణంగా సమస్య రోజురోజుకు పెరిగిపోతున్నది. ఒక్క మూసీయే కాదు ఎన్నో చెరువులు కాలుష్యకాసారాలుగా మారిపోయాయి. ఇంకా మారుతూనేఉన్నాయి. ఇక హైదరాబాద్‌లోనే కాదు అటు విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు తదితర ఆంధ్రప్రదేశ్‌లోని అనేక పట్టణాలతో పాటు తెలంగాణలోని వరంగల్, కరీంనగర్ లాంటి పట్టణాల పరిస్థితి కూడాఇందుకు భిన్నంగా లేదు. ముఖ్యంగా నీటికాలుష్యంతో మనిషి మనుగడే ప్రశ్నార్థకంగా మారుతున్నది. భారతదేశంలో వాతావరణంలో ధూళికణాలు ఉండాల్సినస్థాయి కన్నా ఐదురెట్లు అధికంగా ఉండడంతో శ్వాస సమస్యనుంచి కేన్సర్ దాకా అనేక రోగాలబారినపడుతున్నారని డాక్టర్లు చెబుతున్నారు. ప్రజలు తమ జీవితాలను తీర్చిదిద్దే పరిణామాలు, ప్రక్రియల్లో అర్థవంతంగా పాలు పంచుకోకపోతే జాతీయ మానవాళి అభివృద్ధి పథంలో పయనం ఆశించిన మేరకు సుస్థిరంగా సాగదని ఐక్యరాజ్య సమితి మానవాభివృద్ధికార్యక్రమంలో వెల్లడించిన అభిప్రాయాన్ని పాలకులు మనసుపెట్టి ఆలోచించాల్సిన తరుణమిది.

మనిషిలో అంతర్గత పోరాటం ఆరంభమైనదంటే ఆ మనిషి ఎంతో కొంత విలువైనవాడే.



రాబర్ట్ బ్రౌనింగ్

మానవ మేధ స్వేచ్ఛగా ఉన్నప్పుడే సమాజ సంక్షేమానికి నిజమైన భద్రత లభిస్తుంది.



లాస్కి

## ప్రజావాక్కు



### అనుమతిలేని డయాగ్నోస్టిక్ సెంటర్లు

శ్రీకాకుళంలో నాణ్యతప్రమాణాలను గాలికొదిలేసి అనేక డయాగ్నోస్టిక్ సెంటర్ ఇబ్బడిముబ్బడిగా వెలుస్తున్నాయి. కనీస నిబంధనలు, పూర్తిస్థాయి అనుమతి పత్రాలు, అర్హతా ప్రమాణాలు పాటించకుండానే చాలామంది ల్యాబ్‌లు నిర్వహిస్తూ రోగులను పీల్చిపిప్పి చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. స్కానింగ్ సెంటర్లు, మెడికల్ ల్యాబ్‌ల్లో స్కానింగ్, రక్త ఇతర పరీక్షలకు ప్రభుత్వం నిర్దేశించిన రేట్లు ఎక్కడా అమలు చేయడం లేదు. కొన్ని యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా రేట్లు వసూలు చేస్తుండడంతోపాటు ఏ పరీక్షకు ఎంతధర చెల్లించాలో కనీసం బోర్డునూ కూడా ప్రదర్శించడం లేదు. ఇక డయాగ్నోస్టిక్ సెంటర్లు గ్రామప్రాంతాలలో కొందరు నకిలీలు లాబ్ టెక్నీషియన్లు చెలామణి అవుతూ అమాయక పేద ప్రజలను మోసం చేస్తున్నారు. ఇక్కడి నుండి పెద్ద సంఖ్యలో మహిళలు పక్కనే ఉన్న ఒడిశా రాష్ట్రానికి వెళ్లి గర్భస్థ పిండం తని ఖీలు చేయించుకుంటూ ఆడపిల్ల అని తెలిస్తే అబార్షన్లు చేయించుకుంటున్నారన్న వార్తలు మీడియాలో హల్చల్ చేస్తున్నాయి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### రైతుకు దళారీ పోటు

రైతుపొలంలో విత్తు వేసినప్పటి నుంచి పంట చేతికి వచ్చే వరకు ఆరుగాలం కష్టపడి తీరా పంట చేతికి వచ్చే సరికి దళారుల బెడద ఎక్కువ అవుతోంది. రైతు పంటను అమ్మడానికి వెళ్తే దళారులు అంతా కుమ్మకై పంటకు ధర లేకుండా చేస్తున్నారు. దీనితో రైతులు తీవ్రంగానష్టపోతున్నారు. రైతు కుటుంబంలో ఉన్న అందరూ పంటమీద ఆధారపడి కష్టపడి పనిచేస్తే రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా రావడం లేదు. కానీ దళారీలు మాత్రం రైతు పంటను తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక లాభాలు గడిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే దళారీ వ్యవస్థను రద్దు చేయాలి. రైతులను ఆదుకోవాలి.

-జాకీర్ మురవని, కర్నూల్

### ఎందుకీ బలప్రదర్శన

మా నాయకుడు మోడీ సింహం లాంటి వారని, చాలా బలమైనవారని ప్రతిపక్షాల వారేమోలేళ్లు, దుప్పిలు, గుర్రాలు, జీబ్రాలు, కుక్కల వంటి వారని వీరంతా ఏకమైనా మోడీని ఏమీ చేయలేరని, నరేంద్రమోడీ సింహం లా సింగిల్ లాగానే పోరాడి వారిని ఓడిస్తారని బీరాలు పలికిన వారు ఇప్పుడు 38 చిన్న చితక పార్టీల మద్దతు ఎందుకు తీసుకుంటున్నారు? వారితో కలిసి ఈభారీ బలప్రదర్శన .

-మిథునం, హైదరాబాద్

### చారిత్రక కట్టడాలను కాపాడుకుందాం

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో మన పూర్వీకులు నిర్మించిన అపురూప, చారిత్రక కట్టడాలు శిథిలావస్థకు చేరువలో ఉన్నాయి. అనేక కోటలు,బురుజుల కాలగమనంలో కలిసిపోతున్నాయి. కరీంనగర్‌లోని ఎలాగంధుల ఖిల్లా, వరంగల్‌లో రాతి స్థంభాలు, రామప్పవేయి స్థంభాల గుడి ఇలా ఎన్నో అపురూప శిల్పకళాసంపద భవిష్యత్‌లో కనుమరుగు అవుతుందని భావన కలుగుతుంది. బహుజనుల రాజ్యాధికారం కోసం ఉద్యమించిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న నిర్మించిన చారిత్రక కట్టడాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఈ కట్టడాన్ని ప్రభుత్వం, పురావస్తు శాఖ పునర్నిర్మించాలని అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చారిత్రాత్మక, సుందరమైన కట్టడాలను కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఎంతగానో ఉన్నది. తక్షణమే శిథిలా వస్థకు చేరుకున్న పురాతన కట్టడాలను గుర్తించి దానిని మరమ్మతు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### రేషనలైజేషన్ పేరుతో భారీ కోత

రాష్ట్ర ప్రభుత్వం 80వేల ఉద్యోగాలను భర్తీచేస్తామని గత సంవత్సరం అసెంబ్లీలో మార్చి9 ప్రకటించారు. సియం స్వయంగా లెక్కలు చూపెట్టి విభాగాల వారీగా ఖాళీలు వెల్లడించారు. ఈ ఖాళీలు వెంటనే ఆర్థికశాఖ అనుమతి ఇచ్చి నోటిఫికేషన్లు జారీ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. 80వేల ఉద్యోగాల్లో 13,500 ఖాళీలుపాఠశాల విద్యాశాఖ పరిధిలో ఉన్నాయని చూపించారు. టీచింగ్ నాన్ టీచింగ్ మోడల్ స్కూల్ పరిధిలో ఈ ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. వీటిలో 9400 పోస్టులు, యస్జిటి స్కూల్ అసిస్టెంట్, పిఈటీ, పండిట్ పోస్టులు ఉన్నాయని ఆర్థికశాఖ అనుమతి కోసం ఫైల్‌పంపినారు. ఉమ్మడి రాష్ట్రంలో నాలుగుసార్లు, తెలంగాణలో మూడుసార్లు టెట్ పరీక్షలు నిర్వహించగా నాలుగు లక్షలమంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. టీచర్ పోస్టులకు ఆర్థికశాఖ అనుమతి ఇవ్వకుండా కాలయాపన చేస్తూ నోటిఫికేషన్ జారీ చేయలేదు.

-రావుల రామ్మోహన్ రెడ్డి, వరంగల్‌జిల్లా

### కఠినమైన చట్టాలు అవసరం

దేశంలో ఏదైనా పెద్ద అత్యాచారం జరగగానే ఒక కొత్త చట్టం తీసుకురావడం అలవాటుగా మారింది. చట్టాలు దేశంలోని హంతకులలో ఎలాంటిభయాన్ని తీసుకురాలేకపోతున్నాయి. మణిపూర్ ఘటన ఎంతటి అమానుష్యమో అందరికి తెలుసు. ఈ క్రమంలో దేశానికి కఠినమైన చట్టాలు తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉంది.

-ముక్కపల్లి సాగర్, సిద్దిపేట జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పోలవరం ప్రాజెక్టు ప్రశ్నార్థకమేనా?

**పార్లమెంటు ఆమోదించిన చట్టానికి కేంద్ర మంత్రివర్గం సవరణ చేసే అధికారంలేదని విభజన చట్టం మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రమే నిధులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగే పరిస్థితి లేదు. ఇద్దరూ కలిసి అడ్డదిడ్డమైన అంగీకారానికి వచ్చి దానికి 'తొలిదశ' అని నామకరణం చేసి మొత్తం ప్రాజెక్టును గోదావరిలో ముంచేస్తున్నారు.మరీ కొసమెరుపు ఏ మంటే తొలిదశ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 17,144 కోట్లు అవసరమని కోరితే వరదలకు దెబ్బతిన్న పనుల మరమ్మతులకు రెండువేల కోట్ల రూపాయల కలుపుకొని 12,911 కోట్లుమాత్రమే ఇచ్చేందుకు కేంద్రం సంసిద్ధత వ్యక్తం చేసింది.**

వి.శంకరయ్య

యావత్తు అవశేష ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు గురించి కొన్ని ప్రాంతాల్లో సరైన అవగాహన లేకపోవడం విచారకరమే. ముందు తరాల వారికి అటు ఉత్తరాంధ్ర ఇటు రాయలసీమ జిల్లాలకు గోదావరి నీళ్ల దప్పిక తీర్చే అవకాశం ఉంది. దేశంలో గల పెద్ద నదుల్లో గోదావరి రెండు, మూడు స్థానాలు ఆక్రమిస్తుంది. ఇలాంటి జీవనాడిపై నిర్మింపబడుతున్న పోలవరం ప్రాజెక్టుకు గ్రహణం పడుతుంటే రాజకీయపార్టీలే కాకుండా మేధావులు, కవులు కళాకారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడమే నేటి విషాదం. తమిళనాడులో కేవలం నాలుగైదు జిల్లాలకే పరిమితమయ్యే కావేరీ నదీ జలాల అంశంలో అందరూ ఏకకంఠంతో డిమాండ్ చేశారు. తుదకు శాంతిభద్రతల సమస్య ఉత్పన్నం కాగా నీటి కేటాయింపులు తన పరిధి కాకున్నా సుప్రీంకోర్టు జోక్యం చేసుకొన్నది. కాని ఈ పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌లో కన్పించడం లేదు. రాజ్యసభలో గతవారం కేంద్ర జలవనరుల శాఖ మంత్రి షెకావత్ సహాయమంత్రి బిశ్వేశ్వర్ సభ్యుల ప్రశ్నలకిచ్చిన సమాధానాలు పరిశీలిస్తే ప్రత్యేకహోదా దుమ్ములో కలసినట్లే పోలవరం ప్రాజెక్టు గోదావరి వరదలకు కొట్టుకుపోతున్నట్లు భావించాలి. ప్రాజెక్టు ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేమని కేంద్ర మంత్రులు ఇచ్చిన సమాధానం ఆంధ్రప్రదేశ్‌కు శరాఘాతమే! పోలవరం ప్రాజెక్టుకు అన్ని వైపుల నుండి సమస్యలు చుట్టుముడుతున్నాయి. నిర్వాసితుల సమస్య క్లిష్టమైనది. ఇప్పటికి జరిగిన హెడ్‌వర్క్స్ పనుల్లో లొసుగులు సరిదిద్దడం సాంకేతికంగా మరీ ఇబ్బందిగా ఉంది. పోలవరం ప్రాజెక్టుకు కీలకమైనవి రెండే. ఒకటి స్పిల్‌వే కాగా రెండవది డయాఫ్రమ్ వాల్. వరదలకు దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ గురించి ఇంకా ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. దీనికితోడు కేంద్రం నిధులు కొసరి కొసరి ఇస్తోంది. రెండవ డిపిఆర్ ఇంతవరకు అధికారయుతంగా ఆమోదించలేదు. పైగా ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణలకు చెంది కోర్టు కేసులున్నాయి. ఈ ఏడు గోదావరికి వరద పోటెత్తుతున్న తీరు పరిశీలించితే నిర్వాసితుల ఘోష భాషకు అందకపోవచ్చు. 2020-21 సంవత్సరాల్లో వచ్చిన వరదలతోనే ప్రాజెక్టు నిర్మాణం కుంటుపడిందని కేంద్ర మంత్రి చెప్పారు. ఈ అనుభవం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నట్లు లేదు. తొలిదశ అని పేరు పెట్టి కాలయాపన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇంకా 5449 కుటుంబాలను తరలించి పునరావాసం కల్పించవలసి ఉంది. పునరావాస కార్యక్రమాలను బట్టి ప్రాజెక్టు హెడ్‌వర్క్స్ జరగాలి. పునరావాసం ఆలస్యమయ్యే కొద్దీ హెడ్‌వర్క్స్ ఆలస్యమవడమే కాకుండా నిర్మాణ వ్యయం పెరిగి తడిసి మోపెడవుతుంది. మున్ముందు వచ్చే వరదలకు నిర్వాసితుల పరిస్థితి అనూహ్యం. ఇది ఒక లెక్క మాత్రమే. దురదృష్టం కొద్దీ వరద మరింతగా వెల్లువెత్తితే పూర్తి రిజర్వాయర్ కాంటూరు 45.72 మీటర్లకు మించి ముంపు ఉండవచ్చు. ఎంతగా సహాయ చర్యలు చేపట్టినా గోదావరి వరద తీరు ఎవరి చేతుల్లోనూ ఉండక పోగా ప్రభుత్వ యంత్రాంగంలో ఉండే రెడ్ టేపిజంతో వాటిల్లే నష్టం అపారంగా ఉండవచ్చు. సహజంగా ఏ సాగునీటి పథకం చేపట్టినా తద్వారా సర్వం కోల్పోయే మొదటి లబ్ధిదారులు నిర్వాసితులే. కానీ పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఈ సహజ న్యాయ సూత్రం నిస్సిగ్గుగా ఉల్లంఘించబడింది. ఎవరు మాట్లాడినా హెడ్‌వర్క్స్ నిర్మాణ పురోగతి గురించి శాతాల్లో చెబుతుంటారు. కాని నిర్వాసితులు గురించి మాట్లాడరు. ఇక హెడ్‌వర్క్స్ నిర్మాణ పురోగతి అంతంత మాత్రంగానే ఉంది. ఇప్పటికే నిర్మింపబడిన వివిధ విభాగాల్లో బయటపడిన లొసుగులను ఎలా సరిదిద్దాలో అని పరిశీలించి వెళ్లిన నిపుణులు సూచనలు ఇప్పటికీ ఇవ్వలేదు. స్పిల్‌వేకు దన్నుగా ఉండే గైడ్ బండ్ కుంగిపోయింది. ఎగువ కాఫర్ డ్యాం




నుండి సాధారణ పరిమితులకు మించి సిపేజీ రావడానికి తోడు దిగువ కాఫర్ డ్యాం నుండి వరద ఎగదన్ని హెడ్‌వర్క్స్ నిర్మాణ ప్రాంతమంతా జలమయమైంది. ప్రస్తుతం అనూహ్యమైన వరదలు వస్తే హెడ్‌వర్క్స్ ప్రాంతంలో పనులు చేయడం కుదరదు. కొత్త నిర్మాణాలు అటుంచి దెబ్బతిన్న డయాఫ్రమ్‌వాల్ పరిస్థితి అగమ్యగోచరమై ఈ ఏడు గడిచిపోతుంది. 2023 సంవత్సరం పూర్తిగా మల్లగుల్లాలతోనే ముగుస్తుంది. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లు 2024 జూన్‌కు ప్రాజెక్టు తొలి దశ కూడా నిర్మాణ సాధ్యంకాదు. అందుకే రాజ్యసభలో కేంద్ర సహాయ మంత్రి ప్రాజెక్టు ఎప్పటిలోగా పూర్తి అవుతుందో చెప్పలేమనిచేతులెత్తేశారు. పోలవరం ప్రాజెక్టుకు ఈ గతి పట్టడానికి రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత ఎంత ఉందో కేంద్ర ప్రభుత్వ వైఖరి అంతకన్నా రెట్టింపుగా ఉంది. దేశంలో నిర్మింపబడే జాతీయ ప్రాజెక్టులకు కేంద్రం 90శాతం నిధులు ఇవ్వగా ఆయా రాష్ట్రాలు పది శాతం నిధులు సమకూర్చవలసి ఉంది. కానీ పోలవరం ప్రాజెక్టు రాష్ట్ర విభజన చట్టం మేరకు నిర్మాణం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వమే పూర్తిగా నిధులు ఇవ్వాలి. అటవీ పర్యావరణ అనుమతులు కేంద్రమే తీసుకురావడమే కాకుండా నిర్వాసితులకు నష్టపరిహారం, పునరావాసం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం భరించాలి. పైగా ఫలానా సంవత్సరం షెడ్యూల్ రేట్ల ప్రకారం అని కూడా విభజన చట్టంలో లేదు. కానీ కేంద్ర ప్రభుత్వ మంత్రివర్గం ఆమోదించినదని ముద్రవేసి 2013-14 నాటి షెడ్యూల్ రేట్లకే నిధులు ఇస్తామని మొండికేస్తోంది. అదైనా తెగేసి చెప్పదు. అందులోనూ సాగునీటి వ్యయం మాత్రమే భరిస్తానని షరతు పెడుతోంది. పార్లమెంటు ఆమోదించిన చట్టానికి కేంద్ర మంత్రివర్గం సవరణ చేసే అధికారం లేదని విభజన చట్టం మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రమే నిధులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగే పరిస్థితి లేదు. ఇద్దరూ కలిసి అడ్డదిడ్డమైన అంగీకారానికి వచ్చి దానికి 'తొలిదశ' అని నామకరణం చేసి మొత్తం ప్రాజెక్టును గోదావరిలో ముంచేస్తున్నారు. మరీ కొసమెరుపు ఏ మంటే తొలిదశ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 17,144 కోట్లు అవసరమని కోరితే వరదలకు దెబ్బతిన్న పనుల మరమ్మతులకు రెండువేల కోట్ల రూపాయల కలుపుకొని 12,911 కోట్లు మాత్రమే ఇచ్చేందుకు కేంద్రం సంసిద్ధత వ్యక్తం చేసింది. వాస్తవం ఇదైతే కేంద్ర మంత్రులు తరచూ వచ్చిపోయే నిపుణులు మొదలు కొని రాష్ట్ర నేతల వరకు ఈ దుస్థితికి రాష్ట్ర ప్రభుత్వాన్ని బోనులో నిలబెడుతుంటే నిధులు సమకూర్చకపోవడం, అడిగిన నిధులు కొసరి కొసరి ఇవ్వడం కేంద్ర ప్రభుత్వ విధానాన్ని ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు చెప్పలేని స్థితిలో ఉన్నారు. ఈ కారణంగానే ఎప్పటికప్పుడు కేంద్రం వేలెత్తి చూపుతుంటే రాష్ట్ర ప్రభుత్వం అచేతనంగా ఉంటోంది. రాజ్యసభలో మంత్రులు చెప్పిన దాన్ని బట్టి చూస్తే ప్రాజెక్టుకు కీలకమైన రెండవ డిపిఆర్ ఆమోదం గురించి రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లు లేదు. ఇది ప్రాజెక్టు ఉనికినే ప్రశ్నార్థకం చేస్తోంది. కేవలం తొలి దశ 41.15 మీటర్ల వరకు పూర్తి చేయడానికి మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం నిధులు కోరినట్లు వెల్లడించారు. అదే జరిగితే ప్రాజెక్టులో 92 టియంసిలు మాత్రమే నిల్వ చేయగలరు. ప్రాజెక్టు పూర్తి నిల్వ సామర్థ్యం 194.60 టియంసిలు. అంటే లైవ్ కెపాసిటీ 75.20 టియంసిలు గురించి మరచిపోవాల్సి ఉంటుంది. యండిడియల్ లెవల్ 41.15 మీటర్లు కాబట్టి ఆ లెవల్‌లో కుడి, ఎడమ కాలువలకు గ్రావిటీ ద్వారా నీరు తరలించలేరు. కుడి కాలువ సిల్‌లెవల్ 40.242 మీటర్లు. ఎడమ కాలువ సిల్ లెవల్ 40.54మీటర్లు. కాబట్టి ప్రాజెక్టు నిర్మించి ఎత్తిపోతలు పెట్టుకోవలసినదే. గ్రావిటీతో నీళ్ల తరలించడం కుదరదు. ఈ యేడాది గడిచిపోతే రాష్ట్ర ప్రభుత్వం కోరిన నిధులతో కూడా తొలిదశ ప్రాజెక్టు నిర్మాణం పూర్తికాదు. పైగా రేపు ఎన్నికల లోపు నిర్మాణం అసలే కుదరదు. వచ్చే సాధారణ ఎన్నికలలోపు పోలవరం ద్వారా వైసిపి పార్టీ పొందేలబ్ధి ఏమీ ఉండక పోగా ప్రతిపక్షాలకు ప్రచార అస్త్రంగా మిగులుతుందేమో! ●

(రచయిత: విశ్రాంత పాత్రికేయులు)

# ఈ సమావేశాల్లో బిసి బిల్లుకు మోక్షం లభించేనా?

కైలసాని శివప్రసాద్

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడిచినా వెనుకబడిన తరగతి జాతుల జీవితాలలో నామమాత్రపు అభివృద్ధి కూడా మన పాలకులు సాధించలేకపోవడం దురదృష్టకరం. అదే సమయంలో బిసిల జీవన ప్రమాణాలు నానాటికీ దిగజారిపోతున్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు. రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న జనాభాలో బిసిలు 54శాతం ఉన్నారు. అయినా విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో బిసిలు ఇప్పటి వరకు కేవలం 14 శాతం మంది మాత్రమే అవకాశాలు పొందడం గమనార్హం. ఆర్టికల్ 46 ప్రకారం విద్యారంగంలో, ఆర్థిక రంగంలో వెనుకబడిన తరగతుల వారికి ప్రభుత్వం తగిన ప్రయోజనాలు కల్పించే వెసులుబాటు రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపరచబడింది. అదే విధంగా ఆర్టికల్ 16(4) ప్రకారం, ఉద్యోగ, రాజకీయ రంగాలలో వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్లు కల్పించే బాధ్యతను కూడా రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించబడింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో విద్య,ఉద్యోగ, రాజకీయ రంగాలలో బిసిలకు నాలుగు దశాబ్దాల క్రితం రూపొందించిన రిజర్వేషన్లు నేటికీ అమలు చేస్తుండడం గమనార్హం. నాలుగు దశాబ్దాల నుంచి జనాభా మూడింతలు పెరిగినా రాజకీయ రంగంలో గతంలో కన్నా చట్టప్రకారం తెలుగు రాష్ట్రాలు ఇంకా తగ్గించడం బాధాకరం. ఆర్టికల్ 164 ప్రకారం వెనుకబడిన తరగతుల వారి అభ్యున్నతికి కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయమని రాజ్యాంగంలో పొందుపరిచినా మన పాలకులు గత ఏడు దశాబ్దాలుగా ఈ విషయంపై ఇంతవరకు దృష్టి సారించకపోవడం ఆశ్చర్యకరం. ఇటువంటి విషయాలతోపాటు బిసిల జనగణన కొరకు, జనాభా దామాషా ప్రకారం చట్ట సభలలో 50శాతం రిజర్వేషన్లు కల్పించేబిల్లును పార్లమెంటుఉభయ సభలలో ప్రవేశపెట్టమని రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలోని బిసిలంతా ముక్తకంఠంతో కేంద్రప్రభుత్వాన్ని కోరుతున్నారు. 102వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా జాతీయ బిసి కమిషన్‌కు కేంద్రప్రభుత్వం 2018లో చట్టబద్ధత కల్పించింది.





అదే విధంగా బిసి జనగణన, చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్ల బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడతారని దేశవ్యాప్తంగా ఉన్న బిసిలు మోడీపై గంపెడు ఆశలుపెట్టుకున్నారు. బిసి జనగణనపై, చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టడంపై కేంద్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం బిసిలను తీవ్ర నిరుత్సాహానికి గురిచేస్తూ ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పార్టీలు, దేశంలోని అన్నీ రాజకీయ పార్టీలు ఉభయ సభల్లో తమకు ఉన్న సభ్యులద్వారా తమ గళంగట్టిగా వినిపించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చినప్పుడే బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్ల బిల్లుకు మోక్షం లభించేటట్లు స్పష్టంగా అర్థమవుతుంది. వై.యస్.ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం మూడు సంవత్సరాల వ్యవధిలోనే బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లకల్పన ప్రైవేట్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టడం గమనార్హం. 35 సంవత్సరాలు బిసిల ఓట్లతో మనుగడ సాధించి ఇప్పటికీ బిసిల పార్టీగా చెప్పుకునే తెలుగు దేశంపార్టీ ఈ నాలుగు దశాబ్దాల కాలంలో ఏనాడూ బిసిల సమస్యల గురించి పార్లమెంటులో ఉచ్ఛరించిన దాఖలాలు లేవు. తెలుగుదేశం పార్టీ కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే బిసిల గురించి ఉచ్ఛరిస్తూ వారిని ఎన్నికల్లో పావులుగా ఉపయోగించుకున్నట్లు బిసిలకు స్పష్టంగా అర్థమైంది. అందువల్లే బిసిలంతా ఏకపక్షంగా జగన్‌పార్టీతో మమేకమైనట్లు తెలుస్తుంది. తెలంగాణ రాష్ట్రంతోపాటు దేశంలోని రాజకీయ పార్టీలన్ని ఏక తాటిపైకివచ్చి బిసిబిల్లు గూర్చికేంద్రంపై ఒత్తిడి తేవలసిన అవశ్య కత అన్ని పార్టీలపైఉంది. బిసి బిల్లుకొరకు పార్లమెంటులో గళం ఎత్తుతున్న పార్టీలకు బిసిలు ఏకపక్షంగా మద్దతు ఇస్తారనడంలో ఎటువంటి సందేహంలేదు. రాజ్యాధికారంతోనే అణగారుతున్న తమ జీవన ప్రమాణాలు పెరుగుతాయని బిసిలు గట్టిగా నమ్ముతున్నారు. అందులో భాగంగానే చట్ట సభల్లో బిసిరిజర్వేషన్ల బిల్లుకొరకు వెనుకబడిన తరగతుల వారు దశాబ్దాల తరబడి అలు పెరగని పోరాటం చేస్తున్నారు. ఈ బిసి బిల్లును ఉభయసభల్లో ఆమోదింపచేస్తే ఖచ్చితంగా బిజెపి పార్టీకి బిసిలు శాశ్వత ఓటర్లుగా మారుతారానడంలో ఎటువంటి సందేహంలేదు. కనుక నానాటికీ దిగజారుతున్న బిసిల బతుకులకు భరోసా కల్పించేందుకు కేంద్రప్రభుత్వం బిల్లును ఈ పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెడతారని ఆశిద్దాం. ●

# మత్స్యకారులకు రాష్ట్రప్రభుత్వం చేయూత

మోటె చిరంజీవి

రాష్ట్రంలో నిండుకుండలా నదులు, చెరువులు, కాలువలు కనబడుతున్నాయి. కాకతీయులు, రెడ్డి రాజులు అందించిన చెరువులు మధ్యతరహా రిజర్వాయర్ల ఆసరాతో తెలంగాణ రాష్ట్రంలోని చెరువులలో మత్స్య పరిశ్రమ దినదినం అభివృద్ధి చెందుతుంది. దీనితో మత్స్యకారుల్లో ఆనందం వెల్లివిరుస్తుంది. ప్రతి సంవత్సరం 11 లక్షల టన్నుల చేపల ఉత్పత్తిలో ఐదువేల కోట్ల ఆదాయాన్ని ఆర్జించే కీలక ఆదాయ వనరుగా మత్స్య పరిశ్రమను తీర్చిదిద్దింది రాష్ట్ర ప్రభుత్వం. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తుంది. రాష్ట్రంలో మత్స్యసంపద అభివృద్ధికి అద్భుత అవకాశాలున్నాయని గ్రహించిన సిఎం మత్స్యకార కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఫిషరీస్ కార్పొరేషన్ ద్వారా చేప పిల్లల పెంపకం, అమ్మకాలు జరిపి నిర్వహణ ఖర్చుపోగా మిగిలిన ఆదాయాన్ని మత్స్యకారులకే అందచేస్తున్నారు. దేశీయంగా ఆహార భద్రతలో మత్స్యరంగం కీలకపాత్ర పోషిస్తూ ప్రపంచ మత్స్య ఉత్పత్తిలో భారత్ వాటా 7.6 శాతం ఉంది. ప్రపంచంలోనే ఇండియా నాలుగో అతిపెద్ద మత్స్య ఎగుమతిదారుగా ఉంది. భారత్‌లో దాదాపు మూడు కోట్ల మంది మత్స్యరంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రపంచ మత్స్య ఉత్పత్తిలో భారత్‌రెండోస్థానంలో నిలుస్తుంది. దేశీయంగా కోట్ల సంఖ్యలో ప్రజలు ఈరంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. చేపలకు గిట్టుబాటు ధరలు లభించకపోవడం, ప్రకృతి విపత్తుల వంటి సమస్యలు మత్స్యకారులనుపట్టి పీడిస్తున్నాయి. అవన్నీ ఎదుర్కొని తెలంగాణ రాష్ట్ర మత్స్య కార్మిక సొసైటీలో ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తూ ఎటువంటి వివాదాలకు తావు లేకుండా పటిష్టమైన ప్రణాళికతో, పకడ్బందీగా మత్స్య పరిశ్రమనుఅభివృద్ధి చేస్తున్నారు. ఇందుకోసం సీనియర్ అధికారులు, బ్యూరోక్రార్టులు, ఆర్థిక శాస్త్రవేత్తలతో చర్చలు జరిపి, సాధ్యాసాధ్యాలు ఆలోచించి మనకున్న ఆర్థిక వనరులను అర్థం చేసుకొని ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తూ అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తుంది తెలంగాణ రాష్ట్రం. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ఒక భాగంగా ఉన్నప్పుడు సముద్ర తీరం వెంట ఉన్నవారే మత్స్యకారులు అన్నట్లుగా ఉండేది. తెలంగాణపై దృష్టి సాధించక పోగా ఇక్కడి మత్స్యరంగాన్ని ధ్వంసం చేశారు. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. కాళేశ్వరం ప్రాజెక్టు పుణ్యమా అని భూగర్భ జలాలు పెరిగి, ఏ ఊరిలో చూసినా నిండుకుండలా మారాయి చెరువులు. సముద్రతీరం లేకపోయినా కాకతీయులు, రెడ్డి రాజుల కాలంలో నిర్మించిన మైనర్ ఇరిగేషన్ వ్యవస్థ గొప్పవరంగా ఉంది.



తద్వారా చేపల పెంపకానికి అద్భుత అవకాశాలు ఉన్నాయి. అప్పట్లో 75వేల చెరువులు ఉంటే అవన్నీ నాశనమై, చివరకు ఇప్పుడు 46,500 చెరువులు మిగిలాయి దేశంలో మరే రాష్ట్రంలో ఇన్ని చెరువులు లేవు. మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని తీసుకొని 15 నుంచి 16వేల చెరువులను బాగు చేయడం ద్వారా మత్స్య పరిశ్రమ అద్భుత ప్రగతిని సాధిస్తుంది. నాలుగున్నర నుంచి ఐదున్నర వేల కోట్ల రూపాయల విలువ చేసే చేపలను తెలంగాణ రాష్ట్రం ఉత్పత్తి చేసే అవకాశం ఉన్నట్టు ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఆ లక్ష్యాన్ని కూడా మనం అతి త్వరలోనే చేరుతామని అంటున్నారు. దక్షిణ తెలంగాణలోని జూరాల దగ్గర మొదలు పెట్టుకుంటే శ్రీశైలం, నాగార్జునసాగర్, టెయిల్‌పాండు, పులిచింతల, నల్గొండ జిల్లా మూసి ప్రాజెక్టు, మహబూబ్‌నగర్ కోయిల్ సాగర్, కొత్తగా వచ్చిన సంఘం బండ రిజర్వాయర్, ఉత్తర తెలంగాణ వైపు చూస్తే సింగూరు, నిజాంసాగర్ ప్రాజెక్టు, ఎస్ఆర్ఎస్‌పి, ఎల్లంపల్లి, కడెం రిజర్వాయర్, ఆదిలాబాద్‌లో ఉండే అన్ని ప్రాజెక్టులు, ఎల్లంపల్లిలోయర్ మానేరు, మిడ్ మానేరు, అప్పర్‌మానేరు డ్యాంలు, వరంగల్‌లో పాకాల, గణపురం, రామప్ప లక్నవరం, ఖమ్మంలో లంకసాగర్, వైరా పాలేరు రిజర్వాయర్లు మనకు ఇలా చాలా ఉన్నాయి. మనకు ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని అనుకున్న లక్ష్యాలను చేరవచ్చు. చేప పిల్లలను ఉచితంగా ఇవ్వడం ద్వారా కూడా మత్స్య పరిశ్రమ అభివృద్ధి జరుగుతుంది. మన రాష్ట్రంలో మామూలుగా వచ్చే సాధారణ చేపల దిగుబడి యేడాదికి లక్ష టన్నుల వరకు ఉంటుంది. చేప విత్తనం వేసి పెంచడం ద్వారా మరో లక్ష టన్నుల ఉత్పత్తి అదనంగా వస్తుంది. భారత్‌లో గత పదేళ్లలో చేపల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా అంతర్గతంగా ఉన్న జలాల నుంచి సమకూరుస్తున్న మత్స్య సంపద 55 శాతం అధికమైంది. ఆక్వాకల్చర్ విశ్వవ్యాప్తం కావడం దీనికి ప్రధాన కారణం. చేపల్లో కాల్షియం, మినరల్స్, ఒమేగా త్రీ ఫ్యాటీ ఆమ్లాలు, విటమిన్లు అధికంగా ఉంటాయి. అందువల్ల ఆహారంలో వాటి వినియోగం పెరిగింది. వినియోగదారుల అభిరుచి మేరకు మత్స్య సంపదకు వివిధ రూపాల్లో విలువ జోడించి విక్రయిస్తున్నారు. మత్స్యకారుల్లో అధిక శాతం పెద్దగా చదువుకోని వారే ఈ పని చేస్తూ ఉంటారు. ఒకప్పుడు మన రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్యకారులు ఇక్కడ ఉపాధి లేక పక్క రాష్ట్రాలకు వలస వెళ్లి ఉపాధి పొందేవారు. దేశీయంగా చేపల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ అగ్రభాగాన నిలుస్తుంది. పశ్చిమబెంగాల్, గుజరాత్, కేరళ, తమిళనాడు తర్వాత స్థానాల్లో నిలుస్తాయి. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం కూడా తక్కువేమీ కాదన్నట్లుగా చేపల ఉత్పత్తిలో దేశంలోనే అగ్రభాగంలో ఉంది. మత్స్యకారులు ప్రకృతి ఆటుపోట్లను తట్టుకుంటూ చేపలు పడితేనే ఆదాయం లేకుంటే నిరాశనిస్పృహలకు గురవుతూ అనిశ్చితితో వారు వారి జీవితాలను వెళ్లదీసుకుంటారు. మత్స్యకార మహిళల్లో చాలా మంది వీధుల్లో తిరుగుతూ చేపలను ఇళ్లముందుకు తెచ్చి విక్రయిస్తున్నారు. అందుకుగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారికి టూ వీలర్స్ సబ్సిడీగా ఇచ్చి ఆదుకుంటున్నది. ●

# మన వాతావరణ అంచనా వ్యవస్థలు ప్రపంచంలోనే అత్యుత్తమం: రిజిజు



**న్యూఢిల్లీ,జులై 26:** దేశవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తోన్న నేపథ్యంలో భారత వాతావరణ శాఖ పనితీరుపై కేంద్ర భూ విజ్ఞానశాఖ మంత్రి కిరణ్ రిజిజు కీలక వ్యాఖ్యలు చేశారు. మన దేశంలో వాతావరణ పరిస్థితులను అంచనా వేసే వ్యవస్థలు కొన్నేళ్లుగా కచ్చితమైన ఫలితాలతో ప్రపంచ దేశాలకన్నా అత్యుత్తమంగా పనిచేస్తున్నాయన్నారు. మనం విపత్తులను నిరోధించలేకపోయినప్పటికీ, భారత వాతావరణశాఖ జారీచేసే హెచ్చరికలను పాటించడం ద్వారా తీవ్రతను తగ్గించే అవకాశం ఉంటుందని తెలిపారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో ఐఎండి పాత్ర అత్యంత కీలకంగా మారిందన్నారు. వాతావరణంలో మార్పులను కచ్చితంగా అంచనా వేయడంలో కీలకపాత్ర పోషించే డాప్లర్ రాడార్ల సంఖ్యను దాదాపు రెట్టింపు చేస్తామన్న ఆయన, ప్రస్తుతం 35గా ఉన్న సంఖ్యను వచ్చే మూడేళ్లలో 68కి పెంచనున్నట్లు తెలిపారు. 2014 నుంచి ఐఎండి అద్భుతంగా పనిచేస్తోందన్న ఆయన, బిపర్ జోయ్ వంటి తుఫానులను కచ్చితంగా ట్రాక్ చేసిందంటూ ప్రశంసించారు.

# వడగళ్ల వాన దెబ్బకు విమానం గుల్ల..

## అత్యవసర ల్యాండింగ్




**రోమ్, జులై 26:** ఇటలీలోని మిలన్ నుంచి అమెరికాలోని న్యూయార్క్ జెకెఎఫ్ ఎయిర్‌పోర్టుకు బయల్దేరిన విమానం తీవ్రంగా దెబ్బతిని రోమ్‌లో అత్యవసరంగా ల్యాండ్ అయింది. డెల్టా ఎయిర్ లైన్స్‌కు చెందిన 185 నంబర్ విమానం 215 మంది ప్రయాణికులతో మిలన్ నుంచి బయల్దేరింది. ఆ సమయంలో వాతవరణం అనుకూలంగానే ఉంది. కానీ ప్రయాణం ఆరంభించిన 15 నిమిషాల తర్వాత తీవ్రమైన వడగళ్లు, పిడుగులతో కూడిన వానలో చిక్కుకుంది. దీంతో విమానం ముక్కు, రెక్కలు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. విమానాన్ని నియంత్రించడం పైలట్లకు ఇబ్బందికరంగా మారింది. దీంతో విమానాన్ని అత్యవసరంగా రోమ్‌లో ల్యాండింగ్ చేశారు. ఈ విషయంపై డెల్టా ఎయిర్‌లైన్స్ ప్రతినిధి మాట్లాడుతూ, మిలన్ నుంచి న్యూయార్క్ బయల్దేరిన డెల్టా ఫ్లైట్ 185ను వాతావరణం కారణంగా రోమ్‌లో ల్యాండ్ చేశాం. ప్రయాణికులు సురక్షితంగా ఉన్నారు' అని వెల్లడించారు. ప్రస్తుతం విమానం స్థితిని క్షుణ్ణంగా పరిశీలించామని వెల్లడించారు. విమానానికి జరిగిన నష్టాన్ని మాత్రం సంస్థ వెల్లడించలేదు. కానీ ప్రయాణికులు సోషల్ మీడియాలో పోస్టు చేసిన చిత్రాల్లో విమానం ముక్కు పూర్తిగా ధ్వంసమైనట్లు ఉంది. దీంతో పాటు రెండు ఇంజిన్లు, రెక్కలు కూడా వడగళ్ల కారణంగా దెబ్బతిన్నాయి. విమానంలో 215 మందిప్రయాణికులు, 8మందిసహాయక సిబ్బంది, ముగ్గురు పైలట్లు ఉన్నారు. వడగళ్ల వర్షంలో చిక్కుకొన్నాక విమానం ఒక్కసారిగా అదుపు తప్పిందని ప్రయాణికులు వెల్లడించారు. ఒకదశలో విమానం ముక్కలైపోతుందేమోనని తాము భయపడ్డామని ఓ ప్రయాణికురాలు పత్రిక లకు వెల్లడించారు. రోలర్‌కోస్టర్ ఎక్కినట్లు తమకు అనిపించిందని తన అనుభవాన్ని పంచుకొన్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-60

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూలై26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 60 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,95,392కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,008 మంది కోలుకోగా 1469 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,915కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,090కి చేరగా, 80,21,467 మంది వరకు కోలుకున్నారు. 1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,094కి చేరింది. అందులో 68,34,130మంది కోలుకున్నారు. 71,945 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,687కి చేరింది. అందులో 40,48,321మంది కోలుకున్నారు. 40,357 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,621కి చేరింది. అందులో 35,72,533 మంది కోలుకున్నారు. 38,081మంది మరణించారు. ఉత్తరప్రదేశ్‌లో 21,45,409మందికి కరోనా సోకింది. 21,21,640మంది కోలుకున్నారు. 23,707 మంది మరణించారు.




# భారత్ నియంత్రణ రేఖ దాటడానికి రెడీగా ఉంది: రాజ్‌నాథ్ సింగ్

**న్యూఢిల్లీ, జులై 26:** భారత్ గౌరవ ప్రతిష్టలను కాపాడుకోవడానికి నియంత్రణ రేఖను దాటడానికి సిద్ధంగా ఉందని, ప్రజలు కూడా సైన్యానికి మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉండాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. ఆయన ద్రాస్‌లోని కార్గిల్ యుద్ధ స్మారకం వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్ని ప్రసంగించారు. బుధవారం దేశవ్యాప్తంగా కార్గిల్ విజయ్ దివస్ నిర్వహించారు. మనకు పాకిస్థాన్ వెన్నుపోటు పొడిచింది. భారత్ యుద్ధం చేయాల్సి వచ్చింది. దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టిన సైనికు లకు వందనం చేస్తున్నాం. దేశం యుద్ధాన్ని ఎదు ర్కోవాల్సి నపరిస్థితి నెలకొన్న ప్రతిసారి ప్రజలు పరోక్షంగా మద్దతుగా నిలిచారు.

యుద్ధరంగంలో అసవరమైన చోట సైనికులకు నేరుగా మద్దతు ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని నేను కోరుతున్నాను. దేశ గౌరవ ప్రతిష్టల కోసం మేము ఎక్కడి వరకైనా వెళ్లేందుకు సిద్ధమే. అవసరమైతే నియంత్రణ రేఖనూ దాటతాం. అందుకు మేము రెడీగా ఉన్నాం అని వ్యాఖ్యానించారు. సైన్యం సరిహద్దులను కంటికి రెప్పలా కాపాడుతున్నంత సేపు శత్రువులకు ఇటు వైపు కన్నెత్తి చూసే ధైర్యం ఉండదని రాజ్‌నాథ్ అభివర్ణించాంరు. కేవలం కార్గిల్ యుద్ధంలోనే కాదు, స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి పలుమార్లు సైన్యం తమ ధైర్య సాహసాలతో దేశం గర్తించేట్లు చేసిందన్నారు.

మరోవైపు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోడీ ట్విట్టర్ వేదికగా కార్గిల్ అమరవీ రులకు నివాళులర్పించారు. సాయుధ దళాల అసా ధారణ ధైర్య సాహసాలను ప్రజలు చిరకాలం గుర్తుంచుకొంటారు. భవిష్యత్తు తరాలకు వారి గాథలు స్ఫూర్తినిస్తాయి' అని రాష్ట్రపతి పేర్కొ న్నారు. కార్గిల్ విజయ్ దివస్ భారత వీరుల ధైర్య గాథను గుర్తుకు తెస్తుంది. వారు ప్రజలకు స్ఫూర్తి దాయకంగా నిలిచారు. వారికి హృదయ పూర్వక నివాలి'అని ప్రధాని తన సందేశంలో పేర్కొన్నారు.



# స్కూళ్లలో స్మార్ట్‌ఫోన్లు నిషేధించండి

## యునెస్కో గ్లోబల్ బ్యాన్ పిలుపు

**ప్యారిస్, జులై 26:** ప్రపంచవ్యాప్తంగా పాఠశాలల్లో, పాఠశాల దశలో విద్యార్థులు స్మార్ట్‌ఫోన్లు వినియోగించడంపై నిషేధం చాల్సిన అవసరం ఉందని ఐక్యరాజ్య సమితి విభాగం యునెస్కో అభిప్రాయ పడింది. ఈ మేరకు ఒక సమగ్ర నివేదికను రూపొందించింది. ఫోన్ ఎక్కువగా వాడడం వల్ల చదువుపై ప్రతికూల ప్రభావం పడు తుందని, అధికస్థాయి స్క్రీన్ సమయం పిల్లల భావోద్వేగాలపై ప్రభావం పడుతోం దని, వీటికి శాస్త్రీయంగానూ రుజువులు ఉన్నాయని విషయాన్ని కూడా తన నివే దికలో యునెస్కో పొందుపరిచింది. డిజి టల్ విప్లవం శక్తివంతమైందే కావొచ్చు. కానీ ముఖాముఖి బోధన అనేది పిల్లలకు చాలా అవసరం. ఆ అవసరాన్ని స్మార్ట్ ఫోన్, డిజిటల్ టెక్నాలజీ చివరకు ఏఐ సాంకేతికత ఎప్పటికీ భర్తీ చేయలేవని ప్రభుత్వాలు కూడా గుర్తించాలని యునెస్కో సూచించింది. కరోనా టైంలో కోట్ల మంది డిజిటల్ ఎడ్యుకేషన్‌కి పరిమితం అయ్యా రని తెలిసిందే. కానీ అదే సమయంలో ఇంటర్నెట్‌కు దూరంగా ఉన్న లక్షల మంది పేదపిల్లలు పూర్తిగా చదువుకు దూరమ య్యారని యునెస్కో గుర్తుచేస్తోంది. అలాగే ఇప్పటికీ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ కొనసాగించడాన్ని యునెస్కో తీవ్రంగా తప్పుబట్టింది. విద్యాసంస్థల్లో సాంకేతికత వివనియోగంపై చైనాను చూసి నేర్చుకోవాలని ప్రపంచానికి యునెస్కో సూచించింది. డిజిటల్ పరికరా లను బోధనా సాధనాలుగా ఉపయోగించ డానికి చైనా సరిహద్దులను నిర్దేశించింది. మొత్తం బోధనా సమయంలో 30శాతానికి పరిమితంచేసిందని తెలిపింది. కరోనా టైంలో మాత్రమే చైనా ఆన్‌లైన్ విద్యను ప్రోత్స హించిందని, పరిస్థి తులు సాధారణ స్థితికి చేరుకున్నాక తిరిగి విద్యాసంస్థలకే రప్పించుకుంటున్న విషయాన్ని ఈ సందర్భంగా యునెస్కో ప్రత్యేకంగా ప్రస్తావించింది.

## మతం నుంచి వ్యక్తిని, కమ్యూనిటీని బహిష్కరించే

# అధికారం ఏ వక్ఫ్‌బోర్డుకు లేదు

## కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి స్మృతిఇరానీ

**న్యూఢిల్లీ, జులై 26:** ఓ మతం నుంచి కమ్యూనిటీని గానీ, వ్యక్తిని గానీ బహిష్కరించే అధికారం దేశం లోని ఏ వక్ఫ్‌బోర్డు లేదని కేంద్ర మైనారిటీ వ్యవ హారాల మంత్రి స్మృతిఇరానీ బుధవారం స్పష్టం చేశారు. అహ్మదీయ కమ్యూనిటీని ముస్లిమేత రులుగా అభివర్ణిస్తూ ఆంధ్రప్రదేశ్ వక్ఫ్‌బోర్డు ఓ తీర్మా నాన్ని ఆమోదించడంతో చెలరేగిన గొడవ నేపథ్యంలో కేంద్రమంత్రి స్మృతిఇరాని పై విధంగా అన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ వక్ఫ్‌బోర్డు వైఖరిని ప్రముఖ ముస్లిం సంస్థ జామాయిత్ ఉలేమా-ఇ- హింద్ మంగళవారం మద్దతు పలికింది. ఈ విషయమై కేంద్రమంత్రి స్మృతిఇరానీ మాట్లాడుతూ.. దేశంలోని అన్ని వక్ఫ్‌బోర్డులు పార్లమెంట్ చట్టం పరిధిలోకి వస్తాయన్నారు. అందుకు విరుద్ధంగా ఏ వక్ఫ్‌బోర్డు వ్యవహరించలేదని, పార్లమెంట్ గౌరవాన్ని, అది చేసిన చట్టాలను ఉల్లంఘించలేదని కేంద్రమంత్రి అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను ఫత్వాద్వారా మార్పులు చేసేందుకు ఏ వక్ఫ్‌బోర్డుకు అనుమతి లేదన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రధానకార్యదర్శి నుంచి తాము సమాధానం కోరు తున్నామని, వాస్తవా లేమిటో తమ ముందుంచాలని చీఫ్ సెక్రటరీని కోరుతున్నామని కేంద్రమంత్రి అన్నారు. అలాగే ఈ వివాదంపై అహ్మదీయ ముస్లిం సమాజం నుంచి మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు విజ్ఞప్తి అందిందని కేంద్రమంత్రి స్మృతిఇరానీ పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ స్పందన కోసం తాము ఎదురు చూస్తున్నామని అన్నారు.

# మైక్ కట్ చేయడం.. నాకు 'అవమానమే': ఖర్గే

**న్యూఢిల్లీ, జులై 26:** మణిపూర్ హింసపై ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పార్లమెంటులో వివరణ ఇవ్వాలని విపక్ష సభ్యులు ఉభయ సభల్లో పట్టుబడుతున్నారు. ఈ క్రమంలో రాజ్యసభలో మాట్లాడుతున్న క్రమంలో మైక్ కట్ చేయడం పట్ల కాంగ్రెస్ అధ్యక్షుడు, విపక్షనేత మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అది తన ఆత్మాభిమానాన్ని సవాలుచేయడమేనన్న ఆయన, చైర్మన్ అనుమతితో మాట్లాడుతున్నప్పటికీ మైక్ కట్ చేయడం తనను అవమానించడమేనన్నారు. బుధవారం ఉదయం ఎగువసభ ప్రారంభమైన తర్వాత మాట్లాడిన మల్లికార్జున ఖర్గే పలు అంశా లను సభ దృష్టికి తీసుకువస్తున్నానని చెప్పారు. 267 కింద 50 మంది నోటీసులు ఇచ్చినప్పటికీ పార్లమెంటులో మాట్లాడేందుకు నాకు అవకాశం రాలేదు. కనీసం నేను మాట్లాడేటప్పుడైనా, అది పూర్తికాకుండానే నా మైక్‌ను ఆఫ్ చేశారు. ఇది నా హక్కులను భం గం కలిగిం చడ మే. ఇది నాకు అవమాన కంమే. వాళ్లు నా ఆత్మగౌరకవాన్ని సవా లు చేశా రు. ఒకవేళ ప్రభుత్వ మార్గ దర్శ కాలకు అనుగుణంగా ఈ సభ నడుస్తుం దనుకుంటే, అది ప్రజాస్వామ్యం కాదనే నేను భావిస్తా' అనిన మల్లి కార్జున ఖర్గే పేర్కొన్నారు. మంగళవారం సభలో చోటు చేసుకున్న వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ అధికార పక్షం తీరుపై మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ అగ్రనేత మాట్లాడిన వెంటనే విపక్ష సభ్యులు ఆయనకు మద్దతుగా నిలిచి నినాదాలు చేశారు. దీంతో అధికార పార్టీ సభ్యులు కూడా 'మోడీ మోడీ' అంటూ ప్రతి నినాదాలు చేయ డంతో సభ మొత్తం గందర గోళంగా మారింది. ఈ నేపథ్యంలో సభను క్రమపద్ధతిలోకి తీసుకురావాలని విపక్షనేత ఖర్గేతో పాటు సభాపక్షనేత పీయూష్ గోయల్‌లకు చైర్మన్ జన్‌దీప్ ధన్‌ఖడ్ విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ ఇరుపక్షాల సభ్యుల నినాదాలతో ఎగువసభ హోరెత్తిపోవడంతో సభను కొద్దిసేపు వాయిదా వేశారు.

Ministry of Civil Aviation
Government of India
G20
Azadi Ka Amrit Mahotsav



రాజ్‌కోట్ అంతర్జాతీయ విమానాశ్రయం ఆవిర్భావంతో
గుజరాత్ రాష్ట్ర అభివృద్ధికి నూతన వెలుగుల శుభమార్గం

రాజ్‌కోట్, కొత్త అంతర్జాతీయ విమానాశ్రయం
ప్రారంభోత్సవం

- సౌరాష్ట్ర యొక్క పరిసర ప్రాంతాలు మరియు రాజ్‌కోట్ సందర్శించే అంతర్జాతీయ ప్రయాణీకులకు గుజరాత్ యొక్క రెండవ విమానాశ్రయం, ప్రత్యక్ష కనక్టివిటీ ఏర్పాటుగా ఉంటుంది.
- రూ.1400 కోట్ల విలువతో 2500 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో విమాన ప్రయాణానికి సౌకర్యవంతంగా కొత్త గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం రూపు దిద్దుకొంది.
- ఈ ప్రాంతం యొక్క వ్యాపారం, పర్యాటకం, విద్య, భారీ మరియు చిన్న తరహా పరిశ్రమలు మరింత ఉజ్వల శక్తివంతం
- సౌరాష్ట్ర జనావళికి ఉద్యోగ ఉపాధి కల్పనకు పునరుత్తేజానికి సదవకాశం
- రాజ్‌కోట్-అహ్మదాబాద్ హైవేలో నెలకొన్న ఈ విమానాశ్రయం సమీప ప్రాంతాలలో వున్న పరిశ్రమల ఉత్పత్తులను అత్యంత వేగంగా మరియు తక్కువ వ్యయంతో రవాణా సౌకర్యం కల్పిస్తుంది
- రద్దీ వేళలలో 500 ప్రయాణీకులకు రాకపోకలకు సేవలందించగల టెర్మినల్ బిల్డింగ్ సామర్థ్యం, రద్దీ వేళలలో 2800 మంది ప్రయాణీకులకు సేవలందించే సామర్థ్యం పొందగలదు. మరియు సంవత్సరకాలంలో 35 లక్షల ప్రయాణీకులకు సేవలందిస్తుంది.
- 24x7 ఆపరేషన్‌ల సౌకర్యం కల్పించడానికి ఇనుస్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్ (ILS)తో 3040 మీటర్ల లాంగ్ రన్‌వే ఏర్పాటు చేయబడింది
- మరింత అధికం ఫ్లైట్స్ మరియు ప్రయాణీకుల సేవలకు 14 ఎయిర్ క్రాఫ్ట్‌ల యొక్క పార్కింగ్ ఈ విమానాశ్రయం తగినట్లుగా అనువైనది
- రాజ్‌కోట్ యొక్క స్థానిక కళలు మరియు సంస్కృతీ విలువల నుండి పొందిన స్ఫూర్తితో మరియు పర్యావరణ స్నేహ హితంగా టెర్మినల్ బిల్డింగ్ డిజైన్ చేయబడింది

భారత ప్రధాని
గౌ॥ శ్రీ నరేంద్ర మోడీ చే

ఘనమైన వీరి సమక్షంలో

భూపేంద్ర పటేల్ – గుజరాత్ ముఖ్యమంత్రి | జ్యోతిరాధిత్య ఎం.సింధియా – కేంద్ర పౌర విమానయాన & ఉక్కు మంత్రి | బల్వంత్‌సిన్హా చందన్‌సిన్హా రాజ్‌పుత్ – మంత్రి, గుజరాత్ ప్రభుత్వం | రాఘవ్‌జీ పటేల్ – మంత్రి, గుజరాత్ ప్రభుత్వం | కున్వర్జిభాయ్ బవాలియా – మంత్రి, గుజరాత్ ప్రభుత్వం | భానుబెన్ బబారియా – మంత్రి, గుజరాత్ ప్రభుత్వం

సి.ఆర్.పాటిల్ – పార్లమెంటు సభ్యులు | వినోద్ చావ్డా – పార్లమెంటు సభ్యులు | రమేశ్‌భాయ్ లఖ్జీభాయ్ ధడుక్ – పార్లమెంటు సభ్యులు | మోహన్ భాయ్ కళ్యాణ్ జీ కుందారియా – పార్లమెంటు సభ్యులు | రాంభాయ్ హర్జీభాయ్ మొకారియా – పార్లమెంటు సభ్యులు

గురువారం 27వ జులై 2023 | సా॥04.15గం॥ | రేస్ కోర్స్ గ్రౌండ్, రాజ్‌కోట్, గుజరాత్

DD పై ఈవెంట్‌ను లైవ్‌లో చూడండి

CBC 03101/13/0002/2324



# ఔటర్‌రింగ్‌రోడ్ టెండర్ సమాచారంపై హైకోర్టుకు టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** ఔటర్ రింగ్ రోడ్ టెండర్‌పై సమాచారం ఇవ్వడం లేదని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హైకోర్టులో బుధవారం పిటిషన్ దాఖలు చేశారు. సమాచార హక్కు చట్టం దరఖాస్తును హెచ్‌ఎండిఎకు తాను దరఖాస్తు చేసుకున్నానని అయితే అధికారులు స్పందించడం లేదని రేవంత్ పిటిషన్‌లో పేర్కొన్నారు. హెచ్‌ఎండిఎ, హైదరాబాద్ గ్రోత్ కారిడార్‌ను ప్రతి వాదులుగా చేరుస్తూ రేవంత్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. సమాచార హక్కు చట్టం కింద దాఖలు చేసిన దరఖాస్తులో పేర్కొన్న అంశాలపై వెంటనే సమాచారం అందించాలని బాధ్యులను ఆదేశించాలని హైకోర్టును రేవంత్‌రెడ్డి కోరారు.

## ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఏకంగా పాముతో జిహెచ్‌ఎంసి వార్డు కార్యాలయానికి వచ్చిన యువకుడు!

**హైదరాబాద్ (అల్వాల్), జులై 26, ప్రభాతవార్త:** పాములు వస్తున్నాయని ఫిర్యాదు చేసినా పట్టించుకోపోవడంతో ఏకంగా పాముతో వార్డు కార్యాలయానికి వచ్చాడా యువకుడు. పామును చూసిన జిహెచ్‌ఎంసి సిబ్బంది ఉలిక్కిపడ్డారు. అల్వాల్‌లో జరిగిన ఈ సంఘటన స్థానికంగా చర్చాంశనీయంగా మారింది. ఓల్డ్ అల్వాల్ భారతి నగర్‌లో నివసించే సంపత్‌కుమార్ ఇంటి పక్కన పాడుబడిన ఇల్లు ఉంది. కొత్త చెరువు పక్కనే ఉండడంతో చెట్లు, పొదలుతో నిండి పోయి దోమలు, క్రిమికీటకాలు, పశువులకు నిలయంగా మారింది. పలుమార్లు సంబంధిత ఇంటి గురించి జిహెచ్‌ఎంసిలో ఆ యువకుడు ఫిర్యాదు చేశాడు. పైగా వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పక్క ఇంట్లో నుంచి ఓ పాము వచ్చింది. అయితే ఆ పామును పట్టుకుని ప్లాస్టిక్ కవర్‌లో బంధించిన ఆ యువకుడు నేరుగా వార్డు కార్యాలయానికి వెళ్లాడు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్న బాధతో తాను తెచ్చిన పామును అక్కడ ఉన్న అధికారి టేబుల్‌పై ఉంచాడు. పామును చూసిన సిబ్బంది ఉలిక్కిపడ్డారు. పాములు వస్తే తాము ఏమి చేస్తామని వారు ప్రశ్నించారు. పక్కన ఉన్న ఇంటి నుంచే పాము వచ్చిందని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఎందుకు స్పందించలేదని నిలదీశాడు. సిబ్బంది నుంచి సమాధానం లేకపోయింది. అనంతరం పాముతోపాటుగా ఆ యువకుడు వార్డు కార్యాలయం నుంచి వెళ్లిపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కొద్దిసేపటికి సంబంధిత ఇంటి వద్ద ఉన్న పొదలను తొలగించడం విశేషం.


వార్డు కార్యాలయంలో టేబుల్‌పై పాము

## మంత్రుల ఫామ్‌హౌస్ మునగకుండా హిమాయత్‌సాగర్ గేట్లు ఎత్తివేత!

### కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి ఆరోపణ

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త :** హిమాయత్ సాగర్ పూర్తిగా నిండక ముందే మంత్రుల ఫామ్‌హౌజ్ మునగకుండా ఉండేందుకు గేట్లు తెరిచారని కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి ఆరోపించారు. గాంధీభవన్‌లో బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ హిమాయత్‌సాగర్ ఎఫ్‌టిఎల్ పరిధిలో మంత్రులు ఫాంహౌజ్‌లు కట్టుకున్నారని కెటిఆర్ అవగాహన రాహిత్యం వల్ల జంటజలాశయాలకు ముప్పు వాటిల్లుతుందని ఆయన ఆరోపించారు. మంత్రి హరీష్‌రావు, మాజీ మంత్రి మహేందర్‌రెడ్డి ఫాంహౌజ్ ఎఫ్ టిఎల్ పరిధిలో వున్నాయని ఆయన చెప్పారు. పర్యావరణం మీద అవగాహన లేకుండా 111జివో ఎత్తి వేశారని ఆయన ఆరోపించారు. ఈ జివో ఎత్తివేతపై నివేదికను రేవంత్‌రెడ్డికి ఇచ్చానని ఆయన చెప్పారు. ఇక్కడ 90శాతం భూములు రియలర్టుల చేతిలో వున్నాయని ఆయన ఆరోపించారు. 111 జివో పరిధిలో పేదలకు అనేక ఆంక్షలతో ఇళ్ళ నిర్మాణంకు అనుమతి ఇస్తున్నారనని పెద్దలు ఇష్టారాజ్యంగా నిర్మాణ చేస్తున్నారని ఆయన విమర్శలు చేశారు.

## ప్రాణం తీసిన ఈత సరదా


మానుపాటి వెంకటేష్ (ఫైల్)

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు వాటర్ ఫాల్స్‌లో పడి యువకుడు మృతి చెందిన సంఘటన పెద్దపల్లి జిల్లా సబితం వాటర్ ఫాల్స్ వద్ద బుధవారం జరిగింది. కరీంనగర్‌లోని కిసాన్‌నగర్‌కు చెందిన మానుపాటి వెంకటేష్ (23) వివేక నందా డిగ్రీ కాలేజీలో డిగ్రీ పూర్తి చేసుకున్నాడు. కాలేజీలో స్నేహితులతో కలిసి వాటర్ ఫాల్స్ సందర్శనకు రాగా, ప్రమాదశాత్తు అందులో పడి మృతి చెందాడు. అనంతరం పెద్దపల్లి ఫైర్ ఆఫీసర్ దేవనంది శ్రీనివాస్ ఆధ్వర్యంలో సేఫ్టీ అధికారులు వెంకటేష్ మృతదేహాన్ని వెలికి తీశారు. వాటర్ ఫాల్స్ వద్ద నీటి ప్రవాహం అధికంగా ఉందని, ఎవరూ సందర్శనకు రావద్దని పోలీసులు ఎన్ని మార్లు విన్నవించిన యువత పట్టించుకోవడం లేదని పేర్కొంటున్నారు. బసంతనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభిస్తున్నారు.

## మెదక్ జిల్లాలో గంజాయి విక్రయదారుని అరెస్టు

**మెదక్, చిన్నశంకరంపేట, జులై 26, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం ఖాజాపూర్‌లో ఎండు గంజాయిని విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు రామాయంపేట ఆబ్కారి సిఐ జయసుధ బుధవారం తెలిపారు. ఒరిస్సా రాష్ట్రం జగన్నాథ్‌పూర్ గ్రామానికి చెందిన సమీర్ బోయ స్థానికంగా ఉన్న ఓ పరిశ్రమలో కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు గత కొన్ని రోజులుగా అతను ఎండు గంజాయిని


ఎండు గంజాయి నిందితుడిని పట్టుకున్న అబ్కారి సీఐ జయసుధ, సిబ్బంది

అమ్ముతున్నాడని తమ దృష్టికి రాగా దాడులు చేసి పట్టుకున్నట్లు ఆమె తెలిపారు. అతని వద్ద 124 గ్రాములు ఎండు గంజాయి ప్యాకెట్లు దొరికాయని ఆమె తెలిపింది. నిందితుడిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు సిఐ జయసుధ తెలిపారు. పరిశ్రమలలో అక్రమంగా ప్రభుత్వం నిషేదించిన గుట్కాలను,గంజాయిని క్రయ,విక్రయాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. రాష్ట్రం కాని రాష్ట్రం ఇక్కడ మత్తు పదార్థాలు విక్రయించి జైలుపాలైతే మిమ్మల్ని నమ్ముకొని ఉన్న కుటుంబ సభ్యుల పరిస్థితి ఎంటని ఆలోచించాలని ఆమె సూచించారు.అబ్కారి శాఖ ఎస్ఐ విజయ సిద్ధార్థ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ విద్యార్థులతో సమానంగా బిసి పోస్ట్‌మెట్రిక్ హాస్టల్ విద్యార్థులకు వసతులు

- రేపు జిఒ విడుదల, లోగో ఆవిష్కరణ
- మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీసీ విద్యా సంబంధిత అంశాలైన జాతీయ సంస్థల్లో బీసీ రియింబర్స్‌మెంట్ పోస్ట్‌మెట్రిక్ హాస్టల్ విద్యార్థులకు సకల వసతులు వంటి నూతన కార్యక్రమాలకు సంబంధించి జిఒ విడుదల, నూతన లోగో ఆవిష్కరణను ఈ నెల 28న శుక్రవారం బిసి మంత్రులు గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, వి.శ్రీనివాస్ గౌడ్‌తోపాటు బీసీ సంఘం నేతలు ఆర్.కృష్ణయ్య జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇతర నేతల సమక్షంలో విడుదల చేస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఈ మేరకు కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. విద్యనే అన్నింటికి మూలమని, సామాజిక సమానత్వం విద్యతోనే సాధ్యమనే గొప్ప నిర్ణయంతో ముఖ్యమంత్రి బీసీలకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు.


కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

నిన్ననే తెలంగాణ బీసీ బిడ్డలకు జాతీయ స్థాయిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్‌లోని ప్రతిష్టాత్మక ఐఐటీ, ఐఐఎం, ఎయిమ్స్ తదితర 200లకుపైగా విద్యాసంస్థల్లో బీసీ విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ అందజేసే పథకాన్ని ప్రకటించుకున్నామన్నారు. వెనుకబడిన వర్గాల పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ల విద్యార్థులకు తీపికబురు కేసీఆర్ సర్కార్ అందిస్తుందన్నారు. ప్రీమెట్రిక్ హాస్టల్ విద్యార్థుల మాదిరే రాష్ట్రంలోని బీసీ పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ల విద్యార్థులకు సైతం సంపూర్ణ వసతులు కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని 302 పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌లలోని 34వేలకు పైగా బీసీ విద్యార్థులకు ఈ సంవత్సరం నుండి భోజన, వసతితో పాటు పూర్తి స్థాయిలో కాస్మెటిక్ చార్జీలు, వులన్ బ్లాంకెట్స్, బెడ్ షీట్స్, కార్పెట్, నోట్ బుక్స్ తదితర సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. గతంలో భోజన వసతి మాత్రమే అందజేసేవాళ్లమని, నేటి నిర్ణయంతో విద్యార్థులు మరింత ఉత్సాహంతో విద్యను అభ్యసించి రాష్ట్రం పేరును నిలబెడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే బీసీ గురుకులాల విద్యార్థులు రాష్ట్రం పేరును జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఘనంగా నిలుపుతన్నారని, మంగళవారమే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలోని ప్రతిష్టాత్మక సంస్థల్లో చేరే బీసీ విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ ప్రకటించిందని, ఇలాంటి అవాకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ప్రత్యేకంగా మంత్రి గంగుల ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎసిబికి చిక్కిన లాలాగూడ లైన్‌ఇన్‌స్పెక్టర్

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** నగరంలోని లాలాగూడలో గల ట్రాన్స్‌కో విభాగం టిఎస్‌ఎస్‌పిడిసిఎల్‌కు చెందిన ఓ లైన్ ఇన్‌స్పెక్టర్ న్యాయవాది నుంచి ఆరు వేల రూపాయల లంచం తీసుకుంటూ ఎసిబికి దొరికిపోయాడు. బుధవారం సాయంత్రం జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఎసిబి డిజి రవి గుప్తా దీనికి సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. లాలాగూడకు చెందిన మహమ్మద్ షాహిద్ అలీ అనే న్యాయవాది తన ఇంట్లో వున్న కమర్షియల్ కరెంట్ మీటర్‌ను డొమెస్టిక్ మీటర్‌గా మార్చేందుకు సంబంధిం చిన దరఖాస్తు చేసుకుని, ఇందుకు కావాల్సి న పత్రాలు సమర్పించాడు. అయితే దీనికి సంబంధించిన ఫైల్‌ను లాలాగూడ లైన్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో వుంది. ఈ ఫైల్‌ను క్లియర్ చేసేందుకు లైన్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు షాహిద్ అలీని లంచం అడిగాడు. చివరగా ఇద్దరి మధ్య ఆరు వేల రూపాయలకు అంగీకారం కుదిరింది. అయితే దీనిపై షాహిద్ అలీ ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుపై ఎసిబి అధికారులు పక్కా సమాచారంతో రంగంలో దిగి బుధవారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో లాలాగూడ టిఎస్‌ఎస్‌పిడిసిఎల్ కార్యాలయం వద్ద కాపుకాశారు. కాగా లంచం సొమ్ము ఆరు వేల రూపాయ లతో షాహిద్ అలీ కార్యాలయంలోకి వెళ్లి దానిని లైన్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లుకు ఇచ్చాడు. ఈ డబ్బులను వెంకటేశ్వర్లు తీసుకుని తన జేబులో పెట్టుకున్న వెంటనే ఎసిబి అధికారులు రెప్పపాటులో దాడిచేసి పట్టుకున్నారు. అనంతరం వెంకటేశ్వర్లు వద్ద నుంచి ఆరు వేల రూపాయల లంచం సొమ్మును జప్తు చేసి, నిందితుడిని అరెస్టు చేశారు. దీని తరువాత నిందితుడి ని నాంపల్లి ఎసిబి కోర్టులో హాజరు పరిచి న్యాయమూర్తి ఆదేశాల మేరకు రెండు వారాల రి మాండు నిమిత్తం చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా దీని తరువాత ఎసిబి అధికారులు లాలాగూడలోని టిఎస్‌ఎస్‌పిడిసిఎల్ కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. దీంతో అక్కడి ఉద్యోగులు హడలిపోయారు. కాగా సర్కారీ విభాగాల్లో ఎవరైనా లంచాలు అడిగితే వెంటనే 1064కు ఫోన్ చేయాలని ఎసిబి డిజి రవి గుప్తా కోరారు.

# 1,520 మల్టీపర్సస్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులకు నోటిఫికేషన్

**ఆగస్టు 25 నుంచి దరఖాస్తుల స్వీకరణ**

**అర్హులందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: మంత్రి హరీశ్‌రావు సూచన**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 26:** తెలంగాణలో మరో భారీ ఉద్యోగ నోటిఫికేషన్ విడుదలైంది. కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ విభాగంలో 1520 మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులను భర్తీకి వైద్య,ఆరోగ్యశాఖ నోటిఫికేషన్ బుధవారం సాయంత్రం ప్రకటించింది. ఇప్పటికే 1800లు పైగా నర్సింగ్ సిబ్బంది, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీకి శ్రీకారం చుట్టిన సర్కార్... తాజాగా కుటుంబ,ఆరోగ్య సంక్షేమ శాఖ కమిషనర్ విభాగంలో ఖాళీగా ఉన్న మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది.
ఈ పోస్టులకు ఆగస్టు 25 ఉదయం 10.30 గంటల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానించనున్నారు. అర్హులైన అభ్యర్థులు సెప్టెంబర్ 19 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు(ఎంహెచ్‌ఎస్‌ఆర్‌బీ) ద్వారా ఈ పోస్టులను భర్తీ చేస్తారు. ఈ మేరకు నోటిఫికేషన్‌కు సంబంధించిన వివరాలను ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు ట్విట్టర్‌లో పంచుకున్నారు. వైద్య ఆరోగ్య శాఖలో కొలువుల జాతర కొనసాగుతుందని రాసుకొచ్చారు. అర్హులందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. జోన్ల వారీగా, రిజర్వేషన్ల వారీగా ఎన్ని పోస్టులు ఖాళీలు ఉన్నాయో జారీ అయిన నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. నోటిఫికేషన్‌లో ముఖ్య అంశాలు ఇలా ఉన్నాయి. అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర నర్సెస్,మిడ్‌వైఫ్ కౌన్సిల్ గుర్తింపు పొందిన సంస్థలో మల్టీపర్పస్ హెల్త్ వర్కర్(మహిళ)ట్రైనింగ్ కోర్సు పాసై ఉండాలి. లేదంటే ఇంటర్ వొకేషనల్ మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్(ఫిమేల్) ట్రైనింగ్ కోర్సును అభ్యసించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏడాది పాటు క్లినికల్ ట్రైనింగ్ చేసి ఉండాలి.
అభ్యర్థుల వయసు 2023 జులై1 నాటికి 18 నుంచి 44 ఏళ్లు మించరాదు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఈడబ్ల్యుఎస్ అభ్యర్థులకు ఐదేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు, ఎక్స్‌సర్వీస్‌మెన్, ఎన్‌సీసి సర్టిఫికేట్ ఉన్నవారికి మూడేళ్లు చొప్పున వయో పరిమితి సడలింపు కల్పించారు. హెల్త్ అసిస్టెంట్ పోస్టులకు ఎంపికైన వారికి వేతన స్కేలు నెలకు రూ.31,040-92,050గా నిర్ణయించారు. ఆన్‌లైన్ దరఖాస్తు రుసుం రూ.500, దానికి అదనంగా ప్రాసెసింగ్ ఫీజు రూ.200ల చొప్పున చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ,బీసీ,ఈడబ్ల్యుఎస్,దివ్యాంగులు,ఎక్స్ సర్వీస్‌మెన్‌లతో పాటు 18-44 ఏళ్లు కలిగిన నిరుద్యోగ కేటగిరీ అభ్యర్థులకు ప్రాసెసింగ్ ఫీజు నుంచి మినహాయింపు ఉంది. హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్‌లను ప్రాథమికంగా పరీక్ష కేంద్రాలుగా నిర్ణయించారు.

# పిఎం కిసాన్‌లో భారీ కుంభకోణం

**14.28 లక్షల మంది అనర్హులకు రూ.1,754 కోట్ల పంపిణీ**

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం నిధుల పంపిణీలో భారీ కుంభకోణం జరిగింది.
ఒక్క మహారాష్ట్రలో 14.28 లక్షల మంది అనర్హులకు 1,754 కోట్ల రూపాయలను పంపిణీ చేసినట్లు కేంద్రం గుర్తించింది. వీరందరికీ వ్యవసాయ భూమి లేకుండానే పిఎం కిసాన్ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు.
మరికొందరు నిబంధనలకు విరుద్ధంగా ఆదాయపు పన్ను చెల్లిస్తున్న వారు ఉన్నారు. దీంతో రంగంలోకి దిగిన కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అనర్హులకు పంపిణీ చేసిన మొత్తం సొమ్మును రికవరీ చేయడం ప్రారంభించింది. అయితే రికవరీ డ్రైవ్ నిర్వహిస్తున్నా కొందరు రాజకీయ నాయకుల నుండి సహాయ సహకారాలు లేకపోవడంతో రికవరీ చేయడంలో ఒకింత జాప్యం జరుగుతోందని అధికారులు చెబుతున్నారు. రికవరీ నిమిత్తం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించగా ఇప్పటి వరకూ 1.04 లక్షల మంది అనర్హుల వద్ద నుండి 93.21 కోట్ల రూపాయలను రికవరీ చేసింది.
కేంద్ర ప్రభుత్వం 100 శాతం నిధులతో భూమి కలిగి అర్హులైన రైతులకు మూడు సమాన వాయిదాలలో సంవత్సరానికి 6 వేల రూపాయలను వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేస్తోంది.
ఈ నేపథ్యంలో కొందరు అధికారులు, అనర్హులతో చేతులు కలిపి ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకాన్ని పక్కదారి పట్టించారు. అయితే ఈ కేవైసీ విధిగా రైతులు చేయాలనే నిబంధన విధించడంతో ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చింది.



# సంక్షేమానికి చిరునామా తెలంగాణ

**43,81,338కి చేరిన పెన్షన్లు**

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** సంక్షేమానికి తెలంగాణ చిరునామాగా మారింది. పెన్షన్లను భారీగా పెంచిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే. ఈ మేరకు వీటి వివరాలను బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో వెల్లడించింది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అత్యంత బలహీన వర్గాలను ఆదుకునేందుకు 2014 నవంబరులో ఆసరా పెన్షన్ పథకాన్ని ప్రారంభించింది. వృద్ధులు, దివ్యాంగులు, ఎయిడ్స్ బాధితులు, నేత, కల్లుగీత, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, ఫైలేరియా, డయాలసిస్ బాధితులకు ష్షెన్లను ఇస్తోంది. అలాగే వృధ్యాప్యపు పెన్షన్లకు వయోపరిమితిని 65 నుండి 57 సంవత్సరాలకు తగ్గించడంతో అదనంగా మరో 10 లక్షల మందికి లబ్ధి చేకూరింది. పెన్షన్లకు గాను నెలకు 976.42 కోట్ల రూపాయలను అందిస్తోంది. తెలంగాణ ఏర్పడేనాటికి 28,47,855 మంది లబ్ధిదారులు ఉండగా, గత నెలాఖరు నాటికి వీటి సంఖ్య 43,81,338కి పెరిగింది. నెలవారీగా ఇచ్చే పెన్షన్ మొత్తాన్ని కూడా దశల వారీగా పెంచింది. గతంలో వివిధ వర్గాల వారికి పెన్షన్ల కింద 200 రూపాయలు ఇస్తుండగా, తెలంగాణ ఏర్పడిన తదుపరి దాన్ని 2,016 రూపాయలకు, దివ్యాంగులకు 3,016 రూపాయలకు పెంచింది. అలాగే 2014లో పెన్షన్ల కింద నెలకు 67.47 కోట్ల రూపాయలు మాత్రమే ఇచ్చేవారు. నేడు అది 976.42 కోట్లకు పెరిగింది. పెన్షన్ల కింద 2014 నుండి ఇప్పటి వరకూ 58,696.25 కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. ఇప్పుడు దివ్యాంగులకు పెంచిన 4,016 రూపాయలతో పెన్షన్ల మొత్తం 11,712.24 కోట్ల రూపాయలకు చేరుతుంది. దివ్యాంగులకు 3,016 రూపాయల నుండి 4,016 రూపాయలు ప్రభుత్వం పెంచింది. రాష్ట్రం ఏర్పడకుముందు 3.57 లక్షల మందికి నెలకు 500 రూపాయల చొప్పున 17 కోట్ల రూపాయలు అందగా, స్వయం పాలనలో వాటి సంఖ్య 5,11,656కు పెరిగింది. కర్నాటకలో 1,100, రాజస్థాన్‌లో 750, చత్తీస్‌గఢ్, బీహార్‌లో 500, మహారాష్ట్ర, ఎంపిలో 300, యుపి, తమిళనాడులో 1,000, ఎపిలో 3000, మిజోరంలో 100. ఒడిశాలో 200, జార్ఖండ్‌లో 700 ఇస్తుండగా, 4,016 రూపాయలు చొప్పున అత్యధిక పెన్షన్ ఇస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని ప్రభుత్వం వెల్లడించింది.

# గజ్వేల్‌లో మారని ప్రజల బతుకులు

- కెసిఆర్ అక్కడి నుండి వెళ్లిపోతున్నారు
- కాంగ్రెస్ అభ్యర్థి నర్సారెడ్డికి అవకాశం ఇవ్వండి: విహెచ్

**గజ్వేల్, జులై 26, ప్రభాతవార్త:** గజ్వేల్ నియోజకవర్గంలో మారింది రోడ్లు కానీ ప్రజల బతుకులు కాదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ రాజ్యసభ సభ్యులు వి.హన్మంతరావు విమర్శించారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సా రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు కాబట్టే గజ్వేల్ నుండి వెళ్ళిపోతున్నారన్నారు. దళితబంధులో 30 శాతం, డబుల్ బెడ్ ఇళ్లలో 20 శాతం బిఆర్‌ఎస్ నేతలకు కమిషన్ల రూపంలో వెళ్తున్నాయన్నారు. దేశంలోనే నెంబర్-1 అవినీతిపరుడు సిఎం కెసిఆర్ అన్నారు. రాహుల్‌గాంధీ పాదయాత్రతో పేదలు, రైతులకు దగ్గరయ్యారని, తెలంగాణ రాష్ట్రంలో బిసి, మహిళా గర్జన కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టబోతున్నామన్నారు. ధరణి వచ్చాక పేదల భూములన్నీ కెసిఆర్ లాక్కున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ధరణి పోర్టల్‌ను ఎత్తివేస్తామన్నారు. బిసిలకు న్యాయం చేయని బిజెపి, తెలంగాణలో బిసి అభ్యర్థిని ముఖ్యమంత్రిగా ప్రకటిస్తామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇవ్వకపోతే మీ పరిస్థితి ఏమిటనేది ఆలోచన చేయాలన్నారు. గజ్వేల్ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి నర్సా రెడ్డికి అవకాశం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో ముంచడం కాదని ఎవరిని ముంచాలో ప్రజలు నిర్ణయిస్తారన్నారు. అంతకుముందు గజ్వేల్ మండల పరిధిలోని రామచంద్రాపురంలో తూంకుంట నర్సా రెడ్డి నిర్వహిస్తున్న గజ్వేల్ ఆత్మగౌరవ యాత్ర 10వ రోజుకు చేరుకోగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, కాంగ్రెస్ పార్టీ బిసిసెల్ ఉపాధ్యక్షుడు గుంటుకు శ్రీనివాస్, కొడకండ్ల మాజీ ఎంపిటిసి ఆంజనేయులుయాదవ్, మైనార్టీ నాయకులు వాహెద్, క్యాసారం బాబా, నేత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వి.హన్మంతరావు

# నకిలీ లైసెన్స్‌తో ప్రమాదకర ఔషధాల విక్రయం

- టిఎస్ నాబ్‌కు పట్టుబడిన ముగ్గురు కేటుగాళ్లు

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** సర్కారు నుంచి ఎలాంటి లైసెన్స్ లేకుండానే నకిలీ లైసెన్స్‌తో ప్రమాదకర ఔషధాలను అమ్ముతున్న ముగ్గురు కేటుగాళ్లను తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టిఎస్ నాబ్) అధికారులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి పెద్దఎత్తున నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో వాడాల్సి న ప్రమాదకరమైన ఔషధాలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టిఎస్ నాబ్ ఎస్‌పి గుమ్మి చక్రవర్తి బుధవారం మీడియాకు వెల్లడించారు. నగరంలోని మ ల్కాజిగిరికి చెందిన సుశీల్ కుమార్ మిశ్రా (39), అతని భార్య నేహా చింతామన్‌రావ్ భగవత్ (33)లు ఏఎస్ ఎంటర్ ప్రైజెస్ పేరిట నకిలీ ఔషధ లైసెన్స్ పొంది నిపుణులైన వైద్యులు వాడాల్సిన ప్రమాదకరమైన ఔషధాలను ఢిల్లీలో తమకు తెలిసిన వ్యక్తి ఉదయ్‌కిరణ్ (33) (ఇతను పాతబస్తీలోని చాంద్రాయణగుట్టకు చెందినవాడు, ఇతను ప్రైవేటు ఫార్మాలో మేనేజర్‌గా వున్నాడు))తో కలిసి ఒకేసారి పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి వాటిని హైదరాబాద్‌లో తమకు తెలిసిన చిన్నపాటి ఆసుపత్రులతో పాటు మాదకద్రవ్యాలకు అలవాటుపడిన ఇంకొందరు వ్యక్తులకు అధిక ధరలకు అమ్మసాగారు. ఈ ప్రమాదకర ఔషధాలు ఇంజక్షన్ల రూపంలో, ట్యాబెట్ల రూపంలో వున్నా యి. ఒక రకంగా చెప్పాలంటే ఈ మందులు మాదకద్రవ్యాల మాదిరిగా పనిచేస్తాయి. మానసిక రోగులకు కాస్త ఉపశమనం కలిగించేందుకు, లేదా ఆపరేషన్ల సందర్భంగా, తీవ్రంగా గాయాలపాలైన వారికి వైద్య సేవల సందర్భంగా ఈ మందులను మోతాదు ప్రకారం వాడుతుంటారు. నిపుణులైన వైద్యుల సిఫార్సు లేదా వారి పర్యవేక్షణ లేకుండా ఎవరు పడితే వారు వాడితే ప్రాణాలకు ప్రమాదం వుంటుంది. అయితే సుశీల్‌కుమార్ దంపతులు, ఉదయ్ కిరణ్‌లు కలిసి వీటిని రైతుబజార్‌లో కూరగాయల మాదిరిగా అమ్మసాగారు. దీనిపై పక్కా సమాచారం అందుకున్న టిఎస్ నాబ్ ఇన్‌స్పెక్టర్ రమేష్ రెడ్డి నేతృత్వంలోని పోలీసు బృందం బుధవారం ఉదయం మల్కాజిగిరి పోలీసులతో కలిసి దాడిచేసి ముగ్గురిని అరెస్టు చేసింది. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి ఇంజక్షన్ల రూపంలో వున్న 10 ఎంఎల్ 225 ఫెంటానిల్ సిట్రేట్ మం దు, 2 ఎంఎల్ ఫెంటానిల్ ఇం క్షన్లు 3040, 1 ఎంఎల్ మోర్ఫిన్ సల్ఫేట్ ఇంజక్షన్లు 530, మూడు వేల మోర్ఫిన్ ట్యాబ్లెట్లు (30 ఎంజి), 10 ఎంజి మిడాజోలం 40 ఇంజక్షన్లు, కోడిన్ ఫాస్పెట్ ట్యాబ్లెట్లు 20 పట్టుబడ్డాయి. పట్టుబడ్డ నిందితులపై ఎన్‌డిపిఎస్ చట్టం కింద కేసులు నమోదు చేశారు. కాగా ఈ తరహా ప్రమాదకర ఔషధా ల విషయంలో యువకులు జాగ్రత్తగా వుండాలని ఎస్‌పి గుమ్మి చక్రవర్తి కోరారు. వీటికి సంబంధించిన సమాచారం వుంటే పోలీసులకు లేదా టిఎస్‌నాబ్ నంబర్ 8712661111కు తెలపాలని ఆయన కోరారు.

## భారీ వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండండి

### ఎస్‌పిలు, కమిషనర్లతో డిజిపి వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రానున్న 48 గంటల్లో భారీ వర్షాలు కురిసే వీలుందని వాతావరణ శాఖ వెల్లడించడంతో ఈ విషయంలో జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లు అప్రమత్తంగా వుండాలని డిజిపి అంజనీ కుమార్ ఆదేశించారు. వరద ముంపు వున్న ప్రాంతా లలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు పౌర యంత్రాంగంతో సమన్వయం తో మెలగాలని ఆయన కోరారు. బుధవారం రాత్రి డిజిపి కార్యాలయం నుంచి ఆయన ఎస్‌పి లు, పోలీసు కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాలో ఇప్పటి వరకు వరదల వల్ల తలెత్తిన పరిస్థితులను తెలుసుకున్నారు. రానున్న 48 గంటల వ్యవధిలో భారీ వర్షాలు కురిసే వీలుండడంతో జిల్లా పోలీసులు అప్రమత్తంగా వుండాలని, ప్రజలకు అందుబాటులో వుండాలని, డయల్ 100కు వెంటనే స్పందించాలని కోరారు. గురువారం నాడు దాదాపు ఎనిమిది జిల్లాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే వీలు దని వాతావరణ శాఖ నుంచి అందిన సమాచారం చెబుతోందని ఆయన తెలిపారు. ఈశాన్య తెలంగాణ నుంచి తూర్పు తెలంగాణ వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం వుందని డిజిపి తెలిపారు. వరదల వల్ల తెగిపోయిన రోడ్ల వద్ద, వరద ఉధృతంగా ప్రవహించే కాలువలు, కాజ్ వేల వద్ద ప్రజలు వెళ్లకుండా చూడాలని, ఆ ప్రాంతాలలో బారికేడ్లను ఏర్పాటు చేయాలని డిజిపి ఆదేశించారు. ఈ ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా వుండేందుకు వాహనాలను సురక్షిత ప్రాంతాల గుండా మళ్లించాలని ఆయన సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వరదల వల్ల ఇబ్బందులు తలెత్తకుండా అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతా లకు తరలించడం జరిగిందని డిజిపి తెలిపారు.



సినారె పురస్కారగ్రహీతలు శివారెడ్డి, శైలజ, రంగారావులతో దామోదర్‌గుప్తా, దైవజ్ఞశర్మ, ఆమని, మహ్మద్‌రఫీ తదితరులు

## అవార్డులకే వన్నె తెచ్చిన సినారె

### రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా

### ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ఎస్‌పి శైలజ, పొత్తూరి రంగారావుకు సినారె పురస్కారాల ప్రదానం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జులై 26, ప్రభాతవార్త :** జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, పద్మవిభూషణ్ డా. సి.నారాయణరెడ్డి అవార్డులకే గౌరవం, వన్నె తెచ్చే మహోన్నత వ్యక్తి అని, ఆయన పేరున అవార్డులు పొందిన స్వీకర్తలు అందుకు తగిన వ్యక్తులే నని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా అన్నారు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సీల్‌వెల్ కార్పొరేషన్, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ, నివేదిక ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో డా. సి.నారాయణరెడ్డి 92వ జయంతి వేడుకలు; పలువురు ప్రముఖులకు డా. సినారె పురస్కారాల ప్రదానోత్సవం, సీల్‌వెల్ సినీసుస్వరాలు శీర్షికన నవరస గాయని ఆమని నేతృత్వంలో వర్ధమాన గాయకులచే భలేమంచిరోజు పేరున దాశరథి, సినారెల అలనాటి ఆణిముత్యాల్లాంటి పాటలతో చిత్రగీతమాలిక కార్యక్రమాలు బుధవారం ఉదయం 9నుండి రాత్రి 9గంటల వరకు పెద్దయెత్తున నిర్వహించారు. సరస్వతి ఉపాసకుడు దైవజ్ఞశర్మ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా, విశిష్ట అతిథులుగా శృతిలయ వ్యవస్థాపక కార్యదర్శి ఆమని, సుభాష్, తాటికొండ పట్టాభి, మహ్మద్‌రఫీ, సతీష్‌రెడ్డి, కుసుమ భోగరాజు, శ్రీనివాస్ తదితరులు డా. సినారె చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించి, జ్యోతిప్రకాసనం చేసి అనంతరం ప్రముఖ కవి, తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డికి సినారె ఉత్తమ సాహితీ పురస్కారం; ప్రముఖ నేపథ్యగాయని ఎస్.పి.శైలజకు సినారె మెలోడి క్వీన్ పురస్కారం; సినీరంగం ప్రముఖుడు పొత్తూరి రంగారావుకు సినారె కళావిరాట్ పురస్కారంతో సత్కరించారు.

చివరిగా పురస్కార స్వీకర్తలు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి తన స్పందనలో సినారెతో తమ అనుబంధం, ఆయన గొప్పదనం వివరిస్తూ అంతటి బహుముఖీన విశిష్టమైన వ్యక్తి మళ్లీ పుట్టే అవకాశమే లేదని, రాసిన పుస్తకాలకు లెక్కేలేదని, కేవలం గొప్ప కవిత్వ సినీగేయాలతో 7 సంపుటాలే అచ్చువేయబడ్డాయని, అయితే ఆయన పాటల కు జాతీయ అవార్డు రాకపోవడం శోచనీయమని, ఏదియేమైనా సినారె సినారేనని కొనియాడారు. ఎస్.పి.శైలజ సినారె అవార్డు తీసుకోవడం తన అదృష్టమని, తానెక్కడ కనిపించినా శైలజా అని కాక జోలాజోలమ్మ అని ఆత్మీయంగా పిలిచేవారని, ఆయన కట్టు, ఆహార్యం, వ్యవహారశైలి, పాటలు ఎవ్వరికీరావని, నడిచొచ్చే మహాకవిత్వం నారాయణరెడ్డి అని కొనియాడుతూ ఆయన పాటలకు జాతీయ అవార్డు రాకపోవడం బాధాకరమన్నారు. పొత్తూరి రంగారావులు సినారె అవార్డు తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని, ఎన్నటికీ మరచిపోలేనిదన్నారు.

# వరదగోడు పట్టని తెలంగాణ ప్రభుత్వం

### మంత్రి కెటిఆర్ పుట్టినరోజు మోజులో ప్రజలను మరిచారు

### జిహెచ్ఎంసిని శుక్రవారం ముట్టడిస్తాం: టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం గత 9 యేళ్లుగా వరద నివారణకు మౌళిక సౌకర్యాలు కలిపించే ఏ నిర్మాణాలు అభివృద్ధి చేయకపోవడంతో నగరం నరకంగా మారిందని అయినా ప్రజల వరదగోడు పట్టించుకోవడంలేదని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లో బుధవారం మీడియాతో మాట్లాడుతూ హైదరాబాద్‌ను డల్లాస్, ఒలిపింక్ ఇస్తాంబుల్ చేస్తానని ప్రగల్భాలు పలికిన కెసిఆర్ కెటిఆర్ హైదరాబాద్‌ను నరకకూపంగా మార్చారని వ్యాఖ్యానించారు. శుక్రవారం జిహెచ్ ఎంసిని ముట్టడిస్తామని హెచ్చరించారు. నగరంలో భారీవర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి మండిపడ్డారు.

గత వారం రోజులుగా వరదలతో ప్రజలు అతలాకుతలం అవుతుంటే ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రి కెటిఆర్ గానీ ఏలాంటి జాగ్రత చర్యలు తీసుకోవడంలేదన్నారు. కెటిఆర్ పుట్టిన మోజులో ఉండి ప్రజలను మరిచిపోయారని ఎద్దేవా చేశారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం కనీసం సమీక్ష చేయడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజులుగా భారీ వర్షంతో రాష్ట్రం అల్లకల్లోలంగా మారింది. తీవ్రవర్షాలు ఉంటాయని వాతావరణశాఖ హెచ్చరించినా ఏలాంటి జాగ్రత తీసుకోలేదు అని ఆయన అన్నారు. ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. గంటలకొద్ది రోడ్లపై కష్టాలు పడుతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు.వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా వుండాలని రేవంత్ కోరారు. పాతభవనాల్లో వుండే వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆయన కోరారు.

పాతగోడలు కూలే అవకాశం వుందని ఆయన చెప్పారు. నాలాలు వరద ప్రాంతాలకు వెళ్ళకూడదని ఆయన సూచించారు. పిల్లలను బయటకు పంపరాదని ఆయన కోరారు. రాష్ట్రంలో గత తొమ్మిదేళ్ళుగా భారీ వర్షాలతో ప్రాణనష్టం ఆస్థి నష్టం పంటనష్టం కలుగుతున్నా వాటి నివారణకు ఏలాంటి చర్య తీసుకోకుండా నిర్లిప్తంగా కెసిఆర్ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ఆయన ఆరోపించారు. బుధవారం గురువారం ప్రజల సమస్యలు తీర్చాలని లేదంటే శుక్రవారం గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ కార్యాలయంను ముట్టడిస్తామని రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

# భద్రాచలం వద్ద ప్రమాదకరస్థాయిలో గోదావరి

## వేర్వేరు చోట్ల వరదల్లో ఇద్దరు గల్లంతు

**భద్రాచలం, ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా ఎడతెరుపు లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి పరివాహక ప్రాంతాలన్ని రికార్డు స్థాయిలో వర్షాలు కురిసి వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తూ గోదావరి నదిలోకి చేరుతున్నాయి. వీటికి తోడు గోదావరి ఉపనదులు అయిన తాలిపేరు ప్రాజెక్టు నుండి 25 గేట్లు తెరిచి 2లక్షల క్యూసెక్కుల నీటిని 25 గేట్లు తెరిచి గోదావరిలోకి విడుదల చేశారు. అదేవిధంగా లక్ష్మీబ్యారేజీ మేడిగడ్డ వద్ద 75 గేట్లు ఎత్తి 5,11,080 క్యూసెక్కుల నీటిని దిగువ భాగానికి ప్రవహిస్తుంది. ఈ విధంగా గోదావరి నది బేసిన్‌లో ఉన్న అన్ని ప్రాజెక్టులు రికార్డు స్థాయిలో నిండిపోవడంతో గేట్లను తెరిచి లక్షలాది క్యూసెక్కుల నీరు గోదావరిలోనికి విడుదల చేయడంతో భద్రాచలం వద్ద గోదావరి నది ఉగ్రరూపాన్ని దాల్చి ప్రవహిస్తుంది. దీంతో ఏజెన్సీ వ్యాప్తంగా అనేక జాతీయ రహదారులపైకి వరద నీరు చేరుకుని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గత వారం రోజుల నుండి గోదావరి దోబూచులాడుతూ బుధవారం ప్రమాదస్థాయికి ప్రవహించడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గోదావరి వరద మొదటి ప్రమాద హెచ్చరిక దాటడంతో జిల్లా అదికారులు మొత్తం అప్రమత్తమై లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. గోదావరి నది పరివాహక ప్రాంతం మొత్తం పోలీసు పహారా పెట్టి ప్రజలు ఎవ్వరూ అటు వైపు వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. భద్రాచలం పట్టణంలో కురుస్తున్న భారీ వర్షపు నీటిని, మురుగునీటిని కరకట్ట వద్ద ఉన్న స్లూయిస్‌ల దగ్గర భారీ మోటార్‌లను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు గోదావరి లోనికి డంప్ చేస్తున్నారు. దీంతో పట్టణ ప్రజలు ముంపు భారీన పడకుండా కాపాడుతున్నారు.



భద్రాచలం వద్ద పెరిగిన గోదావరి నీటి మట్టం

### వేరువేరు చోట్ల వరదల్లో ఇద్దరు వ్యక్తులు గల్లంతు

భద్రాద్రికొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలో పాములేరు వాగు పొంగి ప్రవహించడంతో చాపరాళ్ళపల్లి గ్రామం నుండి కుమ్మరపాడు గ్రామంకు వెళ్ళే రహదారిపై వరద నీరు భారీ స్థాయిలో ప్రవాహించింది. ఇట్టి నీటిప్రవాహాన్ని లెక్కచేయకుండా .. అధికారుల సూచనలను పట్టించుకోకుండా నీటి ప్రవాహంలో ఒకరినొకరు తోడుగా పట్టుకుని దాటుటకు ప్రయత్నించారు. ఈ వరద ప్రవాహంలో ఇద్దరు మహిళలు గల్లంతు అయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పామిలేరువాగుల వరద ప్రవాహానికి కొట్టుకుపోయిన ఇద్దరు మహిళలు తల్లికూతుర్లని, కుమార్తె కుర్సం జ్యోతిని స్థానికులు కాపాడి ఒడ్డుకు తీసుకువచ్చారు. కానీ తల్లి కుంజా సీతమ్మ (45) వరద ప్రవాహంలో కొట్టుకుపోయినట్లు స్థానికులు తెలిపారు.అధికారులు ఆమె కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టిన ఎటువంటి ఆచూకీ తెలియలేదని అదికారులు తెలియజేశారు. మరొక సంఘటనలో ములుగు జిల్లా వెంకటాపురం మండలం బోధపురం పంచాయతీలో గల సీతాపురం గ్రామానికి చెందిన బొగ్గులబండి (70) అనే వ్యక్తి చేపలవేట కోసం మంగళవారం పెద్దవాగు వద్దకు వెళ్ళాడు. గాలాలతో వాగులో దిగి చేపలు వేటాడేందుకు ప్రయత్నిస్తుండగా వాగు ఉధృతి ఒక్కసారిగా పెరగడంతో ప్రవహానికి కొట్టుకుపోయాడు.

# జలదిగ్బంధంలో గ్రామాలు, కాలనీలు

### నిలిచిపోయిన విద్యుత్ సరఫరా

### అంధకారంలో బిక్కుబిక్కుమంటున్న స్థానికులు

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా ఏకధాటిన వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పలు గ్రామాలు, కాలనీలు జల దిగ్బంధంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఇళ్లలోకి భారీగా వరద నీరు చేరడంతో బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నారు. వివిధ ప్రాంతాల్లో ఎడతెరిపి లేని వర్షాలకు ఇళ్లు కూలుతున్నాయి. పలు గ్రామాలు, కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయ అంధకారం అలముకున్నాయి. కాల్వలు, చెరువులకు గండ్లు, పడి రోడ్లు, రహదారి మార్గాల్లోకి వరద నీరు ప్రవహించడంతో పలు చోట్ల రాకపోలు బంద్ అయ్యాయి. వివిధ గ్రామాలు, ఏజెన్సీలోని గూడాలతో లింక్ తెలిగిపోయింది. వీటితో జన జీవనం అస్తవ్యస్థమైంది. భారీ వర్షాలు కురుస్తుండటంతో జగ్గయ్యపేట్ మున్నేరుకు వరద ప్రవాహం పెరిగింది. నిముష నిముషానికి వరద ఉధృతి పెరుగుతుండడంతో మున్నేరు బ్రిడ్జిపై రాకపోకలు బంద్ చేశారు. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వరంగల్, హైదరాబాద్, భద్రాచలం తదితర చోట్ల లోతట్టు ప్రాంతాలు, ఇళ్లలోకి వరద నీరు భారీగా చేరడంతో ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, పోలీస్‌లు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. అలాగే హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలో పిడుగు పాటుకు 25 గొర్రెలు చనిపోయాయి. మరోవైపు రాష్ట్రంతో పాటు, ఎగువున కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరి ఉగ్రరూపం దాల్చింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో వరద ముంపునకు వరి, పత్తి, సోయా, కంది, కూరగాయలు తదితర పంటలు గురయ్యాయి. మొన్నటి వరకూ వర్షాలు పడాయో లేదోనని ఆందోళన చెందిన రైతులకు ప్రస్తుం భారీగా కురుస్తునన వానలతో పంటల సాగు పరిస్థితి ఏమిటనే ఆందోళనలో కొట్టుమిట్టాడుతున్నారు.



## చికోటి ప్రవీణ్‌కు ముందస్తు బెయిల్

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** పాతబస్తీలోని లాల్‌దర్వాజ అమ్మవారి దేవాలయంలో బోనాల జాతరలో లైసెన్స్ లేకుండా ముగ్గురు ప్రైవేట్ గన్‌మెన్లతో హల్‌చల్ చేసిన ఘటనలో క్యాసినో కింగ్‌గా పేరొందిన చీకోటి ప్రవీణ్‌కు నాంపల్లి కోర్టు బుధవారం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో చీకోటి ప్రవీణ్ వద్ద గన్ మెన్‌లుగా వున్న ముగ్గురు విశ్రాంత సైనికులను ఛత్రినాక పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించడం తెలిసిందే. అయితే ఆ సమయంలో ప్రవీణ్ తృటిలో తప్పిం చుకుని పారిపోయాడు. ఓవైపు అతని కోసం పోలీసులు గాలిస్తుండగా అతని తరపు న్యాయవాది నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేసి ముందస్తు బెయిల్ పొందారు. దీంతో ఈ కేసులో చీకోటికి ఊరట లభించినట్లయ్యింది. అయితే ఈ కేసులో చీకోటికి ముందస్తు బెయిల్ లభించినా పోలీసులు అతనిపై మరో కేసు నమోదు చేసే వీ లుందని సమాచారం. ఇదే సమయంలో ప్రతీవారం పోలీసు స్టేషన్‌లో సంతకం చేయించుకనే నిబంధన అమలుచేసే వీలుంది.

## సేవా భారతికి కంప్యూటర్లు విరాళం ఇచ్చిన ఎస్‌బిఐ



**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద ఎస్‌బిఐ సేవా భారతి సంస్థకు 20 కంప్యూటర్లను విరాళంగా ఇచ్చింది. ఈ మేరకు హైదరాబాద్ సర్కిల్ ఎస్‌బిఐ జిఎం మంజుశర్మ బుధవారం సేవా భారతి తరపున కుల్దీప్ సక్సేనాకు ఈ కంప్యూటర్లను అంద చేసింది. ఈ సందర్భంగా మంజుశర్మ మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాలకు ఎస్‌బిఐ కట్టుబడి ఉందన్నారు. అణగారిన వర్గాల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్న సంస్థగా తెలిపారు. ఈ సందర్భంగా సక్సేనా ఎస్‌బిఐకు కృతజ్ఞతలు తెలిపారు. నిరాశ్రయులకు సేవా భారతి అండగా ఉందని చెప్పారు. విద్య, వసతి, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ద్వారా బాలురు, బాలికలు, అనాధలకు విద్య, వైద్యం తదితర కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం జితేంద్రకుమార్‌శర్మ, ఎస్‌బిఐఎల్ సికింద్రాబాద్ డైరక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏడుగురు డిఎస్‌పిల బదలీ

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పలు ప్రాంతాలలో పనిచేస్తున్న ఏడుగురు డిఎస్‌పిలను బదిలీ చేస్తూ డిజిపి అంజనీ కుమార్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 31 లోగా ఎన్నికల నియమావళి ప్రకారం బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించిన నేపథ్యంలో గత పది రోజులుగా పెద్ద ఎత్తున బదిలీ ప్రక్రియ కొనసాగుతోంది. ఒకే జిల్లాలో మూడేళ్ల పాటు పనిచేసిన డిఎస్పీలను,స్వంత జిల్లాలో పనిచేస్తున్న వారిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రెండు రోజుల్లో మరిన్ని బదిలీలు జరిగే అవకాశాలు ఉన్నాయి.

## కెనరా బ్యాంక్ నికర లాభం రూ.3,535 కోట్లు

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** ప్రభుత్వ రంగ సంస్థ కెనరా బ్యాంక్ నికర లాభం 3,535 కోట్ల రూపాయలుగా ఉంది. జూన్ నెలతో ముగిసిన 2023-24 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికి గాను ప్రోత్సాహకర ఫలితాలను ప్రకటించింది. ఈ మేరకు దీనికి సంబంధించిన నివేదికను బ్యాంక్ ఎండి కె సత్యన్నారాయణరాజు విడుదల చేశారు. మొండి బకాయిలు తగ్గడంతో పాటు, వడ్డీ ఆదాయం గణనీయంగా పెరగటంతో జూన్ త్రైమాసికంలో నికర లాభం 75 శాతం వృద్ధి చెంది 3,535 కోట్ల రూపాయలుగా నమోదైంది. గడచిన అంటే 2022-23 ఆర్థిక సంవత్సరం జూన్ నెలతో ముగిసిన తొలి త్రైమాసికానికి నికర లాభం 2,022 కోట్ల రూపాయలుగా ఉంది. త్రైమాసిక సమీక్షా కాలంలో బ్యాంక్ మొత్తం ఆదాయం 23,352 కోట్ల రూపాయల నుండి 29,828 కోట్ల రూపాయలకు పెరిగింది. ఇదే కాలంలో వడ్డీ ద్వారా వచ్చే ఆదాయం 18,177 కోట్ల రూపాయల నుండి ఏకంగా 25,004 కోట్ల రూపాయలకు పెరిగింది. నికర వడ్డీ మార్జిన్ (ఎన్‌ఐఎం) కూడా 2.78 శాతం నుండి 3.05 శాతానికి పెరిగింది.

## ఫైవ్‌స్టార్ లెవెల్లో ఓల్డేజ్ హోమ్ నా డ్రీమ్

### చిన్న సినిమాలను ప్రోత్సహించాలి

### ఫిల్మ్ చాంబర్ అధ్యక్ష పోటీలో ఉన్న నిర్మాత కల్యాణ్

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** చిత్ర పరిశ్రమకు సంబంధించి ఫైవ్ స్టార్ లెవెల్లో ఓల్డేజ్ హోమ నిర్మించాలన్నదే తన కల అని నిర్మాతల మండలి మాజీ చైర్మన్ సి కల్యాణ్ తెలిపారు. మొదట నిర్మాతలకు మెడిక్లైమ్ తీసుకురావడంలో కృషి చేసినట్లు చెప్పారు. ఈ నెల 30వ తేదీన జరిగే ఫిల్మ్ చాంబర్ అధ్యక్ష పదవి కోసం పోటీలో ఉన్న సి కల్యాణ్ తన ప్యానెల్ సభ్యులతో కలిసి హైదరాబాద్‌లో బుధవారం మీడియాతో మాట్లాడారు. దర్శకరత్న దాసరి నారాయణరావు బాటలో నిర్మాతగా, నిర్మాతల మండలిలో చిన్న సభ్యుడిగా ఎదగడం నుండి నిర్మాతల సంక్షేమం కోసం రకరకాలుగా ఆదాయాన్ని సమకూర్చడం వరకూ కష్టపడ్డానన్నారు. ఎన్నో ఏళ్ల నుండి మూవీ ఆర్టిస్టుల సమస్యలను, ప్రతీ విభాగం పనితీరును దగ్గర ఉండి గమనిస్తున్నట్లు చెప్పారు. గత కొన్ని ఏళ్ల నుండి ఫిల్మ్ చాంబర్ పరిస్థితులు ఆశాజనకంగా లేవన్నారు. నిర్మాతల మండలి ఆదాయానికి గిల్డ్ అనే గ్రూపు గండి కొట్టిందని వాపోయారు.

గిల్డ్ పేరుతో కొందరు నిర్మాతల రక్తం తాగుతున్నారని ఆరోపించారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమ అంటే కేవలం తెలుగు సినిమా వాళ్లనే కాకుండా మన పక్కన ఉన్న నాలుగు రాష్ట్రాల చిత్ర పరిశ్రమలను కలిపి లీడ్ చేయడానికి అందరం ఆలోచిస్తున్నామని తెలిపారు. అందుకు మన ప్రభుత్వ సహకారంతో నాలుగు రాష్ట్రాల ప్రభుత్వాల సమన్వయంతో పరిశ్రమలకు మంచి చేయాలనే ఆలోచన ఉందని పేర్కొన్నారు. చిన్న సినిమాలను ప్రతీ ఒక్కరూ ప్రోత్సహించాలని, వాటిని నిలుపుదల చేసే కృష్ణానగర్ ఆకలితో అలమటిస్తుందని వ్యాఖ్యానించారు. చిన్న బడ్జెట్ సినిమాలకు థియేటర్లను కేటాయిచాలన్నారు. చిన్న సినిమాలతో పాటు, డిస్ట్రిబ్యూటర్లు అందరూ బాగుండాలనేది తన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మాత నట్టీ కుమార్‌తో పాటు, పలువురు నటులు పాల్గొన్నారు.

# నదుల్లా మారుతున్న రహదారులు



### వరదనీరు వెళ్లే దారులు కనుమరుగు

### అనేకచోట్ల కబ్జాలు, నీరు వెళ్లే అవకాశమున్నచోట పట్టించుకోని అధికారులు

### గంటల తరబడి నిలిపోతున్న వాహనాలు

**హైదరాబాద్, జులై 26, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివారు ప్రాంతాలలో ఈ ఏడాది వర్షాకాలం మొదలయ్యాక వారం రోజులుగా కురుస్తున్న కుంభ వృష్టితో రహ దారులన్నీ నదులను తలపిస్తున్న వైనం సర్కారీ విభాగాల వైఫల్యాలను మరోసారి ఎత్తి చూపింది. వర్షాకాలంలో వానలు పడ్డప్పుడు రహదారులపై నీరు చేరడం సాధా రణమని, ట్రాఫిక్ జాంలు కూడా మామూలేనని అధికారులంటుండడంపై అన్ని వర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వర్షాల వల్ల రహదారులపై వస్తున్న వరద నీరు సాఫీగా వెళ్లేందుకు గతంలో వున్న మార్గాలు కబ్జాలకు గురైనా పట్టించుకోక పోవడం, ఆఖరుకు కొన్నిచోట్ల వర్షం నీరు వెళ్లేందుకు అవకాశం వున్న చోట కూడా పాలకులు, అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వుండడం ఎవరి తప్పిదమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేయసాగారు. ప్రజల ఆగ్రహం ఎలావున్నా వరదనీరు స వ్యంగా వెళ్లే అవకాశం వుండి కూడా తగిన పటిష్టమైన వ్యవస్థను నిర్వహించక పోవడం వల్లే నల్లగొండ చౌరస్తా వద్ద రైల్వే బ్రిడ్జి, అత్తాపూర్ వద్ద మూసీ బ్రిడ్జి పంజాగుట్ట, పివి నర సింహారావు ఫ్లైఓవర్ సహా అనేక రహదారులు చిన్నపాటి వర్షం కురిసినా నిండా మునిగిపోతూ గంటల తరబడి వాహనాలు వెళ్లలేని పరిస్థితి.

హైదరాబాద్ మహా నగరం గురించి ఎంత చెప్పినా తక్కువేనని అందరికి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం చొరవ కారణంగ నగరంలోని అనేక ప్రాంతాలు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం విదితమే. అయితే ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే. రెండవ వైపు వున్న అంశాలు సర్కారీ విభాగాల చేతకానితనం, అడ్డగోలు వైఖరి వంటివి అనేకం వున్నాయి. జంట నగరాల అభివృద్ధికి సర్కారు చేబడుతున్న పథకాల అమలులో మంత్రులు లేదా ఉన్నతాధికారులు ప్రత్యక్షంగా పాల్గొనే సమయాలలో తప్పించి మిగతా వేళ ప్రజా సమస్యల గురించి పట్టించుకునే నాథుడు వుండడం లేదని ఏ బస్తీలో అడిగినా అక్కడి ప్రజలు చెబుతుంటారు. ఇక అసలు విషయానికి వస్తే నగరంలో గడచిన మూడేళ్లుగా వరుసగా రోజుల తరబడి కుంభవృష్టి కురుస్తుండడం, ఈ సందర్భంగా వందలాది కాలనీలు నీట మునుగుతుండడం పరిపాటిగా మారి ంది. ఇదే సమయంలో అనేకచోట్ల రహదారులు నదులను తలపిస్తుండడం సాధారణ అంశంగా మారింది. కాలనీలు నీట మునగడం వెనుక అనేక కారణాలు వున్నా రహదారులు నదులను తలపించడం నిజంగా విచిత్రమైన విషయంగా చెప్పాలి. రహదారులపై ఎప్పుడో ఒకప్పుడు వరదనీరు రావడం, కొన్నిసార్లు ఇబ్బం దులు తలెత్తడం మామూలే అయినా ఓ మోస్తరు వర్షాలకు సైతం రోడ్లు నీట మునగడం ఎందుకనేది అధికారులకే తెలియాలి.

నగరంలోని అనేక మార్గాల్లో ఈ పరిస్థితులు నిత్య ప్రక్రియగా మారడం వాహనదారులకు శాపంగా మారింది. ఇటీవల కాలంలో నల్లగొండ చౌరస్తా వద్ద గల మలక్‌పేట్ రైల్వే బ్రిడ్జి కింది భాగంలో భారీ ఎత్తున వర్షం నీరు నిలిచిపోయిన ఉదంతాలు అనేకసార్లు జరిగాయి. ఈ బ్రిడ్జికి అతి సమీ పంలోనే మూసీ నది వుంది. పెద్దనాలా కూడా దీని పక్క నుంచే వెళుతోంది. ఈ ప్రాంతం లోతట్టులో వుండడం.. ఇతర ప్రాంతాల నుంచి వరదనీరు వేగంగా ఇక్కడకు వచ్చి స్వల్ప సమయంలోనే ఈ బ్రిడ్జి కింది భాగం నీట మునుగుతోంది. దీనివల్ల చాదర్‌ఘాట్ నుంచి దిల్‌సుక్‌నగర్ వైపు వెళ్లే రహదారి గంటల తరబడి మూసి వుంచాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. బ్రిడ్జి కిందిభాగం నుంచి పైపులైన్ వేసి మూసీలో కలపాలని అనుకున్నా అది ఇంతవరకు ఆచరణలో అమలు కాలేదు. ఇకనైనా అధికారులు కృషి చేయాల్సి వుంది. ఇక తెలుగుతల్లి చౌరస్తా, లక్‌డికాపూల్, అసెంబ్లీ, ఖైరతాబాద్ చౌరస్తా, రాజ్‌భవన్ ప్రాంతాల్లో భారీవర్షం కురిసిన ప్రతీసారి వరదనీరు భారీగా చేరుతూ ట్రాఫిక్‌ను కుదేలు చేస్తోంది. సమీపంలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజిలో వరద నీరు వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని నిపుణులు సూచించినా ఇది ఆచరణలో అమలు కాలేదు. లంగర్‌హౌజ్ నుంచి రాజేంద్రనగర్ వైపు వెళ్లేందుకు మూసీ నదిపై అత్తాపూర్ వద్ద వున్న బ్రిడ్జి కూడా వరద నీటి సమస్యను తీవ్రంగా చవిచూస్తోంది. చిన్నపాటి వర్షం కురిసినా బ్రిడ్జి మార్గంపై భారీగా వరదనీరు నిలిచిపోతూ వాహనదారులు వెళ్లేందుకు వీల్లేకుండా వుంటోంది. అలాగే విజయవాడ, బెంగళూరు, ముంబయి జాతీయ రహదారులపై అనేకచోట్ల వరదనీరు నిలిచిపోతూ ట్రాఫిక్ సమస్య లకు తావిస్తోంది. జాతీయ రహదారులకు సమీపంలో చెరువులు వుండడంతో అవి నిండిన ప్రతీసారి వరదనీరు రహదారులను ముంచెత్తుతూ వాహన దారులను బెంబేలెత్తిస్తున్నాయి. మూడేళ్ల క్రితం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షాల వల్ల గగన్‌పహాడ్ వద్ద అప్పా చెరువుకు గండిపడి వరదనీరు బెంగళూరు జాతీయ రహదారిని ముంచెత్తడంతో కొన్ని వాహనాలు కొట్టుకుపోగా.. ఐదుగురు మరణించడం సంచలనం రేపింది. వర్షం కురిసిన సమయంలో వరదనీరు సాఫీగా వెళ్లేందుకు గతంలో వున్న మార్గాలను పరిశీలించి వాటిని పునరుద్ధరిస్తే చాలా వరకు సమస్యలు పరిష్కారం అవుతాయి. రాష్ట్రంలో వర్షాకాలం ఇప్పుడే మొదలు కాగా వచ్చే నవంబర్ నెల వరకు వానకాలం వుండనుండడం, ఈ సమయంలో అనేకసార్లు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే వీలుందని వాతావరణ శాఖ చెబుతున్న నేపథ్యంలో సర్కారీ విభాగాలు వరద నీరు సాఫీగా వెళ్లేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

# 'జైలర్' నుంచి 'కవాలి' పాట రిలీజ్



సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం జైలర్.. కళానిధి మారన్ సమర్పణలో సన్ పిక్చర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. ఫస్ట్‌సింగిల్ కావాలయ్యా.. పాట తమిళ వెర్షన్‌లో విడుదలై నేషనల్ వైడ్‌గా అన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌పై టాప్ ట్రెండింగ్‌లో ఉంది.. ఇపుడీ సాంగ్ తెలుగు వెర్షన్‌ను విడుదల చేశారు. అని రుధ్ ఆ పాటను క్యాచీ బీట్స్‌తో కంపోజ్‌చేశారు.. మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్,రమ్యకృష్ణన్, తమన్నాతోపాటు వసంత్ రవి, నాగబాబు, యోగిబాబు, జాఫర్‌సాధిక్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం ఆగస్టు 10న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## మామయ్యతో సినిమా చేయటం చాలా సంతోషాన్నిచ్చింది

**పవన్‌కల్యాణ్, సాయిధరమ్‌తేజ్ కలయికలో సముద్రఖని దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'బ్రో'. పీపుల్ మీడియాఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.త్రివిక్రమ్ శ్రీనివాస్ స్క్రీన్‌ప్లే, డైలాగులు అందిస్తున్నారు. థమన్ సంగీతం సమకూర్చారు. కేతికశర్మ, ప్రియాప్రకాష్ వారియర్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ నెల 28న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈనేపథ్యంలో హీరో సాయిధరమ్‌తేజ్ మీడియాతో మాట్లాడారు.**



**'బ్రో' చేయటం ఎలా ఉంది?**
సినీ పరిశ్రమలో నా కెరీర్ ప్రారంభంలో నన్ను ఎవరైతే సపోర్ట్ చేశారో ఆయనతో (పవన్‌కళ్యాణ్) కలిసి నటించే అవకాశం వచ్చింది. ఇది నన్ను నేను నిరూపించుకునే అవకాశం... కథ కూడవినకుండానే సినిమా చేయటానికి అంగీకరించాను.. మాతృక కూడ చూడలేదు.. ఆ తర్వాత మొత్తం కథ విన్నాక చాలా బాగుందని అనుకున్నాను..ఇది నా కెరీర్‌కి ట్రిబ్యూట్ ఫిల్మ్.. నేను గురువుగా భావించేమాయయ్యతో కలిసి సినిమా చేయటం చాలా సంతోషాన్నిచ్చింది.

**తొలిరోజున సెట్‌లో అడుగుపెట్టినపుడు ఎలా అన్పించింది?**
మొదటి రోజు కంగారు పడ్డాను.. వణికిపోయాను.. మామయ్య పిలిచి ఎందుకురా కంగారు పడుతున్నావు? నేనే కదా అంటూ నా టెన్షన్ అంతా తీసి పక్కనపెట్టారు.. దాంతో వెంటనే సెట్ అయిపోయాను.. సముద్రఖని గారు కూడ చాలా బాగా సపోర్ట్‌చేశారు.

**కథతో పర్సనల్‌గా ఏమైనా కనెక్ట్ అయ్యారా?**
కథ ఒకే సమయానికి యాక్సిడెంట్ జరగలేదు.. అది యాధృచ్ఛికంగా జరిగింది.. టైం విషయంలో మాత్రం కనెక్ట్ అయ్యాను.. ఎందుకంటే నేను కుటుంబంతో సమయం గడపటాన్ని ఇష్టపడతాను. మా అమ్మ, నాన్నతో గానీ రోజులో ఏదొక సమయంల కాసేపైనా గడుపుతాను.. నా దృష్టిలో కుటుంబ సభ్యులు, స్నేహితులతో సమయం గడపటం కంటే విలువైంది ఏదీ లేదు.

**పవన్‌కళ్యాణ్ ఎలాంటి సపోర్ట్ ఇచ్చారు?**
పవన్‌కళ్యాణ్‌గారి సపోర్ట్ నాకు ఈసినిమాకు మాత్రమే కాదు.. నా మొదటి సినిమా నుంచి ఉంది.. మనం ఊపిరి పీల్చుకోవటానికి గాలి ఎలాగైతే ఉందో, ఆయన సపోర్ట్ కూడ నాకు అలాగేఉంది.

**ఈసినిమా ఎలా ఉండబోతోంది?**
ఈసినిమాలో సందేశం ఉంటుంది.. ఈ క్షణంలో బ్రతకడం గురించి చెబుతుంది.. మన కష్టం మనం పడితే అందుకు తగిన ప్రతిఫలం దక్కుతుందని చెబుతుంది.. అదే సమయంలో కామెడీ,రొమాన్స్ ఇలా మిగతా అంశాలన్నీ కావాల్సిన మోతాదులో ఉంటాయి.

# 'భీమా'లో రవి బస్రూర్ జాయిన్

గోపీచంద్, ప్రముఖ కన్నడ దర్శకుడు ఎ.హర్ష దర్శకత్వంలోచేస్తున్న చిత్రం భీమా.. శ్రీసత్యసాయి ఆర్ట్స్ ప్రొడక్షన్‌నెం14గా నిర్మాత కెకె రాధామోహన్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చింది..ఇటీవలే ఈచిత్రానికిన సంబంధించిన కొన్నికీలకమైన



యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ కాకినాడ, రాజానగర్, అద్దరిపేట బీచ్ పరిసర ప్రాంతాల్లో పూర్తి చేశారు.. కెజీఎఫ్ ఫేం రవి బస్రూర్ సంగీతం అందిస్తున్న ఈచిత్రం మ్యూజిక్ సిట్టింగ్స్ తాజాగా ప్రారంభమ య్యాయి.. ఈసందర్భం గా లొకేషన్‌తోపాటు స్టూడియోలోని ఫొటోలను యూనిట్ షేర్ చేసింది.. హీరో గోపీచంద్ ఖాకీ యూనిఫాం లో ఉండగా, మరో ఫొటోలో కంపోజర్ రవి బస్రూర్ స్టూడియోలో కీబోర్డ్‌తో కన్పించారు.

# 'తారకాసుర' సిరీస్

కన్నడలో ఘన విజయం సాధించిన తారకాసుర చిత్రాన్ని అదే పేరుతో తెలుగులో అనువాదం చేస్తూనే.. ఈచిత్రానికి సీక్వెల్‌గా స్ట్రెయిట్ తెలుగు చిత్రానికి శ్రీకారంచుట్టారు బహుముఖ ప్రజ్ఞాశాలి విజయ్ భాస్కర్‌రెడ్డి పాల్యం.. శ్రీజ మూవీస్ పతాకంపై తనే దర్శకుడిగా, ముఖ్యపాత్రధారిగా నిర్మాతగా అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న తారకాసుర2




చిత్రం పటాన్‌చెరులోని జైపాల్ ముదిరాజ్ ఫామ్‌హౌస్‌లో ఘనంగా ప్రారంభమైంది. పూజా కార్యక్రమాల అనంతరం తొలి సన్నివేశానికి పటాన్‌చెరు ఎమ్మెల్యే మహీపాల్‌రెడ్డి కెమెరా స్విచ్చాన్‌చేశారు. జైపాల్ ముదిరాజ్ క్లాప్ ఇచ్చారు.. కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్ గౌరవ దర్శకత్వం వహించారు.. ప్రముఖ కార్టూనిస్టు మల్లిక్, సీనియర్ నటులు హేమసుందర్ తదితరులు హాజరయ్యారు.

# అందరికీ మంచి చేయాలనే ఉద్దేశ్యంతోనే పోటీచేస్తున్నా: నిర్మాత సి.కళ్యాణ్

దాసరిగారి బాటలో నిర్మాతగా, నిర్మాతల మండలిలోచిన్న సభ్యుడిగా ఎదిగానని ప్రముఖ నిర్మాత సి.కళ్యాణ్ అన్నారు.. ఫిల్మ్ ఛాంబర్ ఎన్నికలపై ఆయన మీడియాతో మాట్లాడారు.. నిర్మాత సంక్షేమం కోసం రకరకాలుగా ఆదాయాన్ని సమకూర్చామని, నాలుగు రాష్ట్రాల చిత్ర పరిశ్రమలను కలిసి లీడ్ చేద్దామనుకుంటున్నామని అన్నారు. ఆయా ప్రభుత్వాల సహకారంతో నాలుగు రాష్ట్రాల పరిశ్రమలకు మంచి చేస్తామని అన్నారు.. మొదట నిర్మాతలకు మెడిక్లైమ్ తీసుకొచ్చింది తానే అని అన్నారు.. నిర్మాతల మండలి ఆదాయానికి గిల్డ్ అనే గ్రూపు గండికొట్టిందన్నారు.. గత నాలుగేళ్లలో ఫిల్మ్‌ఛాంబర్ సర్వనాశనం అయ్యిందన్నారు. తాను ఈ దఫా అధ్యక్షుడిగా పోటీ చేయటానికి బలమైన కారణం ఉందన్నారు.. గతంలో దిల్‌రాజు, దామోదరప్రసాద్ వచ్చి డిజిటల్ చార్జీల విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకుంటామని చెబితే విరమించుకున్నానని అన్నారు.. రెండు లక్షల రూపాయలు లేకుండా సినిమా విడుదల ఆగిపోయిన సందర్భాలు నేను ఎదుర్కొన్నానని



అన్నారు. చిన్న సినిమాలు ఆపితే కృష్ణాసాగర్ ఆకలితో అలమటిస్తుందన్నారు..పెద్ద సినిమాలకు ఎక్కువ మంది పనిచేయరని. చిన్ని సినిమాలను బతికించాలన్నారు. ఓటుహక్కు ఉన్నవాళ్లలో 1600 మంది నిర్మాతలున్నారని, ఫిల్మ్ ఛాంబర్‌లో నిర్మాణ సంస్థలకు ఓటు హక్కు ఉందన్నారు. వ్యక్తులకు కాదు. బ్యానర్ తరపున ప్రతినిధి తన ఓటుహక్కును వినియోగించుకుంటారన్నారు. ఎన్నికల్లో పోటీపై దిల్‌రాజును కలిసి మాట్లాడతానని అన్నారు. కార్యక్రమంలో ప్రసన్నకుమార్, అశోక్‌కుమార్, మద్దినేని రమేష్, నట్టి కుమార్, రామసత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.




# 'టిల్లు స్క్వేర్' నుంచి మొదటి పాట



డీజే టిల్లు సినిమాతో అందులోని పాత్రతో యువతకు బాగా దగ్గరైన సిద్ధు. స్టార్‌బాయ్‌గా ఎదిగారు.. ఇపుడు మరొక థ్రిల్లింగ్ ఎంటర్‌టైనర్ టిల్లుస్క్వేర్.. తో వస్తున్నారు.. మరోసారి సిద్ధు జొన్నలగడ్డను టిల్లుగా చూడ బోతున్నారు ప్రేక్షకులు..ఈసారి వినోదం మొదటిదానికంటే రెట్టింపు ఉంటుందని నిర్మాతలు ఇప్పటికే తెలిపారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా పతాకాలపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు.. శ్రీకర స్టూడియోస్ ఈచిత్రాన్ని సమర్పిస్తోంది.. టిల్లు స్క్వేర్ కోసం రామ్ మిరియాల సరికొత్త పాటను స్వరపరచి ఆలపిం చారు.. ఈపాటను బుధవారం సాయంత్రం విడుదల చేశారు. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మరిన్ని వివరాలను త్వరలో తెలియ జేస్తామని మేకర్స్ తెలిపారు.

# 'రుద్రంకోట' సెన్సార్ కంప్లీట్...

సీనియర్ నటి జయలలిత సమర్పకురాలిగా ఓ కీలకపాత్రలో నటిస్తున్న చిత్రం 'రుద్రం కోట'.. ఏఆర్‌కె విజువల్స్ పతాకంపై రాము కోన దర్శకత్వంలో అనిల్ ఆర్కా కండవల్లి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. అనిల్, విభీష, రియా హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇటీవల సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రం ఆగస్టులో స్క్రీన్ మాక్స్ సంస్థ ద్వారా గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమైంది.. హీరో, నిర్మాత అనిల్ ఆర్కా కండవల్లి మాట్లాడారు.. శ్మశాన వాటికలో పెరిగి పెద్దైన ఓ యువకుడి ప్రేమకథే ఈ చిత్రమన్నారు.. భద్రాచలం దగ్గర రుద్రం కోట అనే ఊరి నేపథ్యలో కథ సాగుతుందన్నారు.. ఇప్పటి వరకు ఎవరూ చూపించని అంశాలను ఈ చిత్రంలో రూపొందిస్తున్నా మని అన్నారు. అన్నివర్గాల ప్రేక్షకులను అలరించేలా ఉంటుందన్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు కోటి గారు మా చిత్రానికి మంచి సంగీతం అందించారని అన్నారు. ఆగస్టులో మూవీని విడుదల చేస్తున్నామని తెలిపారు.



# నవ్విస్తుంది.. కంటతడి పెట్టిస్తుంది:

## 'బ్రో' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో పవన్ కళ్యాణ్

పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్, సాయిధరమ్ తేజ్ కలిసి నటించిన చిత్రం 'బ్రో'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై జీ స్టూడియోస్‌తోకలిసి టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.. సముద్రఖని దర్శకత్వం వహిస్తు న్నారు. ఈచిత్రం ఈనెల 28న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈనేపథ్యంతో తాజాగా ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. ముఖ్యఅతిథి పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ, ఇంత అభిమానం, ఇంత ప్రేమనాకు సినిమానే ఇచ్చిందన్నారు.. మీ పట్ల నాకున్న అభిమానం, ప్రేమను నేను మాటల్లో వర్ణించలేనని అన్నారు., మీ ప్రేమ, అభిమానం నాలోఅణువణువునా



ఉంటాయన్నారు.. ఈచిత్రం చాలా ప్రత్యేకమైందని,నేను త్రివిక్రమ్‌గారు ఎక్కువగా సాహిత్యం, సైన్స్ గురించి మాట్లాడుకుంటామని అన్నారు.. ఒక పెద్ద హిట్ కొట్టాలని కసిగా పనిచేయాలని, అపుడే పరిశ్రమ బాగుంటుందన్నారు.. ఈసినిమా నవ్విస్తుంది, బాధపెడుతుందని అన్నారు. గుండెల నిండుగా నవ్వుకుంటామని, నవ్వుతూ ఏడుస్తామని, ఇలాంటి చక్కటి సినిమాను అందించిన సముద్రఖని, నిర్మాత టీజీ విశ్వప్రసాద్‌లకు ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమంలో సాయిధరమ్‌తేజ్, వరుణ్‌తేజ్, వైష్ణవ్‌తేజ్, చిత్ర దర్శకుడు సముద్రఖని, నిర్మాత టీజీ విశ్వప్రసాద్, సహనిర్మాత వివేక్ కూచిభొట్ల, కేతికశర్మ, ప్రియాప్రకాష్ వారియర్, బ్రహ్మానందం, ప్రముఖ వ్యాపారవేత్త, రాజకీయ నేత టీజీ వెంకటేష్, ప్రముఖ నిర్మాతలు ఎఎం రత్నం, బివిఎస్ఎన్ ప్రసాద్ ప్రసంగించారు.

**సంజయ్‌రావు, ప్రణవి మానుకొండ జంటగా నటిస్తున్న చిత్రం 'స్లమ్ డాగ్ హజ్బెండ్'.. చిన్న సినిమాగా మొదలై ఈచిత్రాన్ని రిలయెన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ వంటి పెద్ద సంస్థ రిలీజ్ చేయబోతోంది.. మైక్ మూవీస్ బ్యానర్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. డాక్టర్ ఏఆర్ శ్రీధర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈనెల 29న విడుదల కాబోతోంది. ఈనేపథ్యంలో హీరోయిన్ ప్రణవి మానుకొండ మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే..**


## తెలుగమ్మాయిని అవ్వటం ప్లస్‌గా భావిస్తా

చిన్నప్పటినుంచి నటించటం అంటే చాలా ఇష్టం.. అనుష్క నటించిన అరుంధతి సినిమా డైలాగులను అద్దంముందు కూర్చుని చెప్పేదాన్ని. యాక్టింగ్ అంటే మమ్మీకి కూడ ఇష్టమే.. వాళ్లు నన్ను చాలా ప్రోత్సహించారు.. చిన్నతంలోనే ఆడిషన్స్ ఇవ్వటం స్టార్ట్‌చేశా...రొటీన్ లవ్‌స్టోరీ, ఉయ్యాల జంపాల మూవీస్‌తో మంచి గుర్తింపు వచ్చింది. చైల్డ్ ఆర్టిస్టుగా మంచి ఆఫర్లు వచ్చాయి.. సీరియల్స్‌లోనూ లీడ్‌గా చేశాను.. కానీ నాకు సినిమాలంటే ఇష్టం.. అందుకే ఇటువైపు వచ్చాను.. కళ్యాణ్ రామ్ గారి అమిగోస్ లోనూ నటించాను.. నేనుచేసిన రీల్స్ నుంచి మైక్ టీవి నంచి ఆఫర్ వచ్చింది.. ఈసినిమాకు ఆడిషన్ ఇచ్చా ను. కథ కూడ కొత్తగానే ఉంటుందన్పించింది.. స్క్రిప్టు అంతా కూడ నవ్వుతూనే చది వాను.. ఎక్కడా బోర్ కొట్టలేదు.. ఈసినిమాలో ఎమోషన్స్ ఎక్కువగా ఉంటాయి.. నేను చేసిన మౌనిక పాత్ర కూడ కొత్తగా ఉంటుంది.. రెగ్యులర్ హీరోయిన్ క్యారెక్టర్ లా ఉండదు.. అన్నిరకాల ఎమో షన్స్ ఇందులో ఉంటాయి.. అందుకే ఈసినిమాను చేశాను.. ఇది నా మొదటి చిత్రం . కాస్త నెర్వస్‌గా ఉంది.. ఇంత మంచి బ్యానర్‌లో అవకాశం ఆనందంగా ఉంది.. తొలి సినిమాతోనే పెద్ద ఆర్టిస్టుల తో పనిచేశాను.. ఇలాంటి అదృష్టం నాకు దొరకటం ఆనందంగా ఉంది. ఇపుడు డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువు తున్నాను.. స్టార్స్‌తో సినిమాలు చేయటం అంటే నాకు భయంగా ఉంటుంది.. ఫస్ట్ టూ టేక్స్‌లోనే సీన్స్ చేస్తాను. అంతకంటే ఎక్కువ తీసుకోను. సంజయ్‌తో ఎంతో ఫ్రీగా,నాచురల్‌గా నటించా ను.. ఎంతో కంఫర్టబుల్‌గా నటించాం.. మేంఇద్దరం సహజంగా నటించుకుంటూ వెళ్లాం. తెలుగు అమ్మాయిని అవ్వటం ప్లస్‌గానే భావిస్తాను.. మనకు ఉండే నేటివిటీ మన వాళ్లకే ఉంటుంది.. పక్క భాషల నుంచి వచ్చేవారికి ఉండదు.. ప్రతిపాత్రకు న్యాయంచేయాలని భావిస్తాను. క్యారెక్టర్ డిమాండ్ చేస్తే గ్లామర్ అయినా డీగ్లామర్ గానైనా నటిస్తాను. ఇపుడు నా ఫోకస్ అంతా సినిమాలపైనే ఉంది.



# 'కృష్ణగాడు అంటే ఒక రేంజ్' ట్రైలర్

రిష్వీ తిమ్మరాజు, విస్మయశ్రీ హీరోహీరోయిన్లుగా రూపొందుతున్న చిత్రం 'కృష్ణగాడు అంటే ఒక రేంజ్'. శ్రీతేజస్ ప్రొడక్షన్స్ ప్రై.లి. బ్యానర్‌పై పెట్లా కృష్ణమూర్తి , పెట్లా వెంకట సుబ్బమ్మ, పీఎన్‌కే శ్రీలత సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఆగస్టు 4న ఈచిత్రం రిలీజ్‌కానుంది.. బుధవారం రాత్రి యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేసింది.. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు ఈ ట్రైలర్‌ను



విడుదల చేశారు. ఈచిత్రం పెద్ద సక్సెస్‌కావాలని అభినందించారు. రఘు,స్వాతి పొలిచర్ల, సుజాత, వినజయ్ మహదేవ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఆగస్టు 4న ఈచిత్రంప్రేక్షకుల ముందుకు రాబోతోందని మేకర్స్ తెలిపారు.

# కేన్సర్‌ను స్పర్శతో కనిపెడుతున్న అంధులు..




శరీరంలో పైకి కనిపించని రొమ్ము కేన్సర్‌ను ప్రాథమిక దశలోనే వీరిద్దరూ స్పర్శతో గుర్తించగలరు. అలాగని వీరు వైద్య నిపుణులు కాదు. కంటి చూపూ లేదు. అయినా ఈ వ్యాధిని ఇట్టే కనిపెట్టి వేల మంది మహిళలనుప్రాణాపాయం నుంచి కాపాడుతున్నారు. మహిళారోగ్య సంరక్షణ వ్యవస్థలో ప్రముఖ పాత్ర వహిస్తున్న మెడికల్ టెక్టైల్ పరీక్షకులు **ఆయేషా బాను, నూరున్నీసా** స్ఫూర్తి తెలుసుకుందాం..

బెంగళూరులోని నిట్టే మీనాక్షి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రాంగణమంతా విద్యార్థులు, ఉపాధ్యాయులతో కిక్కిరిసిపోతుంటుంది. రొమ్ము కేన్సర్‌పై ప్రసంగించే ఆయేషా బాను, నూరున్నీసా అవగాహనా పాఠాల గురించి వినడానికి అందరూ అక్కడికి వస్తుంటారు. అంధులైన వీరిద్దరూ మెడికల్ టెక్టైల్ ఎగ్జామినర్స్ (ఎటిఈ)గా క్యాన్సర్‌ను ఎలా గుర్తించగలుగుతారు. దానివల్ల ప్రయోజనాలు చెబుతుంటే ఉత్సాహంగా వింటారు. ఈ పరీక్షను తాము నిర్వహిస్తామ న్నప్పుడు కొందరు మహిళలు తమతో సహకరించరంటారు 23 ఏళ్ల ఆయేషా. 'ఎనేబుల్ ఇండియా ఎన్జీవో అందించిన ఈ శిక్షణ తృప్తినిస్తోంది. మొదట్లో రోజుకి ఒక్కరినే టెస్ట్ చేయగలిగే నేనిప్పుడు ఏడెనిమిది మందికి చేయగలుగుతున్నా. క్యాన్సర్‌ను ముందుగా కనిపెట్టడంలో వైద్యులకు మేం సహాయకులం. రొమ్ముపై అదుముతూ కేవలం నాలుగు చేతి వేళ్లతో చేసే ఈ పరీక్షకు చాలామంది అభ్యంతరం తెలుపుతారు. వారికి అవగాహన కలిగిస్తాం. రొమ్ము క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే ప్రాణాంతక పరిస్థితి నుంచి బయట పడొచ్చని చెబుతాం. అలా అనుమానాస్పదమైన కణతులను మా చేతివేళ్ల చివర్లలోని హై టెక్టైల్ సెన్స్ ద్వారా గుర్తిస్తామటున్నారీమె.

**దేశవ్యాప్తంగా....** క్యాన్సర్ ఆసుపత్రి సైట్‌కేర్‌లో ఆయేషాబాను, నూరున్నీసాలు విధులు నిర్వహిస్తూనే, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, ఎన్జీవోలు, మారుమూల గ్రామీణ ప్రాంతాలంటూ దేశవ్యాప్తంగా పర్యటించి మహిళలకు అవగాహన కలిగిస్తున్నారు. దేశంలో 60శాతం మందికి నాలుగో స్టేజిలోనే గుర్తించగలుగుతున్నారు. దీంతో బయట పడేవారి సంఖ్యచాలా తక్కువ. మేం చేసే ఈ పరీక్షలో ముందుగా బ్రెయిలీ మార్క్‌డ్ డాక్యుమెంటేషన్ టేప్స్‌ను రొమ్ములపై ఉంచి ఆ ప్రాంతాన్నంతా నాలుగుభాగాలుగా విభజిస్తాం. ఆ తర్వాత చేతివేళ్ల స్పర్శద్వారా అసాధారణ కణతులున్నాయా అని ప్రతి సెంటీమీటర్‌నూ నాలుగువైపులా పరీక్షిస్తాం. అలా అరగంట నుంచి 40 నిమిషాలు చేసే స్పర్శ ద్వారా మార్క్‌చేసే డాక్యుమెంట్‌ను వైద్యుల పరిశీలనార్థం మెయిన్‌లో పంపుతాం. ఆ నివేదికను చూసి అవసరమైతే మామోగ్రఫీ లేదా అల్ట్రాసౌండ్ పరీక్షలను వైద్యులు సూచిస్తారని చెబుతారు 20 ఏళ్ల నూరున్నీసా, ఇప్పటివరకు వేలాదిమందికి పరీక్ష జరిపిన ఈ ఇరువురూ నిర్వహిస్తున్న విధులు అభినందదాయకం కదూ..❑

# రక్త హీనతతో బాధపడుతున్నారా ?



అలసట, బలహీనత, శ్వాస తీసుకోవడంతో ఇబ్బందులు, తరచుగా తలనొప్పి రావడం, గుండె వేగంగా కొట్టుకోవడం, ఆకలి వేయకపోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటు న్నారా? ఇవన్నీ రక్తంలో హిమోగ్లోబిన్ (హెచ్‌బి) స్థాయులు తగ్గడం వల్లనే వస్తాయి అంటున్నారు నిపుణులు. పెరగాలంటే ఇలా చేసి చూడండి.

**ఫోలిక్ యాసిడ్..** రోజువారి ఆహారానికి ఫోలిక్ యాసిడ్ ఎక్కువగా ఉన్న పదార్థాలను జోడించండి. శరీరంలో ఇది లోపించినప్పుడే హిమోగ్లోబిన్ శాతం తగ్గుతుంది. అందుకే ఆకు కూరలు, వేరుశనగ, లివర్, మొలకలు, తృణధాన్యాలు, అరటిపండ్లను తినాలి.

**ఐరన్ :** రక్తంలో హిమోగ్లోబిన్ తగ్గడానికి ఐరన్ లోపం కూడా ప్రధాన కారణం. మాంసం, బచ్చలికూర, బాదం, ఖర్జూరం వంటివి ఐరన్ స్థాయుల్ని పెంచుతాయి. హెచ్‌బి శాతం మరీ తక్కువగా ఉంటే వైద్యున్ని సంప్రదించి ఐరన్ సప్లిమెంట్లనూ తీసుకోవచ్చు.

**విటమిన్ సి..** శరీరంలో విటమిన్ సి తగిన స్థాయిలో లేకపోవడం వల్ల కూడా హెచ్‌బి శాతం తగ్గుతుంది. నారింజ, నిమ్మ, స్ట్రాబెర్రీ, టొమాటో, ద్రాక్షపండ్లు, బొప్పాయి తినడం వల్ల ఈ సమస్య నుంచి బయటపడొచ్చు.

**బీట్‌రూట్..** రక్తంలో హెచ్‌బి శాతంపెంచడంలో ఇది ఎక్కువగా సహాయపడుతుంది. దీనిలో ఐరన్, ఫోలిక్ యాసిడ్, ఫైబర్, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. రక్తహీనతతో బాధపడుతున్న వారు దీన్ని రోజూ జ్యూస్ చేసుకుని తాగితే మంచిది. సలాడ్‌లా తీసుకున్నా.. ఆరోగ్యమే. ❑


# అందమైన వేలంత ఉంగరం !





హోల్ ఫింగర్ రింగ్స్, డబుల్ రింగ్.. వేలంతా నిండిపోయే ఉంగరాలు పాశ్చాత్య ఫ్యాషన్ ప్రపంచానికి సుపరిచితమే. కానీ.. వేడుకల్లో సంప్రదాయ నగలకే ఓటేసే మన అమ్మాయిలకు మాత్రం అవి అంతగా నప్పవు. ఈ విషయం తయారీదారులకీ తెలుసు. అందుకే మన మనసు దోచేలా వాటికీ ఇలా సంప్రదాయ హంగులద్దేశారు. కుందన్లు, పూసలు, రంగు రాళ్లతో చూపు దోచేలా.. చేతికి మరింత అందాన్ని అద్దేలా.. ఈ వేలంతా నిండిన ఉంగరాలు భలేగున్నాయి కదూ!







# పొట్ట కారాదు చెత్తబుట్ట !

ఆకలి ఉన్నా లేకపోయినా, మంచివైనా కాకపోయినా.. పొట్టలోకి అదే పనిగా ఏదో ఒకటి పంపిస్తుంటారు కొందరు. అయితే, ఆ ఆహారం ప్రభావం ప్రధానంగా మెదడు మీద పడుతుంది. అది అదుపు తప్పితే ఆందోళన కలిగిస్తుంది, ఏకాగ్రతను చెడగొడు తుంది. మొద్దుబారేలా చేస్తుంది. మరి పొట్ట ఆరోగ్యంగా ఉండాలంటే..

- పొట్టలో లక్షల సంఖ్యలో బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్, లంటి సూక్ష్మజీవులు ఉంటాయి. వాటిలో మంచివీ ఉంటాయి. అమెరికన్ గట్ ప్రాజెక్ట్ పరిశోధన ప్రకారం వారంలో 30 రకాల కూరగాయలూ, ఆకుకూరలూ, పండ్లూ తీసుకుంటే పొట్టలో మేలుచేసే సూక్ష్మజీవులకి మంచిది.
- మంచి బ్యాక్టీరియా రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఒత్తిడిని తగ్గిస్తాయి. స్థూలకాయాన్ని తగ్గిస్తాయి. ఇవి విటమిన్-కె, షార్ట్-చెయిన్ ఫ్యాటీ ఆమ్లాల (ఎస్‌సిఎఫ్ఎ) ఉత్పత్తికీ సాయపడతాయి. ఈ ఎస్‌సిఎఫ్ఎలే పెద్దపేగు పనితీరులోనూ కీలకం. పొట్ట మెదడు మధ్య సమాచార మార్పిడిలోనూ వీటి పాత్ర ప్రధానం.
- మంచి బ్యాక్టీరియా కోసం పెరుగు, మజ్జిగలతోపాటు పులియబెట్టిన పిండితో చేసే ఇడ్లీ, దోశ, ఢోక్లా లాంటివీ తీసుకోవచ్చు. ఈ తరహా బ్యాక్టీరియా పెరుగుదలకు అవసరమయ్యే పదార్థాలు అరటి, ఆపిల్, ఓట్స్, ఉల్లి, వెల్లుల్లిలో ఎక్కువగా ఉంటాయి.
- ఆహారాన్ని నిల్వ చేసేందుకూ, రంగు కోసమూ, పురుగుమందుల నివారణకూ వాడే రసాయనాలవల్ల పొట్టలో మంచి బ్యాక్టీరియా చనిపోతుంది.ఆహారాన్ని నిల్వ చేసేందుకూ రంగు కోసమూ, పురుగుమందుల



నివారణకూ వాడే రసాయనాలవల్ల పొట్టలో మంచి బ్యాక్టీరియా చనిపోతుంది.

- మద్యం ఎక్కువగా తీసుకున్నా అది మంచి బ్యాక్టీరియాని చంపేస్తుంది.
- మితాహారం, క్రమమైన ఉపవాసాలూ, వ్యాయామాలూ.. పొట్టకి మేలు చేస్తాయి.❑

**చెలి చిట్కా**

విరిగిన పాలలో బంగారం, వెండి ఆభరణాలను పావుగంట పాటు ఉంచి శుభ్రపరిస్తే కొత్తవాటిలా కనిపిస్తాయి.

# పొటాటో పాప్‌కార్న్



**కావాల సినవి :** బంగాళ దుంపలు-3 (తొక్కతీసి, చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకుని పెట్టుకోవాలి) చాట్ మసాలా- పావు టీస్పూన్, కార్న్ పౌడర్-1 టేబుల్ స్పూన్, ఉప్పు-తగినంత, కారం - కొద్దిగా, నూనె - డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారీ :** • ముందుగా బంగాళదుంప ముక్కల్ని నీటిలో ఐదు నిమిషాల పాటు ఉడికించి.. ఒక ప్లేట్‌లోకి తీసుకోవాలి• చల్లారాక మెత్తటి క్లాత్‌తో పైన ఒత్తుకుని తడిలేకుండా చేసుకోవాలి. • అనంతరం వాటిని ఒక బౌల్లో వేసుకుని కొద్దిగా ఉప్పు, చాట్ మసాలా, కార్న్ పౌడర్ ఒకదాని తర్వాత ఒకటి వేసుకుని బౌల్‌తోనే అటు ఇటు కుదపాలి.•. అప్పుడే కార్న్ పౌడర్, చాట్ మసాలా ఉప్పు, ముక్కలకు బాగా పడతాయి. • తర్వాత వాటిని కాగుతున్న నూనెలో దోరగా వేయించుకుని ఒక ప్లేట్‌లోకి తీసుకుని వాటిపైన కొద్దిగా ఉప్పు, కొద్దిగా కారం జల్లి సర్వ్ చేసుకోవాలి. ❑

# చికిత్స సరైన పరిష్కారం

**వ్యథ**



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** మూలిగే నక్కపై తాటి పండుపడ్డట్టు ఉంది మా పరిస్థితి. మా అమ్మాయికి అప్పులు చేసి పెళ్లి చేశాము. అలాగే నాకు మా అమ్మ వాళ్ళు పెట్టిన పది సవర్ల బంగారం కూడా అమ్ముకున్నాము. పెళ్ళికి చేసిన అప్పులకు నెలనెలా వడ్డీలు కట్టలేక సతమతం అవుతున్నాము. పెళ్లయి ఆరునెలలు తిరక్కముందే మా అల్లుడు, మా అమ్మాయిని మా ఇంట్లో దిగబెట్టి వెళ్లిపోయారు. మానసిక రుగ్మతలు ఉన్న విషయం దాచిపెట్టి తనను మోసం చేశామని చివాట్లుపెట్టారు. అమ్మాయికి చికిత్సచేసి, ఆరోగ్యం కుదటపడిన తరువాత తెలియజేస్తే వచ్చి తీసుకెళతానని చెప్పారు. తనకు మానవత్వం ఉన్నందున మర్యాదగా చెప్పి వెళుతున్నాని, మరొకరు అయితే పోలీసుకేసు పెట్టే వారని హెచ్చరించారు. ఇంతకూ మా అమ్మాయి చేసిన తప్పేమిటని అడిగాము. అందుకు ఆయన చాలకోపంతో సమాధానం చెప్పారు. మీ అమ్మాయి లోపం మీకు తెలియదా అంటూ నిలదీశాడు. కొంత జాగ్రత్త, శుభ్రత పాటించడం నిదానంగా పనులు చేయడం తప్పెలా అవుతుందని నిలదీశాము. అందుకు అతను మరింత రెచ్చిపోయారు. శుభ్రత పాటిస్తే తప్పుకాదని, భర్తముట్టుకుంటే మైలపడిపోతామన్నంత శుభ్రత ఉంటే ఎలాగని ప్రశ్నించారు. భార్యాభర్తలు కలవడంకూడా అపరిశుభ్రత అంటుందని చెప్పారు. అసలు ఒక బెడ్‌పై పడుకోవడానికి ఇష్టపడదని, అసలు పట్టుకున్నా, ముట్టుకున్నా కసురుకుంటుందని తెలిపారు. వారానికో, పదిరోజులకో ఒకసారి ప్రేమగా కలిస్తే అపరాధం జరిగి పోయిందని, అర్ధరాత్రి తలస్నానం చేస్తుందని చెప్పారు. రోజుకు పదిసార్లు చేతులు, ముఖం కడుగుతుందని స్నానానికి వెళితూ బాత్‌రూమ్‌లోనే అర్ధగంట గడుపుతుందని అన్నారు. తలస్నానం చేసేరోజు గంటకుపైగా బాత్‌రూంకే అంకితం అవుతుందని చెప్పారు. అలా భోజనం చేయడం, పనులు చేయడంలో నత్తల నెమ్మదిగా కదులుతుందని చెప్పారు. ఇంకా చాల విషయాలు చెప్పి, విమర్శచేసి, చీవాట్లుపెట్టి వెళ్ళి పోయారు. మా అమ్మాయికి ఈ లక్షణాలు చిన్నప్పటి నుంచి ఉన్నాయి. కొంత పద్ధతి, నిష్ట, నియమాలు పాటిస్తున్నదని భావించాము. అయితే డిగ్రీ చదివే సమయంలో హాస్టల్లో అమ్మాయి ప్రవర్తన సమస్యగా మారడంతో వార్డెన్ సలహాతో సైకియాట్రిస్టుకు చూపాము. మా అమ్మాయి ఓసిడి అనే మానసిక రుగ్మతతో బాధపడుతున్నదని చెప్పి మందులు ఇచ్చారు. రెండేళ్ళు వాడిన తరువాత కొంత తీవ్రత తగ్గింది. డాక్టరు సలహా మేరకే పెళ్లి కూడ చేశాము. అయితే పెళ్ళివారికి మా అమ్మాయి సమస్య గూర్చి చెప్పమన్న డాక్టరు మాటను విస్మరించాము. పెళ్లి తలపెట్టినప్పటి నుంచి మందులు వాడటం నిలిపివేశాము. పెళ్లయిన తరువాత మందులు వాడితే అనుమానం వస్తుందన్న భయంతో వాడటంమానేశాము. రెండేళ్ళు మందులు వాడాము కాబట్టి సరిపోతుందని భావించాము. పెళ్లయితే ఇలాంటి రుగ్మతలు అన్ని తగ్గిపోతాయని నా స్నేహితురాలు చెప్పిన మాటను నమ్మము. ఆఖరికి సమస్య జటిలం అయ్యింది. అయితే ఇలాంటి చిన్న సమస్యలకే భార్యను పుట్టింటికి పంపేయడం నేరమని, పోలీసుస్టేషన్‌లో కేసుపెటితే సరిపోతుందని మాకు తెలిసిన వారు కొందరు చెప్పారు. మావారు చిన్న కొట్టులో గుమాస్తాగా పనిచేసి నెలకు **15** వేల సంపాదిస్తున్నారు. నేను టైలరింగ్ ద్వారా మూడునాలుగువేలు మిగలబెడుతున్నాను. ఈ డబ్బుతో ఇల్లుగడవడం, వడ్డీలు కట్టడమే కష్టంగా ఉంది. ఈ దశలో ఏమి చేస్తే మంచిదో తెలియని సందిగ్దంలో ఉన్నాము తగిన సలహా ఇవ్వగలరు.

**- ఒక సోదరి, కాకినాడ.**

**జవాబు :** అమ్మా, మీ సమస్య అర్థమయ్యింది. మీ అమ్మాయి తీవ్రమైన అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ (ఓసిడి)తో బాధ పడుతున్నది. ప్రాథమిక దశలో గుర్తించి తగ్గిన చికిత్స చేస్తే తగ్గిపోతుంది. అయితే మీరు ఆమె బాల్యంలోనే గుర్తించినప్పటికి అవగాహనలేకపోవడం వల్ల చికిత్స చేయించ లేదు. తీవ్రస్థాయికి చేరుకున్న తరువాత చికిత్స ప్రారంభించారు. కాబట్టి చికిత్సను దీర్ఘకాలం కొనసాగించవలసి ఉంది. రెండేళ్ల తరువాత కొంత తగ్గిందని మందులు మానేయడం మీరు చేసిన తప్పు. అలాగే లోపాలను దాచిపెట్టి పెళ్లిచేయడం మరొక తప్పు. ఇప్పుడు చికిత్స కొనసాగిం చడం మాని, పోలీసు కేసుపెడితే మూడవ తప్పు చేసినట్టు అవుతుంది. పోలీసులు, కోర్టులు బలవంతంగా సంసారాలు చేయించలేవు. పైగా కోర్టుల చుట్టూ సంవత్సరాలు తిరిగితే కాని తీర్పులు రావు. కాబట్టి ఆలోచన మానుకోండి. మీ అల్లుడు మంచి వారని అర్థమవుతున్నది. కోపం వల్ల మీ ఇంటిలో వదిలేసినప్పటికి పూర్తిగా భార్యను వదిలేస్తానని చెప్పలేదు. చికిత్స చేయించి రుగ్మతను తగ్గిస్తే మళ్లీ తనవెంట తీసుకెళతానని చెప్పారు. కాబట్టి వెంటనే మీ అమ్మాయికి గతంలో చికిత్స చేసిన డాక్టరును కలసి తిరిగి చికిత్స ప్రారంభించండి. అలాగే ఒక సైకాలజిస్టును కలిసి కౌన్సెలింగ్ చేయించండి. ఆమె సమస్యపట్ల ఆమెకు పూర్తి అవగాహన కల్పించడం అవసరం. అలాగే తపించే మనసును నియంత్రించడం ఎలాగో నేర్పించాలి. ఆత్మ విశ్వాసం పెంచుకుని సమస్య నుంచి బయటపడటానికి అవసరమైన మానసిక స్థితిని పెంపొందించాలి. చికిత్స కౌన్సెలింగ్ ద్వారా కొంత కుదుటపడిన తరువాత అల్లుడు అతని కుటుంబ సభ్యులను కలసి క్షమించమని కోరండి. చాలా సమస్యలు క్షమాపణ కోరడంతో సమసిపోతాయి. తరువాత మీ అమ్మాయి మార్పు మొదలయినదని త్వరలో తగ్గుముఖం పడుతుందని చెప్పండి. సన్నితంగా ఒప్పించి సైకాలజిస్టు వద్దకు తీసుకెళ్లండి. అతను కూడ వారిలో అవగాహన కల్పించి, సహకారం పొందేందుకు ప్రయత్నం చేస్తారు. వారు కూడా కొంత మెత్తబడి అమ్మాయిని అత్తారింటికి తీసుకెళ్లి చికిత్స కొనసాగిస్తూ సంసారం సాగిస్తారు. ❑



# ఆనాడు ఈనాడు అదే సాయి

**ఆధ్యాత్మికం**

**సాయిబాబా అక్టోబరు 15,** 1918న మహాసమాధి చెందారు. సాయి మహాసమాధి, సాయి చిత్రపటం ఆరాధనీయమైనాయి ఆనాటి నుండి 1954 అక్టోబరు 7వరకు. అనంతరం నిలవువెత్తు సాయి విగ్రహం ఆరాధనీయమైంది. సాయి భక్తుడు శ్రీ స్వామి కేశవయ్యజీ. ఆయన గృహమే 'సాయి నిలయం. అది మద్రాసు మహానగరంలో షెనాయ్‌నగర్ ఉన్నది. సాయి నిలయం నుండే గురువార పూజలు జరుగుతూ ఉండేవి. తగినంత స్థలం లేకపోవటంచేత కొన్ని గంటల సేపు భక్తులు వీధిలోనే క్యూలో నిలబడేవారు. ఈ అసౌకర్యం తీర్చటానికి ఎదురుగా ఉన్న ప్రదేశంలో సాయి నిలయం ఏర్పాటు చేశారు. నిర్మాణం పూర్తయింది. మార్చి 14, 1975న వేలాది మంది భక్తుల సమక్షంలో ప్రారంభోత్సవం జరిగింది. షెనాయ్‌నగర్‌లోని సాయి నిలయం ఆ నాడే రెండవ షిరిడీగా పేరు గడించుకున్నది. ఆ నాడే మూడున్నర లక్షల రూపాయల వ్యయంతో రూపుదాల్చిన ఈ మందిరం చూడచక్కని, ప్రశాంత ప్రదాయిని. ఒకేసారి 3 వేల మంది దర్శించుకోదగ్గ హాలు ఉన్నది. చక్కని పాలరాళ్లతో నిర్మితమైన గర్భాలయంలో అంతకంటే చక్కని మందహాసంతో జగదేక సంసేవ్యడయిన శ్రీ సాయిబాబా నిలువెత్తు చిత్రపటం ఉంచారు. సాయిబాబా పటానికి ముందు షిరిడీలో వలె పాదుకలు ఉంచబడ్డాయి. ఒకే మాటలో చెప్పాలంటే జీవకళతో ఉట్టిపడే శ్రీ సాయిబాబా పటం భక్తుల హృదయాలలో నిశ్చలమైన భక్తి భావం కలిగించేది. ఈ మందిరం నిర్మాణంలో ఉన్న రోజులలో, ఈ మందిరాన్ని తిలకించిన ప్రముఖ వైద్యులు సురేంద్రగారిలా అనుకున్నారు. స్వామి కేశవయ్యాజీ అనంతరం ఈ మందిరం ఏమవుతుందో, ఏమిటోఅని. ఆ రాత్రే ఆయనకు కల వచ్చింది. సాయిబాబా కలలో కనిపించి 'వెర్రివాడా! నా భక్తులను విడిచిపెట్టి నేనెక్కడకు వెడతాను? కంటికి రెప్పలాగా నేను వాళ్లను కాపాడుతూ ఉంటాను. నేను ఆ మందిరంలోనే ఉంటాను అంటూ శ్రీ సాయిబాబా మందిరం లోనికి ప్రవేశించి ఆశీనులయి నారట. నేటికి, సాయిబాబా ఆ సుందర దివ్య చిత్రపటంలోనే సాక్షాత్కరిస్తూ ఉంటారు. (ఈనాటికి విగ్రహం లేదు)ఆ నాడు-ఈనాడు ఆ సాయి వెన్నెల వ్యాపిస్తూ ఉంటుంది. మార్చి 14 ఆ సాయి నిలయంలో వలె సాయి మనలో కూడ ఉండుగాక.

**- యం.పి.సాయినాథ్**






## 14 టోర్నీల్లో ఏడోసారి అదే తీరు

**న్యూఢిల్లీ:** భారత స్టార్ షట్లర్, తెలుగమ్మాయి పివి సింధు వరుస వైఫల్యాలు కొనసాగుతున్నాయి. గాయాల నుంచి కోలుకొని రీఎంట్రీ ఇచ్చిన తర్వాత ఆమె ఆట గాడి తప్పింది. వరుస టోర్నీల్లో నిరాశపరుస్తూనే ఉంది. గతవారం కొరియా ఓపెన్‌లో మొదటి రౌండ్‌లో ఓడిన ఆమె ఈ రోజు జపాన్ ఓపెన్‌లోనూ పేలవ ఆటతీరు కనబరిచింది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లోనే ఓడి ఇంటి దారి పట్టింది. ప్రపంచ 17వ ర్యాంక్‌కు పడిపోయిన సింధు 12,21, 13,21తో వరుస గేమ్స్‌ల్లో చైనాకు చెందిన జాంగ్ యి మన్ చేతిలో చిత్తుగా ఓడిపోయింది. ప్రపంచ 18వ ర్యాంకర్ అయినా జాంగ్ యి తో ఆడిన గత మూడు మ్యాచ్‌ల్లో సింధుకు ఇది రెండో ఓటమి కావడం విశేషం. ఇక ఈ ఏడాది ఆడిన 14 టోర్నమెంట్లలో సింధు తొలి రౌండ్‌లోనే ఓడి ఇంటి దారి పట్టడం ఇది ఏడోసారి కావడం గమనార్హం.

## శ్రీశాంత్‌కు మూఢనమ్మకాలు ఎక్కువ

### టీమిండియా మాజీ క్రికెటర్ వసీం జాఫర్

ముంబయి: మానేకాక అప్పట్లో టీమిండియాతో ప్రయాణించేవాడు. మసాజ్ చేయడంతో పాటుగా పూజలు కూడా చేసేవాడు. నిజానికి శ్రీశాంత్‌కు మూఢనమ్మకాలు ఎక్కువ. తనలాంటి ఫాస్ట్‌బౌలర్‌ను నైనేతే ఎప్పుడూ చూడలేదు. మానేకాక పూజ సమయంలో అగర్‌బత్తీలు అరటిపండుకు కుచ్చి నిలబెట్టేవాడు. అయితే శ్రీశాంత్ నమ్మకాల గురించి తెలిసిన ఓ క్రికెటర్ అతడిని ఆటపట్టించాలని భావించాడు. శ్రీశాంత్ నువ్వు గనుక ఇప్పటికిప్పుడు అరటిపండు తింటే ఈ మ్యాచ్‌లో అయిదు వికెట్లు తీస్తావు తెలుసా అని ఊరించాడు. అప్పటికే ఆ అగర్‌బత్తీలు పెట్టిన అరటిపండు అక్కడ పెట్టి రెండురోజులు అయింది. అయినా శ్రీశాంత్ దానిని తిన్నాడు. వికెట్లు తీయాలనే కోరికతో అలా చేశాడు అని టీమిండియా మాజీ క్రికెటర్ వసీం జాఫర్ భారత మాజీ పేసర్ శ్రీశాంత్ గురించి చెప్పుకొచ్చాడు. జియో సినిమా షోలో భాగంగా టీమిండియా ఆటగాళ్ల వింత నమ్మకాల గురించి ప్రస్తావన రాగా 2006 నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నాడు. కాగా నాడు ఆ అరటిపండు తిన్న శ్రీశాంత్ అప్పటి మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లో కలిపి అయిదు వికెట్లు తీశాడు. జమైకాలో వెస్టిండీస్‌తో టెస్టుసందర్భంగా మొత్తంగా 49పరుగులు ఇచ్చి ఈమేరకు వికెట్లు పడగొట్టాడు. ఇక ఇదే షోలో పాల్గొన్న టీమిండియా మాజీ పేసర్ జహీర్‌ఖాన్ మాట్లాడుతూ భారత క్రికెటర్లలో చాలా మందికి ఇలాంటి మూఢనమ్మకాలు ఉంటాయని చెప్పుకొచ్చాడు. రంజీ అడే రోజుల్లో కొంతమంది ఏదైనా ఒకరోజు అయిదు వికెట్లు తీస్తే ఆ బట్టలు, ఆఖరికి లోదుస్తులు కూడా ఉతక్కుండా ఉంచుకునే వాళ్లని తెలిపాడు. అదృష్టం తమతో పాటు అలాగే అతుక్కుపోవాలని ఇలా చేసే వాళ్లని చెప్పుకొచ్చారు. శ్రీశాంత్ ఒక్కడికే కాకుండా చాలా మందికి ఇలాంటి నమ్మకాలు ఉంటాయని జహీర్ ఖాన్ పేర్కొన్నాడు. కాగా కేరళకు చెందిన శ్రీశాంత్ ప్రస్తుతం జింబాబ్వే ఆఫ్రో టీ10 లీగ్‌తో బిజీగా ఉన్నాడు.

# విండీస్‌తో వన్డే సిరీస్, ఆసియా ట్రోఫీకి అంకురార్పణ!



**న్యూఢిల్లీ:** వర్షం కారణంగా రెండు టెస్టుల సిరీస్‌ను 1,0 ఆధిక్యంతో సొంతం చేసుకున్న టీమిండియా గురువారం నుండి వెస్టిండీస్‌తో మూడు వన్డేల సిరీస్‌కు సిద్ధం కానుంది. ఆసియా కప్ టోర్నీకి ముందు భారత్ ఆడే చివరి వన్డే సిరీస్ ఇదే. ఆ తర్వాత వచ్చే వన్డే ప్రపంచకప్‌కు సన్నాహకంగా ఈ సిరీస్‌ను టీమిండియా సద్వినియోగం చేసుకోవాలి. టెస్టుల్లో కనీసం పోరాడలేకపోయిన విండీస్‌ను ఈసారి తక్కువగా అంచనా వేయకూడదు. స్టార్లతో కూడిన జట్టునే ఎంపిక చేయడంతో పోరు రసవత్తరంగా సాగుతుండడంలో ఎలాంటి అనుమానం లేదు. ఇప్పుడు బరిలోకి దిగే కాంబినేషన్‌లో పెద్దగా మార్పులు లేకుండానే మెగా టోర్నీని టీమిండియా ఇడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి కెప్టెన్ రోహిత్ శర్మతో ఇన్నింగ్స్‌ను ప్రారంభించే అవకాశం ఎప్పటిలానే శుభ్‌మన్‌గిల్‌కే వస్తుందా? లేకపోతే రుతురాజ్‌గైక్వాడ్‌కు అవకాశం ఇస్తారా? అనేది ప్రశ్నార్థకం. మూడో స్థానంలో ఎలాగు విరాట్ కోహ్లి ఉండనే ఉంటాడు. సూర్యకుమార్, సంజూశాంసన్, ఇషాన్‌కిషన్‌లో ఇద్దరు మాత్రమే తుది జట్టులోకి వస్తారు. సూర్యకుమార్‌కు వన్డేల్లో పెద్దగా రికార్డులు లేవు. కానీ ఇటీవల ఐపిఎల్ సీజన్‌లో సూపర్ ఇన్నింగ్స్‌లు ఆడాడు. సంజూ శాంసన్ ఫర్వాలేదు. అదేవిధంగా వన్డేల్లో డబుల్ సెంచరీ సాధించిన ఇషాన్ కిషన్‌కు పక్కన పెట్టడం కష్టమే. వికెట్ కీపర్‌గా కిషన్‌కే ఎక్కువ అవకాశాలు ఉంటాయనేది విశ్లేషకుల అంచనా. బౌలింగ్ విభాగం విషయానికొస్తే వైస్ కెప్టెన్ హార్థిక్ పాండ్యా నాయకత్వంలో సీమర్లు ముకేశ్‌కుమార్, సిరాజ్ తుది జట్టులో ఉంటారు. ఉమ్రాన్ మాలిక్, జయదేవ్‌కు నిరీక్షణ తప్పదు. ఇక స్పెషలిస్ట్ స్పిన్నర్ల జాబితాలో కుల్‌దీప్‌ను తీసుకునేందుకు అవకాశాలు పుష్కలం. అయితే మణికట్టు మాంత్రికుడు చాహల్‌ను పక్కన పెట్టడం కష్టమే. ఆల్‌రౌండర్లు రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్ ఇద్దరినీ తీసుకుంటే బ్యాటింగ్‌కు ఉపయోగపడతారు. అప్పుడు ప్రత్యేకంగా మరో బ్యాటర్‌ను తీసుకోవాల్సిన అవసరం ఉండదు. ముగ్గురు స్పిన్నర్లు, ముగ్గురు పేసర్లు అందుబాటులో ఉన్నట్లు ఉంటుంది. ఇందులో ముగ్గురు బ్యాటింగ్ చేయగల సత్తా ఉన్న ఆటగాళ్లు కావడం విశేషం. హార్డ్ హిట్టర్ హెట్‌మయర్, పేసర్ ఒషేన్ థామస్ వెస్టిండీస్ వన్డే జట్టులోకి పునరాగమనం చేశారు. భారత్‌తో మూడు వన్డేల సిరీస్‌కు ప్రకటించిన 15 మంది సభ్యుల జట్టులో వారికి స్థానం లభించింది. నికోలస్ పూరన్, జేసన్ హోల్డర్ సెలక్షన్‌కు అందుబాటులో లేరు. హెట్‌మయర్ దాదాపు ఏడాదిగా ఏ ఫార్మాట్లోనూ విండీస్ జట్టులో లేడు. అతడు చివరిసారి 2021 జులైలో వన్డే మ్యాచ్ ఆడాడు. సెలక్షన్‌కు అందుబాటులో ఉన్నా ప్రపంచకప్ క్వాలిఫయర్స్‌కు విండీస్ సెలక్టర్లు అతన్ని ఎంపిక చేయలేదు. విండీస్ వన్డే ప్రపంచకప్‌కు అర్హత సాధించని సంగతి తెలిసిందే. భారత్, విండీస్‌ల మధ్య తొలి రెండు వన్డేలు ఈ నెల 27,29వ తేదీల్లో కింగ్‌స్టన్‌లో జరుగుతాయి. ఆగస్టు 1న మూడో వన్డేకు ట్రినిడాడ్ ఆతిథ్యమిస్తుంది. వన్డేల తర్వాత రెండు జట్లు అయిదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో తలపడతాయి.

భారత్: రోహిత్ శర్మ, శుభమన్‌గిల్, రుతురాజ్ గైక్వాడ్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, సంజూశాంసన్, ఇషాన్ కిషన్, హార్థిక్ పాండ్యా, శార్దూల్ ఠాకూర్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, యుజ్వేంద్ర చాహల్, కుల్‌దీప్ యాదవ్, జయ్‌దేవ్ ఉనద్కట్, సిరాజ్, ఉమ్రాన్ మాలిక్, ముకేశ్‌కుమార్. విండీస్: షైహోప్, రోవ్‌మన్ పావెల్, అలిక్ అథనేజ్, యనిక్ కారియా, కీసీ కార్టీ, డొమినిక్ డ్రేక్స్, షిమ్రాన్ హెట్‌మయేర్, అల్జారి జోసెఫ్, బ్రాండన్ కింగ్, కేల్‌మేయర్స్, మోతీ, జయ్‌దెన్ సీలెస్, రొమారియో షెపెర్డ్, కెవిన్ సిన్‌క్లెయిర్, ఓషానె థామస్.



## అమ్మాయిలకు అంత కోపమా? హార్మన్‌ప్రీత్‌ను తప్పుబట్టిన షాహిద్ అఫ్రిది!

**న్యూఢిల్లీ:** టీమిండియా మహిళల కెప్టెన్ హార్మన్‌ప్రీత్ కౌర్ తీరును పాక్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది కూడా తప్పుబట్టారు. ఔట్ విషయంలో హార్మన్‌ప్రీత్ కౌర్ అంతలారియాక్ట్ అవ్వాల్సిన అవసరంలేదని అభిప్రాయపడ్డాడు. బంగ్లాదేశ్‌తో ఇటీవల ముగిసిన మూడో వన్డేలో అంపైర్ నిర్ణయంపై అసహనం వ్యక్తం చేసిన హార్మన్‌ప్రీత్‌పై ఐసిసి కఠిన చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే హార్మన్ ప్రవర్తనను టీమిండియా మాజీ క్రికెటర్లు మదన్‌లాల్, డయానా ఎడుల్జీ తప్పుబట్టగా తాజాగా షాహిద్‌అఫ్రిది కూడా ఆమెతీరుపైవిమర్శలు గుప్పించాడు. అయితే మహిళా క్రికెట్‌లో ఇలాంటివి జరగడం చాలా అరుదు. ఎందుకంటే మహిళలు ఇంతగా ఆగ్రహానికి గురవరు. హార్మన్‌ప్రీత్‌కు విధించిన ఈ శిక్షతో భవిష్యత్తులో ఇలాంటివి జరగవనుకుంటున్నా. క్రికెట్‌లో దూకుడు సహజమే. అయితే నియంత్రించుకునే శక్తి కూడా ఉండాలి. హార్మన్ ప్రవర్తహద్దులు దాటింది. ఔట్ విషయంలో అంతగా రియాక్ట్ అవ్వాల్సిన అవసరంలేదు అని అఫ్రిది చెప్పుకొచ్చాడు.

## హెచ్‌ఎఐకు కేంద్ర క్రీడాశాఖ గుర్తింపు

### జాతీయ హ్యాండ్‌బాల్ సెక్రటరీగా జగన్‌మోహన్‌రావు ఏకగ్రీవం

### అభినందించిన మంత్రులు హరీష్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, జులై 26,ప్రభాతవార్త:** గ్రూప్ రాజకీయాలు, వర్గపోరు, వివాదాల సుడిగుండంలా ఇన్నాళ్లూ నలిపోయిన జాతీయ హ్యాండ్‌బాల్ సంఘాన్ని తన చాణిక్యంతో తెలంగాణ హ్యాండ్‌బాల్ సంఘం అధ్యక్షులు అర్శనపల్లి జగన్మోహన్‌రావు ఎట్టకేలకు బయటపడేశారు. జగన్మోహన్‌రావు సారథ్యంలోని హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (హెచ్‌ఏఐ) జాతీయ క్రీడా సంఘంగా గుర్తిస్తూ కేంద్ర క్రీడాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గతనెలలో జస్టిస్ దీపక్ కుమార్ శ్రీవాత్సవ్ పర్యవేక్షణలో ఎన్నికైన హెచ్‌ఏఐ నూతన కార్యవర్గాన్ని అమోదిస్తున్నట్లు కేంద్ర క్రీడాశాఖ తన ఉత్తర్వుల్లో తెలిపింది. హెచ్‌ఏఐ అధ్యక్షుడిగా దిగ్విజయ్ చౌతాలా, ప్రధాన కార్యదర్శిగా జగన్‌మోహన్‌రావు, కోశాధికారిగా కేజ్‌రాజ్‌సింగ్ ఎన్నికను ధృవీకరిస్నుట్లు తెలిపింది. దేశంలో హ్యాండ్‌బాల్ కార్యకలాపాలను ఇక నుంచి పూర్తిగా హెచ్‌ఏఐనే నిర్వహిస్తుందని పేర్కొంది. అంతర్జాతీయ హ్యాండ్‌బాల్ సంఘం (ఐహెచ్‌ఎఫ్), భారత ఒలింపిక్‌సంఘం ( ఐఓఏ), ఇంతకుముందే హెచ్‌ఏఐకే జైకొట్టడంతో కేంద్ర క్రీడాశాఖ కూడా హెచ్‌ఎఫ్‌ఐను పక్కనపెట్టి తెలంగాణ హ్యాండ్‌బాల్ సంఘం అధ్యక్షులు అర్శనపల్లి జగన్మోహన్‌రావు సారథ్యంలోని హెచ్‌ఏఐకి గుర్తింపు ఇచ్చింది. ఈనేపథ్యంలో ఆర్థికమంత్రి హరీష్‌రావు, క్రీడామంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ కవిత, భారత ఒలింపిక్‌సంఘం ఉపాధ్యక్షులు గగన్‌నారంగ్, శాట్స్ చైర్మన్ ఆంజనేయగౌడ్, పుల్లెల గోపీచంద్, అంబటి రాయుడువంటి వారు జగన్మోహన్‌రావుకు ట్విట్టర్‌లో అభినందించారు.

**హ్యాండ్‌బాల్ అభివృద్ధే ఏకైక అజెండా : జగన్మోహన్‌రావు**

కేంద్ర క్రీడాశాఖ నుంచి హెచ్‌ఏఐకి గుర్తింపు రావడంపట్ల జగన్మోహన్‌రావు హర్షం వ్యక్తం చేశారు. హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాపై విశ్వాసం ఉంచిన ప్రతి రాష్ట్ర సంఘానికి, క్రీడాకారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గతరెండేళ్లుగా తన నాయత్వంపై విశ్వాసం ఉంచి హెచ్‌ఏఐతో ప్రయాణం చేసిన హ్యాండ్‌బాల్ కుటుంబసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. త్వరలో జరగబోయే ఆసియా క్రీడల్లో భారత్ మెరుగైన ప్రదర్శన చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. వచ్చే నేషనల్ గేమ్స్‌లో తిరిగి హ్యాండ్‌బాల్‌ను ప్రవేశపెట్టనున్నారని గతనెలలో ప్రీమియర్ హ్యాండ్‌బాల్ లీగ్ (పిహెచ్‌ఎల్)ను విజయవంతంగా నిర్వహించామని ,భవిష్యత్‌లో మహిళా హ్యాండ్‌బాల్‌లీగ్ కూడా నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు జగన్మోహన్‌రావు వెల్లడించారు.

# వాణిజ్యం

## బియ్యం ఎగుమతులపై ఇండియా బ్యాన్ ఎత్తేయాలి: ఐఎంఎఫ్

**న్యూఢిల్లీ, జులై 26:** బియ్యం ఎగుమతులపై భారతదేశం విధించిన నిషేధంతో గ్లోబల్ ఇన్‌ఫ్లేషన్ ముప్పు పొంచి ఉందని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ఆందోళన వ్యక్తంచేసింది. ఇప్పటికే పలు దేశాల్లో బియ్యం కొరత ఏర్పడిందని పేర్కొంది. అమెరికా, ఆస్ట్రేలియాలతో పాటు పలు దేశాల్లో బియ్యం కొనుగోలుకు జనం బారులు తీరుతున్నారని వెల్లడించింది. దీంతో బియ్యం ధరలు విపరీతంగా పెరిగిపోతాయని ఆందోళన వ్యక్తం చేసింది. దేశీయ అవసరాల కోసమే భారత ప్రభుత్వం బియ్యం ఎగుమతులపై బ్యాన్ విధించిందనే విషయం తమకు తెలుసని ఐఎంఎఫ్ చీఫ్ ఎకనామిస్ట్ పీరే అలివర్ గౌరించాస్ పేర్కొన్నారు. అయితే ఎకాఎకిన బ్యాన్ విధించడం వల్ల విదేశాలలో బియ్యం కొరత ఏర్పడుతుందని, సడెన్‌గా డిమాండ్ పెరగడం వల్ల ధరల్లో ఒడుదుడుకులు ఏర్పడతాయని చెప్పారు. ఇది గ్లోబల్ ఇన్‌ఫ్లేషన్‌కు దారితీస్తుందని వివరించారు. ఈ నేపథ్యంలో రైస్‌పై విధించిన బ్యాన్‌ను సాధ్యమైనంత త్వరగా ఎత్తివేసేలా తాము ఇండియాను ప్రోత్సహిస్తామని ఆయన వివరించారు. ఈ నెల 20న కేంద్ర ప్రభుత్వం రైస్ ఎగుమతులపై ఆంక్షలు విధించింది. నాన్ బాస్మతి రైస్ ఎగుమతులపై బ్యాన్ విధించింది.



దేశీయ అవసరాల దృష్ట్యా ఈ నిర్ణం తీసుకుంది. అయితే బాస్మతి రైస్, పారాబాయిల్డ్ రైస్‌లపై ఎలాంటి ఆంక్షలు విధించలేదు. వైట్‌రైస్‌ను అమెరికాతో పాటు ఆస్ట్రేలియా, థాయ్‌లాండ్, ఇటలీ, స్పెయిన్, శ్రీలంక తదితర దేశాలకు ఇండియా ఎగుమతి చేస్తోంది. భారత ప్రభుత్వ నిర్ణయంతో అమెరికాలో బియ్యం కోసం డిపార్ట్‌మెంట్ స్టోర్ల ముందు జనం బారులుతీరారు. బియ్యం బస్తాలను అర్జెంటుగా కొని తీసుకెళ్లేందుకు క్యూ కట్టారు. దీంతో డిపార్ట్‌మెంట్ స్టోర్లలో తాత్కాలికంగా రైస్‌కు కొరత ఏర్పడింది. తాజాగా ఆస్ట్రేలియాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. బియ్యం కొనుగోలు చేసేందుకు క్యూలలో నిల్చున్న జనం ఫోటోలు, విడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## ఆర్‌బిఎల్ వాటాలపై మహీంద్రా ఫోకస్!

**న్యూఢిల్లీ, జులై 26:** రత్నాకర్ బ్యాంకు లిమిటెడ్‌లో దేశీయ కార్పొరేట్ దిగ్గజం మహీంద్రా గ్రూప్ వాటాలు కొనుగోలు చేయనున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్నవారు వెల్లడించారు. దాదాపు 4శాతం వాటాను ఓపెన్ మార్కెట్‌లో కొనుగోలు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై స్పందించడానికి ఆర్‌బిఎల్ బ్యాంకు నిరాకరించింది. ఈ బ్యాంకులో వ్యూహాత్మక వాటాదారుగా ఉండేందుకు అనుమతి లభిస్తే 15-20 శాతం వాటాను దక్కించుకోవాలని మహీంద్రా భావిస్తోంది. ప్రస్తుతం ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం దిగ్గజ పారిశ్రామిక సంస్థలు అత్యధికంగా ఏదైనా బ్యాంకులు 10శాతం వరకూ వాటాలను కొనుగోలు




చేయవచ్చు. కానీ ప్రమోటర్లుగా మాత్రం ఉండకూడదు. అంతేకాకుండా ఈ సంస్థలకు బ్యాంకింగ్ లైసెన్స్‌లను ఇవ్వడాన్ని కూడా నిషేధించింది. వాస్తవానికి ఈ గ్రూప్ గతంలో మహీంద్రా అండ్ మహీంద్రా ఫైనాన్షియల్ సర్వీస్ ద్వారా ఆర్థిక సేవల రంగంలోకి అడుగు పెట్టింది. మరోవైపు ఆర్‌బిఎల్ బ్యాంకు గత కొన్నేళ్లుగా ఒడుదుడుకులను ఎదుర్కొంటోంది. పదవీకాలం పొడిగించకపోవడంతో బ్యాంకు ఎండి, సిఇఒగా విశ్వేశ్వర్ అహుజా వైదొలిగారు. ఆయన హఠాత్తుగా వైదొలగడం, ఆర్‌బిఐ ఈ బ్యాంకు కార్యకలాపాలు, ఆర్థిక పటిష్టతపై దృష్టి పెట్టింది. ఈ బ్యాంకులో బేరింగ్స్ ఏషియాకు 10 శాతం వాటా, గజా కేపిటల్, సిడిసిలు ఈ బ్యాంక్‌లో వాటాదారులుగా ఉన్నారు. ఇటీవల ఆర్‌బిఐ బ్యాంకు జూన్ త్రైమాసికంలో రూ.288 కోట్ల నికరలాభాన్ని ప్రకటించింది. గత ఆర్థికసంవత్సరం ఇదే సమయంలో వచ్చిన లాభంతో పోలిస్తే ఇది 43శాతం అధికం. నికర వడ్డీ ఆదాయం 21శాతం పెరిగి రూ.1,246 కోట్లకు చేరింది. రుణాలు 21 శాతం వృద్ధి చెందడంతో నికర వడ్డీ మార్జిన్ కూడా 0.48శాతం పెరిగి 4.84 శాతానికి చేరింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్అండ్‌టి, టాటా మోటార్స్ వంటి ప్రధాన షేర్లలో కొనుగోళ్లు జోరందుకోవడం, అమెరికా ఫెడ్ నిర్ణయం కారణంగా అంతర్జాతీయంగా మార్కెట్లలో మిశ్రమంగా ట్రేడవుతున్న వేళ దేశీయ సూచీలు రాణించాయి. ఉదయం సెన్సెక్స్ 66,434 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 66,897 వద్ద గరిష్టానికి చేరిన సూచి చివరికి 351.49 పాయింట్లు లాభపడి 66,707.20 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 97.70 పాయింట్ల లాభంతో 19,778.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82 వద్ద నిలిచింది. ఎల్అండ్‌టి, ఐటిసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్‌ఫార్మా, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు పుంజుకున్నాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, ఏసియన్




పెయింట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. మొదటి త్రైమాసికంలో లార్సెన్ అండ్ టూబ్రో ఏకీకృత ప్రాతిపదికన రూ.3,116.12 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాదితో పోలిస్తే ఇది 36శాతం అధికం. చరిత్రలో తొలిసారి రూ.10వేల కోట్ల విలువైన షేర్లను టెండర్ ఆఫర్ పద్ధతిలో కొనుగోలు చేసేందుకు నిర్ణయించింది. ఈ నేపథ్యంలో కంపెనీ షేర్లు రాణించాయి. మార్కెట్ ముగిసే సమయానికి ఎన్‌ఎస్‌ఇలో 3.56శాతం లాభంతో రూ.2,652 వద్ద ఆ కంపెనీ షేర్లు నిలిచాయి. టాటా మోటార్స్ మొదటి త్రైమాసికంలో ఏకీకృత ప్రాతిపదికన రూ.3,300.65 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. 2022-23 ఇదే కాలంలో సంస్థ రూ.4,950.97 కోట్ల నికర నష్టాన్ని చవిచూసింది. బ్రిటన్‌లోని అనుబంధ సంస్థ జాగ్వార్ లాండ్ రోవర్ పనితీరు మెరుగవ్వడం, వాణిజ్య వాహనాల వ్యాపారం రాణించడం వల్లే ఈ సారి భారీ లాభాలు నమోదు చేయగలిగింది. ఈ క్రమంలో ఉదయం 4శాతం మేర రాణించినప్పటికీ, చివరికి 0.26శాతం లాభంతో 641 రూపాయల వద్ద నిలిచింది.

## 'వీసా'తో అదానీ గ్రూప్ డీల్!


**న్యూఢిల్లీ, జులై 26:** ఈ మధ్య జనం క్రెడిట్ కార్డులను విపరీతంగా వాడేస్తున్నారు. అందులోనూ ఆయా కంపెనీలతో చేతులు కలిపిన కో బ్రాండెడ్ కార్డులకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. తద్వారా ఆ సంస్థలు ఇచ్చే ఆఫర్ల ద్వారా పెద్ద మొత్తంలో ఆదా చేసుకునే అవకాశం ఉండడంతో ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారు. ప్రముఖ దేశీయ దిగ్గజ వ్యాపార సంస్థ అదానీ గ్రూప్‌తో పేమెంట్ కంపెనీ వీసా చేతులు కలిపింది. కోబ్రాండెడ్ కార్డులు జారీ చేసేందుకు వీలుగా ఇరు కంపెనీల మధ్య ఒప్పందంపై సంతకాలు కూడా జరిగాయి. తద్వారా ఇండియాలో మరింతగా విస్తరించేందుకు వీసాకు అవకాశం ఏర్పడనుంది. 'రిటైల్, ఎయిర్‌పోర్ట్స్, ఆన్‌లైన్ ప్రయాణ సేవల ద్వారా ఇప్పటికే 400 మిలియన్ల వినియోగదారులకు సేవలందిస్తునాము. కాగా ప్రస్తుతం తీసుకున్న



ఈ చర్య వల్ల బిజినెస్ ఉన్నత శిఖరాలకు చేరుతుందని ఆశిస్తున్నాం' అని వీసా సిఇఒ ర్యాన్ మెక్‌ఇనెర్నీ తెలిపారు. అదానీ ఆధ్వర్యంలోని విమానాశ్రయాల ద్వారా ప్రయాణించే కస్టమర్‌లకు, ఆన్‌లైన్ ట్రావెల్ బుకింగ్ పోర్టల్ క్లియర్‌ట్రిప్, ట్రైన్ బుకింగ్ ప్లాట్‌ఫారమ్ అదానీ వన్ ఉపయోగించే వారికి ఈ ఒప్పందం వల్ల వీసా యాక్సెస్ లభిస్తుంది.

## రియల్‌మీ నుంచి ఉన్నతోద్యోగులు అవుట్!

**ముంబై, జులై 26:** ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ రియల్‌మీకి మరో షాక్ తగిలింది. కొంతమంది సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో సహా డజను మందికిపైగా ఉద్యోగులు రియల్‌మీ ఇండియా సంస్థకు రాజీనామా




చేసినట్లు తెలిసింది. కొన్ని రోజుల క్రితం రాజీనామా చేసిన మాజీ సిఇఒ మాధవ్ సేత్ పెట్టిన కొత్త సంస్థ హానర్ టెక్‌లో చేరేందుకే ఆ ఉద్యోగులు రియల్‌మీని వీడినట్లు సమాచారం. రియల్‌మీ ఇండియా సంస్థకు చెందిన అత్యున్నత డైరెక్టర్లతో పాటు పలువురు ఉద్యోగులు మాధవ్ సేత్ కొన్ని కంపెనీ హానర్ టెక్‌లో చేరిన నేపథ్యంలో రియల్‌మీ ఇండియా సంస్థలో మరిన్ని సామూహిక రాజీనామాలు ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాజీనామా చేసిన సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లలో మాజీ సేల్స్ డైరెక్టర్ సేల్స్ డైరెక్టర్ దీపేష్ పునమియా కూడా ఉన్నారు. ఇటీవల ఆయన హానర్ టెక్ కంపెనీలో అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్‌గా చేరారు. కాగా ఉద్యోగుల రాజీనామాల విషయంపై రియల్‌మీ సంస్థ నుంచి ఎటువంటి స్పందనా లేదు. ఎగుమతులకు సంబంధించిన కొత్త వెంచర్‌ను ప్రారంభించడం కోసమని మాధవ్ సేత్ జూన్ నెల్లో రాజీనామా చేశారు. అప్పటి వరకు కంపెనీలో ఆయన ఐదేళ్ల పనిచేశారు. రియల్‌మీ కంపెనీకి వైస్ ప్రెసిడెంట్‌గా, రియల్‌మీ ఇంటర్నేషనల్ బిజినెస్ గ్రూప్‌నకు ప్రెసిడెంట్‌గా వ్యవహరించారు.

## అసర్ఫీ హాస్పిటల్ లిస్టింగ్ అదుర్స్

**ముంబై, జులై 26:** స్టాక్ మార్కెట్లోకి అసర్ఫీ హాస్పిటల్ షేర్లు బుధవారం ఎంట్రీ ఇచ్చింది. తొలి రోజే దాదాపు 100శాతం ప్రీమియంతో బిఎస్ఇ ఎన్ఎస్ఇ ఎక్చేంజ్‌లో అడుగుపెట్టాయి. దీని లిస్టింగ్ ధర ఒక్కో షేరుకు 98.80 రూపాయలుగా ఉంది. ఆ తర్వాత కొద్ది సేపటికే ఇంట్రాడే ట్రేడింగ్‌లో స్టాక్ గరిష్టమైన 103.74 రూపాయలకు చేరింది. అయితే కంపెనీ షేర్లను అసలు 52 రూపాయలకి విక్రయించింది. దీంతో ఇన్వెస్టర్ల పెట్టుబడి ఏకంగా రెండింతలైంది. అసర్ఫీ హాస్పిటల్ ఐపిఒ జులై 17న ప్రారం భమై జులై 19న ముగిసింది. దీని కోసం ఐపిఒ ప్రైస్ బ్యాండ్ విడుదల చేసిన కంపెనీ 51-52 రూపాయలుగా నిర్ణయించింది. ఈ క్రమంలో కంపెనీ 51.80 లక్షల ఈక్విటీ షేర్లను విక్రయించింది. వీటి మొత్తం విలువ 26.94 కోట్ల రూపాయలుగా ఉంది. ఐపిఒకు హేమ్ సెక్యూరిటీస్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా ఉండగా, కామియో కార్పొరేట్ సర్వీసెస్ ఐపిఒ రిజిస్ట్రార్‌గా వ్యవహరించింది. ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం




1,04,000 రూపాయల మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది. ఇందుకోసం ఒక్కో లాట్ సైజ్ రెండు వేల షేర్లుగా కంపెనీ నిర్ణయించింది. ఐపిఒ ద్వారా సేకరించిన నిధులను కంపెనీ జార్ఖండ్‌లోని రంగూని కేన్సర్ ఆసుపత్రికి ఖర్చు చేయనున్నట్లు వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.